నాణ్యత గురించి ఆలోచించే వారికే..
మెరుపు
రిజిడ్ పి.వి.సి. పైపులు
● 'ISI' నం. 2509 ప్రమాణాలలో తయారు చేయబడినవి.
● గాలి, వేడి, నీళ్ళు, వాతావరణం, తాకిడులకు అతీతంగా పనిచేస్తాయి.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA Regd No (APHD 221 — Licenced to post Without prepayment — హైదరాబాదు — శనివారం — 7-1-84 — సంపుటం: 70 — సంచిక: 274 — పేజీలు: 8 — వెల: 50 పైసలు — HYDERABAD EDITION

పెండ్లిళ్ళు, పండుగలు మరియు అన్ని శుభసందర్భాలలో ఎల్లప్పుడు జ్ఞాపకము ఉంచుకోండి
ఆం.ప్ర.లోని అత్యాధునిక విక్రయశాల
21 ఏండ్ల నుండి నిరాఘాటంగా సేవచేస్తున్నాం
మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో మరెవ్వరిదగ్గరా లేనంత రకాలు
మెట్రో®
ఫుట్‌వేర్
ఆబిడ్ సర్కిల్, స్టేషన్‌రోడ్
హైదరాబాద్. ఫోన్: 51944

గ్రామాధికారులవ్యవస్థరద్దు: ఆర్డినెన్స్ జారీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 6:

రాష్ట్రంలో పార్ట్-టైమ్ గ్రామాధికారుల పోస్టులు రద్దయ్యాయి. పార్ట్‌టైమ్ గ్రామాధికారుల పోస్టులను తక్షణమే రద్దు చేస్తూ రాష్ట్ర గవర్నర్ శుక్రవారంనాడు ఒక ఆర్డినెన్స్ జారీ చేశారు.

గ్రామ పరిపాలనకు ఫుల్-టైమ్ అధికారుల వ్యవస్థను ప్రవేశపెడుతూ పరిపాలనా సంబంధమైన మార్పులు తేవడం కోసం పార్ట్‌టైమ్ అధికారుల పోస్టులు రద్దుకావాలని రాష్ట్రప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని అనుగుణంగా ఈ ఆర్డినెన్స్ జారీ అయింది.

కరణం, మునసబు, తలారి, రెడ్డి, పెద్దకాపు, హెడ్‌మన్, మోనిగార్ ఉద్యోగాలలో వున్నవారు, వారి సహాయకులు తక్షణం ఆ విధులనుంచి తప్పించబడుతున్నట్లు ఈ ఆర్డినెన్సు విశదంచేసింది.

ఒకటి లేదా అంతకుమించిన రెవెన్యూ గ్రామాలకు జూనియరు అసిస్టెంటు హోదాలో గ్రామ సహాయకులు భూమి శిస్తు, సెస్సులు, ఇతర ప్రభుత్వ పన్నులు వసూళ్ళకై నియమింపబడుతారు, వారు గ్రామ రికార్డులను భద్రపరిచాలి. పన్నుగించిన ఇతర విధులు నిర్వహించాలి.

పార్టుటైం గ్రామాధికారులుగా వుంటూ వచ్చినవారికి పరిహారంగా పెంచిన జీతం, మరియు అందులో సగం చొప్పున ప్రతి ఏడాది సర్వీసుకు లెఖ్ఖగట్టి చెల్లించబడుతుంది.

పే అండ్ అకౌంట్స్ ఆఫీసరుకు జరిగే వరకు ఆర్. డి. ఒ. ఒక ప్రభుత్వ ఉద్యోగిని - జూనియరు అసిస్టెంటు హోదాకు తగ్గని వారిని-ఆ బాధ్యతల నిర్వహణకు నియమిస్తారు.

పార్టు-టైం ఉద్యోగాలనుంచి తప్పించబడుతున్న వారందరూ వెంటనే తమ వద్దగల రికార్డులు, గ్రామ పాలనావ్యవస్థకు చెందిన ఆస్తులు ఆర్.డి.ఒ. నియమించే ఉద్యోగికి అప్పగించాలి. అందుకు విరుద్ధంగా రిస్తే వారికి జైలుశిక్ష జరిమానా విధించబడుతాయి, సోదాలు, స్వాధీనాలు జరుగుతాయి.

ఇకనుంచి ఈ పార్టు-టైం గ్రామాధికారులకు ఏ విధమయిన జీతాలు, పన్నులు చెల్లించవలసిన పనిలేదు, ఆర్. డి. ఒ. నియమించిన ఉద్యోగికి మాత్రమే చెల్లించాలి.

రికార్డులు అప్పగించరాదని గ్రామాధికారుల నిర్ణయం

ఆర్డినెన్సు ద్వారా గ్రామోద్యోగ వ్యవస్థను రద్దు పరచినట్లయితే ప్రభుత్వపరంగా తొలి జర్కా రికార్డులు స్వాధీనం చేయకుండాను, ప్రభుత్వం తీసుకునే ఏ చర్యకయినాసు సంసిద్ధంగా వుండవలసిందిగా గ్రామాధికారులు గ్రామసేవకుల సమాఖ్య గ్రామోద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

తమిళనాడు, కర్నాటకలలో ఇలా ఈ వ్యవస్థను రద్దు పరచడంవలన రైతులు ఎన్ని ఇక్కట్లపాలవుతున్నదీ ప్రజా ప్రతినిధులు గుర్తించాలని కోరింది. వ్యవస్థ రద్దు ద్వారా 90 వేలమంది గ్రామోద్యోగులు నిరుద్యోగులు కాబోతరని తెలిసింది రద్దుచేస్తే ఎన్నదే వివరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించింది.

ఆధ్యాపకులకు ప్రవర్తనా నియమావళి

న్యూఢిల్లీ, జనవరి 6:

విద్యా వ్యవస్థను పూర్తిగా బాగుపరచడానికి ఉద్దేశించబడిన పెక్కు సిఫార్సులను ఒక కమిటీ రూపొందించింది. కేంద్ర విశ్వవిద్యాలయాల నిర్వహణ పరిశీలించిన ఈ కమిటీ ఉపాధ్యాయులకు విద్యార్థులకు ప్రవర్తన నియమావళి రూపొందించింది. కొన్ని రకాల అందోళనలపై నిషేధం విధించాలని కోరింది. విద్యా సంస్థలను పరిరక్షించడంలో రాజకీయ పార్టీలు ఐక్యమవాలని సూచించింది.

యు. జి. సి. చెయిర్మన్ శ్రీమతి మాధురీషా నివేదిక ముఖ్యాంశాలను విలేఖరులకు తెలియ జేశారు. ఈ సిఫారసులు రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాలకు కూడా వర్తింపజేయవన్నారు.

త్వరలో వైస్ - ఛాన్సిలర్ల సమావేశాన్ని యు.జి.సి. ఏర్పాటు చేస్తుందని శ్రీమతి మాధురి షా తెలిపారు. కేంద్ర విశ్వవిద్యాలయాల అవసరాలను గమనించడానికి, రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాలకు సలహాలిచ్చేందుకు విడిగా ఒక విధాగాన్ని యూ జి సి. ఏర్పాటు చేస్తుందన్నారు.

బాంకు నుండి రు. 1.37 లక్షలదోపిడీ

బొంబాయి, జనవరి 6:

ఆయుధాలు ధరించిన గుర్తు తెలియని ముగ్గురు సిక్కులు దానెలో ఒక జాతీయ బ్యాంకు బ్రాంచిని దోచివేసి రు. 1.37 లక్షల నగదు తీసుకుపోయారు. పారిపోయినట్లు ఇచటి రాష్ట్ర పోలీసు కంట్రోలు గిర్చింది

కలైడోస్కోప్

కూర్చోలేవు, నిలబడలేవు.
నీకెందుకయ్యా రాజకీయ పుభలు?

జాతీయ మిశ్రమ ప్రభుత్వం అవశ్యకత: వాజ్‌పేయ్

ఇందోర్, జనవరి 6:

శ్రీమతి గాంధీ పదవి నుంచి తప్పించాలని పట్టగా కొడుకునే పక్షంలో కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వ స్థాపన అనే సూత్రాన్ని అమోదించాలని బి. జె. పి అధ్యక్షులు శ్రీ వాజ్‌పేయి పార్టీ జాతీయ సమితికి స్పష్టం చేశారు.

సమితి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ వచ్చే సార్వత్రిక ఎన్నికల అనంతరం ఈ తరహా ప్రభుత్వాలు తప్పనిసరి మార్గం కనుపించవచ్చునేమో అని ఆయన చెప్పారు. ఇం.కాం. దుస్థితి పాలన స్పష్టంగా సవాలును ఎదుర్కొనడానికి, దేశాన్ని వ్యవస్థను సుస్థిరమార్గానికి ఇడితప్పడని తెలియజేశారు.

ఎన్.డి.ఎ. ఆధ్వర్యంలో అన్ని జాతీయ ప్రతిపక్షాలు సంఘటితమవాలని కోరారు. శ్రీ వాజ్‌పేయి ప్రసంగాన్ని బట్టి చూడగా ఏ ఇతర పార్టీతోనయినా సరే బి. జె. పి ఇందులో విలీనమయే అవకాశం లేదని నొక్కి చెప్పినట్లు స్పష్టమవుతున్నది. భిన్నతాసాహిత్య భావాని, కలిగిస్తూ విదేశీ హస్తం అనే సాకు చూపడం ద్వారా శ్రీమతి గాంధి ప్రజల మనోభిప్రాయాన్ని చాలా దెబ్బతీస్తున్నారని శ్రీ వాజ్‌పేయి ఆరోపించారు.

ఆర్థిక పరిస్థితిపై తీర్మానాన్ని నాలుగు గంటలపాటు ఈ సమావేశం చర్చించింది. రూపాయి వాణిజ్యం పాగుతున్న తీరు పునః పరిశీలించాలని విదేశీసామ్య ప్రవేశం చడం క్రమబద్ధం గావించాలని తీర్మానం సూచించింది.

ఎన్టీఆర్ సినిమాహాలు ముందు ప్రదర్శన

హైదరాబాదు జనవరి 6:

సినిమారేట్లు తగ్గింపుకు సంబంధించిన ఎ. పి. యువజన కాంగ్రెసు (ఐ) కార్యాచరణ సంఘం కన్వీనర్లు శ్రీయుతులు పి. ఎస్. సత్యనారాయణ యాదవ్, డి. హెచ్. నరేందర్‌ల నాయకత్వంలో 200 మంది యువజన కాంగ్రెసు (ఐ) కార్యకర్తలు శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు కాచిగూడలోని తారక రామ సినిమాథియేటరు ముందు ప్రదర్శన జరిపారు.

పెంచిన సినిమా రేట్లను తగ్గించాలి, యువజన కాంగ్రెసు (ఐ) జిందాబాద్, సి ఎం డౌన్ డౌన్ మున్నగు నినాదాలను ప్రదర్శించారు.

తర్వాత సుల్తాన్‌బజార్ పోలీసులు ప్రదర్శకులను అరెస్టు చేశారు. శ్రీ పి ఎస్ సత్యనారాయణయాదవ్, శ్రీ డి. హెచ్. నరేందర్ మరో 15 మందిని సత్యంలను క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్‌లోని 151వ సెక్షన్ క్రింద పోలీసు నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రదర్శకులందరిని తర్వాత జామీనుపై విడుదల చేశారు.

ప్రభుత్వం పెంచిన సినిమారేట్లను తగ్గించవలసిన తాము రేపటి నుండి నగరంలోని సినిమాథియేటర్ల ముందు ఇదే విధమైన ప్రదర్శనలు జరపనున్నట్లు ఈ కార్యచరణ సంఘం కన్వీనర్లు ఒక ప్రకటనలో తెల్పారు.

అరెస్టు చేయబడిన వారిలో కోకన్వీనర్లు శ్రీయుతులు ఏ. ఎస్. శేషన్‌రాజ్, కె. జనార్దనరావు ఎం. అనుదోదయ, పి. రామలింగం కూడా ఉన్నారు.

న్యూఢిల్లీ, జనవరి 6:

అన్యాక్రాంత యువతి ప్రమాదం, మన జాతీయ ప్రతిపక్షాలకు ఎదురౌతున్న ప్రమాదంపై మార్చి 8 న ఢిల్లీలో జాతీయ సదస్సును నిర్వహించడానికి ఎనిమిది రాష్ట్రాల, ప్రజా సామ్య ఎజెండా నాయకులు నిర్ణయించారు.

2 రోడ్డుప్రమాదాలలో ఐదుగురి మృతి

నెల్లూరు, జనవరి 6:

శుక్రవారం ఇక్కడ జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఐదుగురు మరణించారు.

గూడూరు సమీపంలో ఆగి ఉన్న ఒక లారీని వేగంగా వస్తున్న లారీ ఢీకొనడంతో డ్రైవరు, క్లీనరు, ఒక ప్రయాణీకుడు మరణించారు. మరో వ్యక్తి గాయపడ్డాడు.

మర్రిపాడు గ్రామం సమీపంలో జరిగిన మరో దుర్ఘటనలో ప్రొద్దుటూరు వెళ్తున్న ఒక లారీకి ప్రమాదం జరిగి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడ మరణించారు.

కొత్త పంచాయతీ వ్యవస్థలో లెజిస్లేటర్ల సభ్యత్వం రద్దు: పెక్కుమంది సర్పంచ్‌లకు ఉద్వాసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జనవరి 6:

తెలుగుదేశం ప్రభుత్వం "రాజకీయ ఉద్దేశంతో" పంచాయత్ మండలాల వ్యవస్థను ప్రవేశపెడుతున్నదని శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. రోశయ్య ఆరోపించారు.

పంచాయతీ సమితుల స్థానంలో పంచాయత్ మండలాను ప్రవేశపెట్టడం ద్వారా రాష్ట్రంలోని పంచాయత్‌రాజ్ వ్యవస్థను కరాలు లంచేయవలసిన అవసరం తలెత్తిందం లేదని ఆయన శుక్రవారం ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

రాష్ట్రంలో ఇప్పుడు అమలులో ఉన్న పంచాయతీరాజ్ వ్యవస్థ దేశంలోని ఉత్తమ పంచాయతీరాజ్ వ్యవస్థలలో ఒకటిగా గుర్తింపు పొందిందని ఆయన అన్నారు.

పంచాయతీ మండలాల వ్యవస్థపై సరిగా నిర్ణయం తీసుకునేందుకు నియమించిన మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫారసుల ఆధారంపై ఒక ఆర్డినెన్స్ నేడో, రేపో జారీకానున్నట్లు తెలిసిందని ఆయన చెప్పారు.

పంచాయతీ మండలాల వ్యవస్థ క్రింద పలు పరిషత్‌లలో గానీ, పంచాయతీ మండలాలలో గానీ లెజిస్లేటర్లకు స్థానం ఉండదని ఆయన వెల్లడించారు.

అదేగాక, ఇప్పుడు ఆచరణలో ఉన్నట్లు పంచాయతీరాజ్ వ్యవస్థ క్రింద పంచాయతీ మండలాలు వ్యవస్థ క్రింద సంబంధించి ఇప్పుడు అమలులో ఉన్న చట్టాలను కూడా రద్దు చేస్తారని శ్రీ రోశయ్య చెప్పారు.

నిపుణుల సలహాగాని, ప్రజాభిప్రాయాన్ని గానీ కోర్కలోకి తీసుకోకుండా ప్రతిపక్షాల అభిప్రాయాన్ని కోర్కచేయకుండా ప్రభుత్వం సర్పంచ్ వ్యవస్థను మార్చివేస్తున్నారని. ప్రస్తుత వ్యవసాయకంటే కొత్తవ్యవస్థ మెరుగ్గా ఉంటుందో లేదో కూడా ప్రభుత్వం అధ్యయనం చేయలేదని ఆయన విమర్శించారు.

కొత్తవ్యవస్థ అమలుకోసం ఐదేళ్ళలో ఒక వెయ్యికోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనావేసినట్లు తెలిసిందని అన్నారు.

ఆర్డినెన్స్ జారీ అయ్యాక మండల అధికారులను ప్రభుత్వమే నియమిస్తుందని ఎన్నికలు జరిపేదాకా వారు అధికారంలో కొనసాగుతారని, ఎన్నికలు జరపడానికి గడువు నిర్ణయించలేదని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ప్రతిపక్షాలన్ని మండలాల వ్యవస్థను వ్యతిరేకిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ వ్యవస్థపట్ల తమ నిరసనను ప్రజాస్వామ్య పద్ధతిలో సమావేశాలు మొదలైన రూపాలలో ప్రకటిస్తామని చెప్పారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన వేలాది మంది ప్రజాప్రతినిధులు కొత్త వ్యవస్థ అమలు వల్ల తొలగింపబడతారని ఆయన విమర్శించారు.

జిల్లా బోర్డు

మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుల ప్రకారం మండలాల వ్యవస్థ క్రింద జిల్లా స్థాయిలో ఒక అభివృద్ధిబోర్డు ఏర్పాటు చేస్తారు దీనికి ఒక మంత్రి అధ్యక్షుడుగా ఉంటారు. కలెక్టర్ ఉపాధ్యక్షుడుగా,

(6-వ పేజీ చూడుడు)

రావూరి భరద్వాజకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

న్యూఢిల్లీ, జనవరి 6:

ప్రముఖ రచయిత శ్రీ రావూరి భరద్వాజ రచించిన "జీవనసమరం"కు (నవల) కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఒక రాగి పలకం, రూ 10 వేలకు చెక్కు బహూకరించబడుతుంది.

అకాడమీ పాలక మండలి సమావేశం శ్రీ వి. కె. గోకక్ అధ్యక్షతన జరిగింది. 1983 సం, బహుమతులకు వివిధ భాషలలో అర్హమయిన పుస్తకాలను ఎంపిక చేశారు.

ఆంగ్లంలో టేలర్.దేసాయ్ అనే కవితా సంపుటికి అవార్డు ఇస్తున్నారు, రచయిత శ్రీ నిసిం ఎస్కిల్. కాశ్మీరి భాషలో ఏ గ్రంథమూ ఎంపిక కాలేదు.

అమ్మకంపన్ను స్థానే అదనపు ఎక్సయిజ్ సుంకానికి అన్ని రాష్ట్రాలు అంగీకరించక తప్పదు: రాజీవ్‌గాంధి

న్యూఢిల్లీ, జనవరి 6:

ఆర్టికిల్ 269 రద్దు చేయడం కాంగ్రెసు (ఐ) ముఖ్యమంత్రులు అంగీకరించారని కాంగ్రెసు (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ రాజీవ్‌గాంధి చెప్పడంపారు.

అఖిలభారత వ్యాపారుల మహాసభను ప్రారంభిస్తూ ఆర్టికిల్ సుంకము ఎదే సరుకులపై అమ్మకం పన్నుస్థానే అదనపు ఎక్సయిజు సుంకం విధించాలన్న ప్రతిపాదనకు కాంగ్రెసు (ఐ)ప్రభుత్వాలు అంగీకరించాయని, అయితే కాంగ్రెసు [ఐ] పాలిత ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి అయన చెప్పారు.

అమ్మకం పన్నుస్థానే అదనపు ఎక్సయిజు సుంకం విధిస్తే అన్ని రాష్ట్రాలు అంగీకరించవలసి వుంటుందని పశ్చిమబెంగాల్. తమిళనాడు వంటి రాష్ట్రాలు అదనపు ఎక్సయిజు సుంకం పరిధికి వెలుపల వుండాలని, అందుచేత ఈ ప్రతిపాదనను అంగీకరించ వలసిందిగా అన్ని రాష్ట్రాలకు సవ్వజెప్పడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని శ్రీ రాజీవ్ గాంధి చెప్పారు.

అమ్మకం పన్నుస్థానే అదనపు ఎక్సయిజు సుంకం విధించబడే 40 సరుకుల జాబితాను ముఖ్యమంత్రులకు యివ్వడం జరిగిందని దియ్యం, గోధుమ, పప్పు ధాన్యాలపై అమ్మకం పన్ను తొలగింపును వంటివి హామీనవంటి రాష్ట్రాలు తప్పకుండా వ్యతిరేకిస్తాయని. యిందుకు కారణం వాటికి అందువల్లదాలా రాబడి పోయిందని శ్రీ రాజీవ్‌గాంధి చెప్పారు.

ప్రభుత్వము విధిలేక కంట్రోళ్ళు విధించే పరిస్థితిని వ్యాపారులు కల్పించరాదని అయన కోరారు. తమ రాష్ట్రాలలో అమ్మకం పన్ను వ్యవస్థను సంస్కరించి, ఒకే చోట అమ్మకం పన్నును వసూలు చేయవలసిందిగా కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వాలను కోరడం జరిగిందన్నారు.

కంట్రోళ్ళు సామర్థ్యానికి అవరోధంగా వున్నాయని, అవినీతిని ప్రోత్సహిస్తున్నాయని అంగీకరిస్తూ కంట్రోళ్లను మితిమీరి నడపిస్తే ఆ సరుకుల దాటును దుర్వినియోగం చేయడం జరుగుతుందని శ్రీ రాజీవ్‌గాంధి అన్నారు. వ్యాపారులే వినిమయదారుల శ్రేయస్సును పెంపొందించాలని తమ వ్యాపార పద్ధతులలో చెడుగులేమైనావుంటే వాటిని వారే తొలగించుకోవాలని అన్నారు.

అన్ని స్థాయిలలోను అవినీతి పద్ధతులను నివారిస్తే కొన్నివేల కోట్ల రూపాయలున్న పోటీ ఆర్థిక వ్యవస్థను అదుపులో పెట్టవచ్చునన్నారు. మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో కొంతవరకు కంట్రోలు అనేది తప్పనిసరి అని శ్రీ రాజీవ్‌గాంధి అన్నారు.

ఇం.కాం.కు సన్నిహితమయ్యే అవకాశం లేదు: ఎన్టీఆర్

హైదరాబాద్, జనవరి 6:

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం.జి. రామచంద్రన్ ప్రధానికి లేఖ రాసి ఇందిరా కాంగ్రెసుకు సన్నిహితమయ్యే అవకాశం లేనేలేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు స్పష్టం చేశారు.

"నన్ను ఇం.కాం. కు చేరువ కమంటూ శ్రీ ఎం. జి. ఆర్. ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయం ఒకటి వుంది. అయితే వ్యక్తిగత స్నేహాల ఎలుకుడి విధానాలమీదా, కార్యక్రమాలమీదా వుంటాను. మేము అడుగుతెచ్చుకున్న అలా చనలతో అధికారంలోకి రాలేదు. నేను ఇం కాం.కు సన్నిహితమయ్యే అవకాశం లేదు" అని శ్రీ ఎన్. టి. రామారావు పి. టి. ఐ. వార్తా సంస్థకిచ్చిన ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

రాజకీయ విభేదాల విషయం ప్రక్కన పెట్టి శ్రీమతి గాంధిపై మీ అభిప్రాయం ఎమిటని ప్రశ్నించగా "ఆమె మన దేశపు ప్రియతమ ప్రధాని" అని శ్రీ రామారావు అన్నారు.

ఇతర రాష్ట్రాలలో తెలుగు దేశం పార్టీ విభాగాలు ఏర్పాటు చేయడం పార్టీని జాతీయ పార్టీగా రూపొందించడానికి సూచన అనుకోవచ్చా అని ప్రశ్నించగా తమ సేవలు అంతగా అవసరమైతే వాటిని అందచేయాలన్నదే తమ అభిప్రాయమని ఆయన అన్నారు.

కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో వున్నా దానికి మద్దతు ఇస్తామని గతంలో ప్రకటించిన మీదు ఇప్పుడు రాష్ట్రంలోని 42 లోక్‌సభ సీటాలకూ పోటీచేయటంలో అంతర్యం ఏమిటని అడుగగా శ్రీ ఎన్. టి. ఆర్. "నా బలం 42. కేంద్రానికి నిజంగా సేవచేయవలసిన బలం అదే" అని జవాబిచ్చారు.

ప్రాంతీయ పార్టీలు దేశ సమైక్యతకు ప్రమాదకరమని ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మనది భిన్నత్వంలో ఏకత్వం గల దేశమని ఆయన అన్నారు. "భిన్న భాషలు మాట్లాడినా మనం ఈ దేశం వారం. కోట్లాది భారతీయుల ప్రతిభను పరిపక్షించడానికి జీవితాలు అంకితం చేసిన వారం. నేను మొదట భారతీయుణ్ణి, ఆ తరువాతనే తెలుగువాణ్ణి" అని ఆయన అన్నారు.

కాంగ్రెసేతర ఎజెండాలోని విభేదాలను గురించి కలకత్తాలో జరుగనున్న ప్రతిపక్షాల సమావేశం నుండి కొన్ని పార్టీలను తప్పించటాన్ని గురించి ప్రశ్నించగా "ఈ విషయంలో నేనేమీ చెప్పదలచటం లేదు. వారి విజ్ఞతకే వదిలివేస్తాను" అని ఆయన అన్నారు.

కాంగ్రెసేతర ఎజెండల మధ్య సమైక్యతకు సాధనకు కొత్తగా పూనిక వహించనున్నారా అన్న ప్రశ్నకు ఆయన జవాబివ్వలేదు.

అధికారంలో సంవత్సర కాలం పూర్తి చేసి రెండవ సంవత్సరంలో అడుగిడబోతున్న తరుణంలో మీ మనసులోఅన్నిటికన్నా మిన్నగా మెదులుతున్నదేమిటి అని ప్రశ్నించగా "మానవ సేవ" ఒకటి ప్రజలకు సర్వదా సన్నిహితంగా వుండాలనీ, వారికి ఏ విధమైన సహాయం అవసరమైతే దానిని అందచేయాలని నా కోరిక" అని ఆయన అన్నారు.

కేంద్రరాష్ట్ర సంబంధాలు అస్పష్టపడ్డాయని సమీక్షించ బడాలనీ, పాంథిక సంక్షేమ రంగాలలో రాష్ట్రాలకు బాధ్యతపెట్టాలనీ కేంద్రంనుండి రాష్ట్రాలకు మరింతగా నిధులు అందాలనీ ఆయన అన్నారు, రాష్ట్రప్రభుత్వం సంక్షేమ చర్యలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందుకు నిధులు అవసరమన్నారు. ఓటులకొరకు కారణంగా తమ ప్రభుత్వం ఇటీవల, ఇంతకుముందొకసారి వ్యయకర్షణం పాటించిన విషయాన్ని అయన గుర్తుచేశారు.

తెలుగుప్రజల ఆత్మగౌరవ వివాదంతో అఖండవిజయం సాధించి అధికారంలోకి వచ్చిన శ్రీ ఎన్. టి. ఆర్. "ఇప్పుడుకూడా దాన్ని (ఆత్మగౌరవాన్ని) నిలబెట్టుకుంటున్నాను." అన్నారు. "ఈ విషయంలో రాజీలేదు. నేను ఆత్మగౌరవంతో జీవిస్తాను. దానికే అంకితమైనాను" అన్నారు.

అపారమైన అర్జనగల నేనీ జీవితాన్ని పదవి రాజకీయాల్లోకి దిగినందుకు తాము విచారించటంలేదని అంటూ శ్రీరామారావు "అప్పుడు నేనీప్రపంచంలో వున్నాను, ఇప్పుడు సామాజిక ప్రపంచంలో వున్నాను" అన్నారు

తెలుగుదేశంపార్టీ బ్రహ్మాండమైన మెజారిటితో గెలిచినా యింతవరకూ స్పష్టమైన రాజకీయ స్వరూపాన్ని, వ్యక్తిత్వాన్ని సంతరించుకోలేక పోయిందన్న ఏమర్శలు వింటుంటే ఏమకు వేదనగా వుందని అయన అన్నారు.

(8 వ పేజీ చూడుడు)

రంగురంగుల రంగవల్లికల సంక్రాంతి

సహజమైన తప్త తామ్రవర్ణం, నీలిఆకాశం, దేదీప్యమైన నారింజ, ఆకుపచ్చ రంగులలో కాంతులీనే ఆప్కోవారి చేనేతలు మీ చెంతకొస్తున్నాయి, ఆప్కోవారి వివిధరకాలైన చొక్కాలు, ధరించే వస్త్రాలు, చీరలు, తయారీ వస్త్రాలు మరియు గృహోపయోగమైన వస్త్రాలు లభిస్తాయి.

ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ హేండ్లూం వీవర్స్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
హైదరాబాద్-500 029.

KIRON/APCO/842

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం. 22/1983 – తేదీ 30–12–1983

ఆదిలాబాద్ నుండి పింపల్‌కట్టి వరకు ప్రతిపాదించబడిన క్రొత్త రైల్వే బ్రాడ్‌గేజ్ మార్గం మీద పెనుగంగ నది మీద రైల్వే వంతెన నిర్మాణమునకై కాంట్రాక్టింగ్ సంస్థలుగా ప్రీ – క్వాలిఫికేషన్ కోసం దరకాస్తులు కోరుచూ నోటీసు.

1) ఈ క్రింది పనుల నిర్వహణకుగాను పాటదారులుగా ప్రాథమిక అర్హతలు వున్నట్లు (Pre-qualified) ఆసక్తి గల కాంట్రాక్టింగు సంస్థల నుండి నిర్ణీత ఫారము నందు దరకాస్తులు కోరబడుచున్నవి.

GROUP I: Design and construction of bored pile/pier foundations.

GROUP II: Design and construction of piers, abutments and pre-stressed concrete girders.

GROUP III: Earthwork in approaches including mechanical compaction at optimum moisture content along with a blanket of moorum including also river training works such as guide bunds, stone pitching etc., as may be necessary.

దరకాస్తు ఫారములను రూ. 50/– (పోస్టు ద్వారా రూ. 60/–) లు చెల్లించి చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్–500371 వారి కార్యాలయం నుండి తేదీ 1984 జనవరి 20 నుండి 1984 జనవరి 31 వరకు ఏ పని రోజునైనా పొందవచ్చును. ఇటువంటి పనులను విజయవంతముగా పూర్తి చేయుటకు తగినంత ఆర్థిక మరియు సామగ్రి వనరులు కలిగియుండి ఇటువంటి భారీ పనులు చేయుటలో అనుభవం గల సంస్థలు పాటదారుల నుండి ఎన్నిక చేయబడును.

2) పైనుదహరించిన పనియొక్క సంక్షిప్త వివరణ:–

GROUP I: Foundations may be bored piles / pier foundations of depth varying from 10 to 25 metres.

GROUP II: The bridge is proposed tentatively to contain 8 spans of 50 metres pre-stressed concrete girders with a substructure of R. C. C. solid/hollow piers/mass concrete design. The height of piers above bed level varies from 8 metres to 21 metres.

GROUP III: Earthwork and moorum blanketting in embankment for a length of 100 metres on either side with specified soils in the approach banks and consolidation by mechanical equipment at optimum moisture content will have to be executed. River training works like guide bunds and dressed stone pitching may be necessary. The height of bank varies from 9 metres to 13 metres.

3) ప్రీ-క్వాలిఫికేషన్ డాక్యుమెంట్లను అన్ని విధాలా జాగ్రత్తగా భర్తీ చేసి, సంతకం చేసి, సీలు వేసి, చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) వారి కార్యాలయం, దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్–500 371 (ఆంధ్రప్రదేశ్) వారికి తేదీ 1984 ఫిబ్రవరి 14 నాడు మ. 3 గంటలకు లేదా అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను.

(సం) చీఫ్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్),
సికిందరాబాద్.

PUB 456/83-84

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం. 9/1983 – తేది 28–12–1983

ఈ క్రింది పనులు చేయుటకై విడి విడిగా సీలు వేసిన పబ్లిక్ టెండర్లు డివిజనల్ ఇంజనీర్ (డబ్లింగ్)-II / దక్షిణ మధ్య రైల్వే / బాజీపేట వారిచే తేది 12-3-1984 నాడు ఉ. 11 గం. వరకు కోరబడుచున్నది.

క్రమ సంఖ్య	వివరణ	పరిమాణం	పనియొక్క సుమారు విలువ	డిపాజిట్ చేయవలసిన ధరావత్తుసొమ్ము
1)	పెంబర్తి మరియు జనగామల మధ్య చేతితోగాని లేదా యంత్రము ద్వారా పగులగొట్టి బిగిన 50 ఎం ఎం & 25 ఎంఎం సైజు గట్టిది, నాణ్యత గల రాతి కంకర మక్కలు సరఫరా చేసి పేర్చిపెట్టుట. దీనిని ఇంజనీర్-ఇన్-చార్జి సూచించిన ప్రకారము మార్గం పొడవున పేయుట మరియు పట్టాలలో పేయుట.			
1)	కి.మీ. 271/10 నుండి 275/1-2 ల మధ్య నిహెచ్.500ఎం నుండి 3500 వరకు.	50 ఎంఎం	4500	
	కి.మీ. 271/10 (పెంబర్తి యార్డు)వద్ద నిహెచ్ 500 ఎం నుండి 600 ఎం వరకు.	25 ఎంఎం	225	5,73,750 14,345
2)	కి.మీ. 275/1-2నుండి 277/10-11 ల మధ్య నిహెచ్.3500ఎంనుండి 6200 ఎం	50 ఎంఎం	5500	9,22,500 23,065
	జనగామ యార్డు వద్ద	25 ఎంఎం	1750	

టెండర్లు యీ క్రింది సంతకందారుని కార్యాలయము నుండి పొందిన నిర్ణీత ఫారములందే వుండవలెను. టెండర్ పత్రముల సెట్టు ఒకటికి రు 30/- లను చెల్లించి స్వయంగా 9-3-1984 నాడు సా. 5 గం. వరకును, లేదా రూ. 40/- లను చీఫ్ / డివిజనల్ క్యాషియర్ (పే) దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్, విజయవాడ / హుబ్లీ / గుంతకల్ వారికి లేదా దక్షిణ మధ్య రైల్వేపై గల ఏదేని స్టేషన్ మాస్టర్‌కు గాని చెల్లించి పొందిన నగదు రసీదును టెండర్ ఫారములు జారీ చేయవలసిందిగా కోరు అభ్యర్థనతో జతపర్చి పంపి పోస్టు ద్వారా 2-3-1984 నాటి వరకు పొందవచ్చును. ఈ కార్యాలయంనకు నేరుగా చెల్లింపులు అంగీకరింపబడవు. టెండర్ ఫారముల జిరాక్సు తిరిగి ఇవ్వబడదు. టెండరు ఫారములు మార్చబడవు.

టెండర్లు బాజీపేట వద్ద గల యీ క్రింది సంతకందారుని కార్యాలయంలో తేది 12-3-1984 ఉ. 11.30 గం.లకు తెరువబడును.

డివిజనల్ ఇంజనీర్ | డబ్లింగు | II
బాజీపేట.

PUB 459/83-84

విదేశీ కరెన్సీ ముద్రించేముఠా అరెస్ట్

త్రివేంద్రం, జనవరి 6:

విదేశీ కరెన్సీని తయారుచేసే ఓ పెద్ద ముఠాను ఎర్నాకుళంలో పోలీసులు అరెస్టు చేశారు. వీరు భారీఎత్తున విదేశీ కరెన్సీని ముద్రిస్తున్నారు. ఈ ముఠాలో 13 మందిని పట్టుకున్నారు. వీరివద్ద రెండువన్నర లక్షలు విలువచేసే వంద డాలర్ల దొంగ బిల్లులను స్వాధీనం చేసుకున్నారు.

కేరళ హోంమంత్రి శ్రీ వయలార్ రవి ఈ విషయాన్ని వెల్లడిస్తూ, పోలీసులకు ఈ దొంగనోట్ల ముద్రణ సమాచారం తెలిసి, ఎర్నాకుళంలో పోయవారం రాత్రి అకస్మాత్తుగా అరెస్టు చేశారని, ఈ దొంగనోట్ల చలామణిపై వివిధ రాష్ట్రాలు తిరిగి మరో ఏడుగురిని మంగళవారం అరెస్టు చేశారని చెప్పారు. వీరు కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకుళం జిల్లాలకు చెందినవారు.

పోలీసులు ముఠాలోని మిగతావారి కోసం గాలిస్తున్నారు. ఈ ముఠా ఉపయోగిస్తున్న కాగితాన్ని బొంబాయి నుంచి తెచ్చినట్లు భావిస్తున్నారు.

నైజీరియాలో కర్ఫ్యూ తొలగింపు

లాగోస్, జనవరి 6:

నైజీరియా సైనిక పాలకులు ఇంతకు ముందు విధించిన కర్ఫ్యూను తొలగించారు. గత శనివారం సైనికతిరుగుబాటు అధికారం హస్తగతం చేసుకున్నప్పుడు వారు ఈ కర్ఫ్యూ విధించారు.

19 మంది సభ్యులుగల ఉన్నతాధికార సైనికమండలి ప్రమాణ స్వీకారం చేశాక ఈ కర్ఫ్యూ తొలగించబడింది. అనంతరం వీరు సమావేశమై ఫెడరల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఏర్పాటు గురించి చర్చించారు. అది మంత్రివర్గంగా పని యుగాదు. ఈ కౌన్సిల్ సభ్యులుగా ఎవరుంటారో ఇంకా ఏకిటం వెలువడలేదు.

లారీబోల్తాపడి 8మందికి గాయాలు

నిజామాబాద్, జనవరి 6:

హైదరాబాద్ నుండి బీదర్ వెళుతున్న ఒక లారీ నిజామాబాద్ మోమిన్ పేట మధ్య ఇటీవల బోల్తా పడగా అందులో ప్రయాణిస్తున్న 8 మందికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ముగ్గురు కాళ్ళు విరిగాయి. వారికి నిజామాబాద్ సివిల్ ఆస్పత్రిలో కట్టుకట్టి ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆ లారీలో ప్రయాణం చేస్తున్నవారు. పిల్లలకు పుట్టువెంట్రుకలు తీయించడానికి నీజర్ నరసింహస్వామి గుడికి వెళుతున్న వారు దెయివడికి మాత్రం గాయాలు తగలలేదు.

శనివారం రేసుకార్డు

1 వ రేసు :

1400 మీ, కాస్ 5 ఎ.
1. గ్రాటిపీ 60 పార్నెల్ 2
2. ఏసియాడ్ పేస్ 57 యూసుఫ్‌ఖాన్ 4
3. రాయల్‌సుచ్ 51స్వర సనీర్ బేగ్ 1
4. జీవాస్‌రాయల్ 50స్వర ఫ్రిగేడో 5
5. ఫెయిర్‌టైమ్ 50స్వర కన్నమ్ 3

2 వ రేసు :

1200 మీ క్లాస్ 3.
1. డి. మాంటల్‌పుడ్ 60స్వర పార్నెల్ 6 2. వైర్డ్ ఆఫ్ కోయినూర్ 53స్వర సిరజుద్దీన్ 13 3. డక్కన్ కింగ్ 53 ఫ్రిగేడో 4 4. బాలామ్ 50 కీర్తిచంద్ 5 5. సాలిడారిటీ 49 బిన్నన్ 3 6. మెజస్టిక్ పీర్ 45 మునవర్ 2.

3వ రేసు :

1200 మీ కాస్ 5 ఎ.
1. రెడ్ అలర్ట్ 60 వెంకటేశన్ 2
2. కాంచీ 57స్వర బిన్నన్ 6, 3. పద్మశ్రీ 54స్వర అనది 7, 4. కాన్ ఆఫ్ కొరిస్తాన్. 52స్వర జలీల్ 4
5. ఆరో హెడ్స్‌లన్ 51 జాసిస్టోన్ 3
6. న్యూయియర్ యూవ్ 49స్వర కంకర్ 8, 7. లాయల్ సన్ 48 స్వర ఎస్. అహ్మద్ 5 8. ట్రిలస్సీ 48 నెట్టో 1.

4 వ రేసు :

1200 మీ. 3ఎళ్ళ గుర్రాలు
1. అలియస్ 55 హెచ్. సింగ్ 2
2. దేశ్‌ప్రేమీ 55 పార్నెల్ 5 3. డక్కన్‌డక్లైన్ 55 పై, కాన్ 3
లారెల్డ్ 55 కరల్ 4 పాపస్ పూటి 55 మిరీనర్ 6 6. రోములస్ 55 కాన్వే 1.

5 వ రేసు :

2400 మీ. 4 ఏళ్ళ పిల్లలు
1. ఆ ఏర్మ 54 పార్నెల్ 5
2. దుర్.ఇ.దేవ 54 మెకెన్ 3
3 డక్కన్ ప్రిన్సెస్ 54 యూసఫ్ కాన్ 1 4. లా లాగూన్ 54 కాన్వే 2
5 షీర్ డిలైట్ 64 శివ్ 4

6 వ రేసు

1200 మీ కాస్ 5 ఎ.
1. డివైన్‌జావలిన్ 60 కీర్తిచంద్ 1
2. కాండిలిఅవ్ 59 హెచ్. సింగ్ 7, 3. ది హెర్మెట్ 56స్వర సిరాజుద్దిన్ 6, 4. షాలిమారి 53 అసద్ 8, 5. గ్రాండ్‌విజన్ 52 ఫ్రిగేడో 2. 6. మర్హబా 50స్వర కన్నమ్ 3, 7. మినికన్ 50స్వర మిరీనర్ 4. 8. పీర్ధా 50 జలీల్ 5.

7 వ రేసు :

1200 మీ. క్లాస్ 4.
1. అటిక్ 60 పార్నెల్ 5 2 టిక్లోట్ 59 ఎస్. బేగ్ 3 3. డాషింగ్ బాయ్ 58స్వర ఫ్రిగేడో 1 4. అమిరోనో 58 యూసుఫ్‌ఖాన్ 7 5. క్రిడు లక్ష్మి 56 బిన్నన్ 10 6. ఈవ్ జేలర్ 54స్వర మిరీనర్ 9 7 నెయిట్ కేడ్స్ 51స్వర మధూస్. 6 8. టాక్ డైమండ్ 50 నెట్టో 8 9. ఎవ్రిరిడిసి డార్లింగ్ 50 లారెన్స్ 2 10. రాయల్ చెంబ్లు 46 మునవరి 4

ఎంపికలు

1వ రేసు: 1. రాయల్‌మాచ్ 2గ్రాటిస్ 2వ రేసు: 1. డిమాంటల్‌పుడ్ 2 వైర్డ్ ఆఫ్ కోయినూర్ 3వ రేసు: 1. రెడ్ అలర్ట్ 2 పద్మశ్రీ, బ్రైట్ వే 4వ రేసు: 1 లారెల్డ్ 2 పాపస్ ప్రూట్ 5. వరేసు 1 లాలాగూన్ 2 దుర్ ఇ దేవ 6వ రేసు 1. మినికన్ 2 మర్హబా 3 పాలి మర్ 7వ రేసు: నెయిట్‌కాడ్స్ 2 ట్రాక్ డెమండ్ 3 టిక్లోట్.

టీవీలో ఈరోజు

రంగేళి రాజా

సాయంకాలం 5-30 తెలుగు వలన చిత్రం. నటీనటులు నాగేశ్వరావు, కాంచన.

కోవెలకుంట్ల తాలూకాలో చౌకదుకాణదారుల సంఘం

కోవెలకుంట, జనవరి 6:

కోవెలకుంట్ల తాలూకా చౌకదుకాణము సమ్మకం దారులు కోవెలకుంట్లలో డాక్టరు కె మల్లికార్జునరావు అధ్యక్షతన సమావేశమై పడిపోర్వహణలో వారిని ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వారి సమస్యల పరిష్కారం కృషికోసం ఒకసంఘంగా ఏర్పడ్డారు. ఈ సంఘానికి శ్రీ యస్. సి. తిరుపేరుమ అధ్యక్షులుగా శ్రీ టి. ఓబులేసును ఉపాధ్యక్షులుగా శ్రీ జి. చంద్రశేఖరను కార్యదర్శిగాను, శ్రీ కె కృష్ణమూర్తిని సంయుక్త కార్యదర్శిగా శ్రీ జె. అబ్దుల్ రహీమ్‌ను కోశాధికారిగా, మరి 12మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

తాలూకాలోని చౌకదుకాణ దారులు 50మంది హాజరయ్యారు.

కావలెను

ధరావత్తు కట్టగలిగి లేదా హామీ యిప్పించగలిగిన చురుకైన యువకులు సేల్స్‌మన్‌గా కావలెను. వారంరోజులలోగా బాక్స్‌నెం. 104 C/O ఆంధ్రపత్రిక, విజయవాడ-520003కు దరఖాస్తు చేయండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

శిక్షణ మరియు ఉపాధి కల్పనా సంస్థ

జిల్లా పరిషత్ భవనము, నిజామాబాద్

(INSETS)

ఈ దిగువ కోర్సులలో శిక్షణ కొరకు నిజామాబాద్ జిల్లాలో నివసించుచున్న షెడ్యూలు తరగతులు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందినవారై జిల్లా ఉపాధి కల్పనా కేంద్రం (Employment Exchange) నందు నమోదు కాబడిన అభ్యర్థుల నుండి మాత్రమే దరకాస్తులు కోరబడుచున్నవి.

వ. నెం.	కోర్సు పేరు	శిక్షణకాలము	విద్యార్హత	వయోపరిమితి
(1)	తెలుగు టైపురైటింగు	8 నెలలు	ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణత	18 నుండి 30 సంలోపు
(2)	స్త్రీలకు కుట్టుపని	6 నెలలు/ 8 నెలలు	ఎస్ ఎస్.సి. ఉత్తీర్ణత	18 నుండి 30 సంలోపు (స్త్రీలకు మాత్రమే)
(3)	రేడియో మరియు ట్రాన్సిస్టర్ రిపేరు	8 నెలలు	ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణత	18 నుండి 30 సంలోపు (స్త్రీ పురుషులకు)

పైన తెల్పబడిన కోర్సులలో నిజామాబాదు నందు శిక్షణ ఇవ్వబడును. పైనుదహరించిన కార్యాలయమునుండి నిర్ణీత దరకాస్తు ఫారములు కార్యాలయపు పని వేళలో తేది 16-1-1984 నుండి 28-1-1984 తేదీ వరకు పొందవచ్చును. ఆ తేదీ కాలములో పూర్తి వివరములతో దరకాస్తు ఫారములు విద్యార్హత, కులము, వయస్సు, ధృవపత్రములను జతపర్చి తేదీ 28-1-1984 తేదీ లోపల దాఖలు చేయవలయును అట్టి దరకాస్తులు జిల్లా సెలక్షన్ కమిటి వారి ముందు ఉంచి ఎన్నికైన అభ్యర్థులకు మాత్రము పైనుదహరించిన కోర్సులలో శిక్షణ ఇవ్వబడును. వరుస నెంబరు (2) మరియు 3) కోర్సులలో శిక్షణ పొందువారికి మాత్రము ప్రతి అభ్యర్థికి నెలకొక్కంటికి పందిరూపాయలు స్టైఫండ్ ఇవ్వబడును. శిక్షణ కాలములో అభ్యర్థులు శిక్షణా నిబంధనలకు లోబడి శిక్షణ పొందవలయును సెలక్షనుకు మరియు శిక్షణకు హాజరైనవారి రాతపోతలు మరియు దిన అభ్యర్థి ఖర్చులు ఇవ్వబడవు. శిక్షణా కాలములో నివాస, భోజన వసతులు స్వయముగా ఏర్పాటు చేసికొనవలయును ఆర్థికముగా వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు సంతృప్తికరమైన ధృవపత్రములను సంబంధిత తహసీల్దారు నుండి పొంది దాఖలు చేయవలయును.

ముఖ్య కార్యనిర్వహణాధికారి

DIPR No. 17/Ad.1/C2/83

టెలికమ్యూనికేషన్స్, సికింద్రాబాద్

డిప్యూటీ జనరల్ మేనేజర్,
టెలికమ్యూనికేషన్స్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్,
సికిందరాబాద్–500003.

టెండరు నోటీసు

కార్యాలయ మెషీనులు (డూప్లికేటర్లు) ను మరమ్మత్తు చేయుటకు మరియు నిర్వహణకుగాను సీలువేసిన టెండర్లు ధరిత రాష్ట్రపతి తరపున డిప్యూటీ జనరల్ మేనేజర్, టెలికమ్యూనికేషన్స్, ఆంధ్రప్రదేశ్, 111, సరోజినీదేవి రోడ్, బంజారాహిల్స్ బిల్డింగ్స్, సికిందరాబాదు – 500003 వారిచే కోరబడుచున్నవి.

2) టెండర్ దారులు ఈ క్రింది పనికిగాను కనీసపు డిపాజిట్ కోట్ చేయాలి.

1. మెషీన్ 18 క్వార్టర్లీ సర్వీసింగ్ చార్జీలు	2. కాల్ చార్జీలు	3. మరమ్మత్తు చార్జీలు

అన్ని తయారీల డూప్లికేటర్లకు మరమ్మత్తు మరియు నిర్వహణ చేయవలసి వుండును.

3) టెండర్ దారులు దరావతు సొమ్ము క్రింది రూ. 100/– లను డిపాజిట్ చేసి, రసీదును (ఎసిజి 67) టెండర్‌తోపాటు జతపర్చవలెను. ఇది జతపర్చకయేడల టెండరు తిరస్కరించబడును.

4) టెండరుదారులు మెషీన్‌లను తమ వర్క్‌షాపునకు తీసికొనిపోవునపుడు మెషీన్‌లకు తగిన భద్రత సమకూర్చవలెనని కోరు హక్కు ప్రభుత్వమునకు గలదు. ఇందుకు అనుగుణంగా డిపార్టుమెంటుతో ఒప్పందం కుదుర్చుకొనవలసి వుండును. విజయం పొందిన టెండర్‌దారునికి అగ్రిమెంటు బాండుయొక్క ప్రొఫార్మాను ఈ కార్యాలయముచే సరఫరా చేయబడును.

5) ఆయా అధికారుల సంతృప్తి మేరకు మెషీన్‌ల మరమ్మత్తులు మరియు నిర్వహణ చేయవలసివుండును.

6 'Tender for repairs and maintenance of Office Machines' అను కవరుమీద స్పష్టముగా వ్రాయబడిన సీలువేసిన టెండర్లు డిప్యూటీ జనరల్ మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్) O/o జనరల్ మేనేజర్, టెలికాం IV వ అంతస్తు, బంజారాహిల్స్ బిల్డింగ్, ఎస్.డి. రోడ్డు, సికిందరాబాద్–500003 వారి చిరునామాకు తేది 21-1-1984 మ. 2 గంటకు లేదా అంతకు ముందుగా చేరువట్లు పంపవలయును. టెండర్లు అదేరోజు సా. 3.30 గం.కు హాజరగు టెండరు దారుల సమక్షంలో తెరువబడును.

డిప్యూటి జనరల్ మానేజర్

చీరాల పురపాలక సంఘం, చీరాల

టెండరు నోటీసు

రె. క. నెం. 10473/83/క1 తేది 26–12–83.

తేది 24–1–1984 సాయంత్రము 4–00 గంటలవరకు ఈ దిగువ నుదహరించిన పనులకు సీల్డు టెండర్లు పురపాలకసంఘ కమిషనరువారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని పురపాలకసంఘ రిజిష్టరుకాంట్రాక్టర్లు నుండి స్వీకరించి అదేరోజు సాయంత్రము 4–30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమునతెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు మునిసిపల్ లైబ్రరిలో 19–1–1984 సాయంత్రము 3–00 గంటలవరకుచెల్లించి తేది 21–1–84 నుండి వానినిపొందవచ్చును.

టెండరు ధరావత్తు తేది 23–1–84 లోపు చీరాల మునిసిపల్‌కమిషనరు గారిపేర షెడ్యూలు బ్యాంకులో నగదు చేసుకొని విధిముగా క్రాసుచేయబడినమాండు డ్రాఫ్టుగాని లేదా మునిసిపలు లైబ్రరీలో 3–00 గంటలలోపుచెల్లించి చలానాగాని టెండర్లకు జతపరచవలెను.

అన్ని టెండర్లకు వర్తించుషరతులు ఈ టెండర్లకుగూడా వర్తించును. ఏ కారణము చూపకయే ఏటక్కు టెండరుగాని, అన్నిటెండర్లుగాని తిరస్కరించు అధికారము కవున్సిలువారికిగాని, కాంట్రాక్టుకమిటీవారికిగాని గలదు. షరతులతోపెట్టిన టెండర్లు ఆమోదించబడవు. అంతర వివరములు ఆఫీసుపనిచేయువేళలలో ఇంజనీరింగుశాఖనుండి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం రు.	ధరావత్తు రు.	షెడ్యూలు ఖరీదు రు.	పని పూర్తి చేయు కాలం	కంట్రాక్టరు క్లాసు
1.	ఆర్.టి.సి. బస్ స్టాండు నుండి రైల్వేగేటు వరకుగల రైల్వే ఫీడరురోడ్డుకు సిమెంటురోడ్డు వేయుట.	246000	6150	50	1సం.రం	ఒకటవ మరియు రెండవ క్లాసులు
2.	1వ వార్డులో యానాదికాలనీలో పాకనాటి వెంకయ్యగారి ఇంటివద్ద నుండి జాలమ్మగుడివద్ద వరకు మెటలు రోడ్డువేయుట	21300	535	20	3నెలలు	1నుండి 4 క్లాసులు
3.	మునిసిపలు రహదారి బంగళాకు మరమ్మత్తులు మరియురంగులు వేయుట.	15800	385	15	2 నెలలు	డిటో
4.	3వ వార్డులో మెయిన్‌రోడ్డుకు తారురోడ్డు వేయుట.	36000	900	20	6నెలలు	డిటో

(సం) కె. మురళీకృష్ణారావు, బి. ఇ.
మునిసిపల్ ఇంజనీరు, మరియు కమిషనరు ఇన్‌ఛార్జి.

పురపాలక సంఘము, నర్సాపురం.

ఆర్. ఓ. సి. క1. నం. 8029/83 తేది 2–1–1984.

పార్టు టెండరు నోటీసు

నర్సాపురం పురపాలకసంఘం జూరిడిక్షన్‌లోని యీ దిగువ నుదహరించిన పనులకు సీలు వేసిన టెండర్లు మునిసిపల్ రికార్డుల కంట్రాక్టర్ల నుండి 12–1–84 తేది గురువారం సాయంకాలం గం. 4.00 ల వరకు మునిసిపల్ కమిషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని స్వీకరించబడును. అదే రోజు సాయంత్రం గం. 4.30 లకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షెడ్యూలు 1కి రూ. 5.20 లు నా.న. మునిసిపల్ లైబ్రరీలో 10–1–84 తేది మంగళవారము సాయంకాలం గం. 4.00 లు లోగా చెల్లించవలెను. అదే రోజు అనగా 10–1–84 సాయంకాలం గం. 4.00 లోగా టెండరు డిపాజిట్సు నగదుగా మునిసిపల్ లైబ్రరీలో టెండరు నోటీసులో ఉదహరించిన ప్రకారం చెల్లించవలెను. చెక్కులు, డ్రాఫ్టులు అంగీకరింపబడవు. తదితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	పని పేరు	ఎస్టిమేటు	డిపాజిట్టు
	భారీ వర్షముల గ్రాంటు పనులు (2వ విలువు)	రూ.	రూ.
1.	కోటిపల్లివారి వీధికి బి.టి. సంరక్షణ.	16200	810
2.	1 వ వార్డులో పీరతాతగారి వీధి మెటలు రోడ్డు సంరక్షణ.	15000	750
3.	6 వ వార్డులో పాలంకి మాణిక్యం వీధికి బి. టి. రోడ్డు సంరక్షణ.	15000	750
4.	6 వ వార్డులో అంబటివారి వీధికి పి. సి. రోడ్డు వేయుటకు.	12000	600
5.	3 వ వార్డులో జట్టావారి వీధికి బి. టి. రోడ్డు సంరక్షణ.	15000	750
6.	3 వ వార్డులో సర్వావారి వీధికి బి. టి. రోడ్డు సంరక్షణ.	12000	600
7.	జగిలంకివారి వీధికి బి. టి. రోడ్డుసంరక్షణ.	21000	1050
8.	పోలీస్‌స్టేషన్ వద్ద గ్రాన్ మార్కెట్ రోడ్డుకు బి.టి. రోడ్డు సంరక్షణ	20000	1000
9.	8, 9 వ వార్డులలో పూపల వారి వీధికి సి.సి. రోడ్డు వేయుటకు.	14000	700
10.	వీరుపాలెంలో రామాలయం గుడి నుండి స్కూలు వరకు మెటలు రోడ్డు.	14000	700
11.	పశీదునుండి సెటాన్‌సాహెబ్ వీధి వరకు సి.సి. రోడ్డు వేయుటకు.	14500	725
12.	మొగల్తూరు రోడ్ నుండి బిల్డింగ్ వరకు మంగినవారి కాలనీరోడ్డుకు మెటలురోడ్డు సంరక్షణ.	19000	950
13.	స్కూలు బిల్డింగ్ నుండి కాలనీ చివర వరకు మంగిన వారి కాలనీ రోడ్డుకు మెటలురోడ్డు సంరక్షణ.	19000	950
14.	సెటాన్ వీధి నుండి జ్ఞాన పాహెబ్ వీధి వరకు సి.సి. రోడ్డు వేయుటకు.	15000	750
15.	శ్రీ పాదవారి వీధిని సబ్ కోర్టు నుండి ఆంధ్రాబ్యాంకు రోడ్డు వరకు లాడు రోడ్డు సంరక్షణ (3 వ విలువు)	24000	1200
	జనరల్ ఫండ్ వర్క్సు :		
16.	పాన్నమ్మిలో బరియల్ గ్రౌండ్ వద్ద పి. సి. రేకుల షెడ్ నిర్మించుటకు (2వ విలువు)	12800	640
	ఇ. బి. స్కీము వర్క్సు :		
17.	పాపు వల్లిలో 6 సీట్ల పబ్లిక్ టాయిలెట్ కట్టుటకు (రే వ విలువు)	24320	1215

(సం.) కె. లక్ష్మీకాంతం,
కమిషనరు.

సాగర్ కుడి కాలువ 86వ మైలు వద్ద పెద్ద గండి

మిర్యాలగూడ, జనవరి 6 : గతనెల 28వ తేదీ ఉదయం నాగార్జున సాగర్ కుడి కాలువకు 86వ మైలువద్ద పెద్ద గండిపడింది. గండి వెడల్పు సుమారు 60 అడుగులదాకా ఉన్నది. ఈ ప్రదేశంలో కాలువ భూమిలో 5 అడుగుల ఎత్తు లెగడంతో కాలువకుగండి పడినప్పటికి 5 అడుగుల నీరు ప్రవాహము ఆగకుండా వెళ్ళింది. ఈవిషయము తెలిసిన వెంటనే హుటాహుటిన అధికార్ల బృందం అంతా వెళ్ళి ఎక్కువ నీరు యథావిధిగా వెళ్ళుటకు ఇసుక బస్తాలతో రింగ్‌బండ్ వీర్పాటు చేశారు. ఈ చర్యవలన మరింత ఎక్కువ నీరు పంపుటకు అవకాశం ఏర్పడినది.

1979లో పడిన గండికి సమీపంగా రెండు ప్రదేశాలలో గండ్లు పడ్డాయి. వరుసగా ఆ ప్రదేశంలోనే 40 అడుగులవెడల్పుగల కరకట్టకు గండ్లు పడటం అసంభవమని, ఆ కట్టకు ఉపయోగించిన మట్టి బలమైనది కాక పోవచ్చునని పలువురు అభిప్రాయ పడుచున్నారు.

గండి వలన కాలువ ఆపి ఉండే ఒంగోలు బ్రాంచి కాలువకు వెళ్ళవలసిన నీరు ఆగి ఉండేది. అందువలన కొన్నివేల ఎకరాలు నష్టానికి గురి అయి ఉండేది ఈఆయకట్టులోని 22వ బ్రాంచులో కొన్నివేల ఎకరాలు వేరుశెనగ వరి దెబ్బతిని ఉండేది గండిని పూర్తిగా ఈనెల 9వ తేదీ నాటికి పూడ్చగలమని యథా విధిగా నీరు పంప గలమని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ రంగయ్య తెలిపారు.

కవితలల్లే మరమనిషి

రాంచీ, జనవరి 6 : శాస్త్రజ్ఞులు కానట్టి సామాన్య ప్రజలు ఆ సాధనాన్ని కంప్యూటర్ కవి అని అంటారు: శాస్త్రజ్ఞులు 'కవిత వ్రాసే మర మనిషి' అని అంటారు. ఇంతకీ ఒక మీటనొక్కితే కవితలు వ్రాసే యీసాధనాన్నిరూపొందించి అభివృద్ధి చేసినవారు, బిర్లా టెక్నాలజీ సంస్థ (బి.ఐ.టి.) విద్యార్థులు వాల్టుడాలర్‌ల ఖరీదు చేసే ఒక మైక్రోప్రాసెసర్ ఆధారంగా యిది నిర్మితం అయిందని, సైనంస్థ బి.ఐ.టి డిప్టీ డైరెక్టరు, ఆసంస్థలోని పరిశోధన విభాగం అధిపతి కూడా అయిన డాక్టర్ కాంతారావు తెలియ చేశారు.

ఈ మైక్రో ప్రాసెసర్ ఒక చిన్న గ్రామఫోన్ రికార్డు అంత పరిమాణంలోని ఒక డిస్కులోకి ప్రవేశ పెట్టిన మాటలను తటాలున యాథృచ్ఛికంగా సేకరిస్తుంది. వాటిని మనిషియొక్క మనస్సు కంటే హెచ్చు వేగంగా, ఆమాటలను అది కవనంలాగా అల్లుతుంది. ప్రతి కవితకు సముచిత శీర్షిక ఒకటి పెడుతుంది.

అది రచించే కవనాలలో ఏరెండూ ఒకే రీతిగా వుండక పోవడం ఆశ్చర్యం.

సప్తగిరి సెల్వరాజ్ దొరకలేదు

విజయవాడ, జనవరి 6 : ఇక్కడ సప్తగిరి ఏజన్సీస్ నిర్వహించిన సెల్వరాజ్ ఇంత వరకూ దొరకలేదు.

ఇక్కడనుంచి ఒక ఉన్నత పోలీసు అధికారి తమిళనాడు రాష్ట్రం వెళ్ళి తిరిగి వచ్చాడు.

కొన్ని లక్షల రూపాయలు ప్రజల నుంచి వసూలు చేసిన సెల్వరాజ్ గత నెలలో కనిపించకుండా అయ్యాడు.

డిసెంబరు నెలాఖరున మద్రాసులో యాంటిసిపేటరీ బెయిల్ తీసుకొన్నట్లు ఇక్కడి ఒక పత్రికా సమాచారం వచ్చింది.

జనవరి 5 అండే ఛాన్సిలోగా ఇక్కడ కోర్టుకు సెల్వరాజ్ హాజరుకావలసి వుంది.



బిచ్చగాళ్లకువరప్రసాదంగా మారినగోదాములు

ఆలూరు, జనవరి 6 :

సాంఘిక కోవరేజ్ సొసైటి విభాగానికి చెందిన గోదాములో బీడిజంగాలకులంకి చెందిన దాదాపు 25 మందికి రాష్ట్ర ప్రభుత్వం పక్కా గృహాలు నిర్మించగలమని చెప్పినా ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదు. ప్రస్తుతం వీరంతా ఆ గోదాములోనే నివసిస్తున్నారు. ఈ కులం మహాబారు ఉపయోగ అంటూ నిజానవసి రాత్రికి తమ సొంతఇంటికి వచ్చి అందులో చేరుకొంటారు స్త్రీలు చాలా అల్లరితో వగలంతా కాలం గడుపుతారు అక్కడ.

సెమి పర్మనెంట్ ఇళ్ళ నిర్మాణం పథకం క్రింద తమకు ఇల్లు నిర్మిస్తామని వాటికి కావలసిన రూ. 250 డబ్బాన్ని బ్యాంకుల నుంచి అందించగలమని నాయకులు హామీఇచ్చారుకూడా కాని హామీ ఇచ్చి ఎన్నో రోజులు గడిచినా తమకు ఇళ్ళు రాలేదని. అయితే తమకు గత ప్రభుత్వం వారు ఇండ్ల స్థలాలు పంచి పెట్టిందనీ అన్నారు. ఇళ్ళు లేని కాలనీకి అంబేద్కర్ కాలనీగా అధికారులు నామకరణం చేశారు. అయితే పేరు మాత్రం మిలిమిలా మెరుస్తుంది. కాలనీ నిర్మాణం కాలేదు. ఈ కాలనీలో 50 మందికి పక్కా యిండ్లు నిర్మిస్తామని అధికారులు నినదిస్తారు, కాని అధికారుల మాటలు నాయకుల హామీలులా గాలిలో కలిసిపోయాయి. ప్రస్తుతం ఆ కాలని ముండ్ల కంపలతో దర్శనమిస్తుంది. ఆ గోదామే బీడీజంగాలకులం వారికి ఆశ్రమంగా తయారైంది. వారిని చూసి వారి కులానికి చెందిన వారు అక్కడ చేరుతున్నారు. రైతులు తమ పంటలను అమ్మకం చేయాలని ఆ గోదాములో వారి పంటల్ని నిల్వ చేయడానికిగాను ఆ గోదాములు ఏర్పాటు చేశారు. కాని అది నేడు బిక్షటల పాలే బీడీజంగాల కులం వారికి ఆశ్రమంగా మారింది. ఆ కులం జనం వారు ప్రస్తుతం ఎక్కువైనందున గోదాముల చుట్టు గుడిసెలు నిర్మించుకొన్నారు దీనిని గురించి అడగే అధికారే లేడు. కోజుకొకసారి వారి సంఖ్య పెరగడం తప్ప తరగడం లేదు. ఆ గోదాములోనేనివసిస్తున్నారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి కట్టిన గోదాములు. రైతులకు ఉపయోగం అని పభుత్వం భావించి నిర్మిస్తే బిక్షగాళ్ళ పాలిట వరప్రసాదం అయ్యాయి. ఆ గోదాములు.

రోజూ సమితి అధికారులు నాయకులు ఆ గోదాముల ప్రక్కనే పెడుతుంటారు తప్ప ఎవరూ దీన్ని గురించి పట్టించుకోవడం లేదనే చెప్పాలి

(కం)

ఆంధోళనకు కర్నూలు జిల్లా గ్రామోద్యోగుల సన్నాహం

నంద్యాల, జనవరి 6 :

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామారావు గత నవంబర్ 11వ తేదీ నాటి గ్రామోద్యోగుల మహాసభలో గ్రామోద్యోగుల వ్యవస్థను ఎన్నటికీ తొలగించనని హామీ ఇచ్చి, యీ వ్యవస్థను కూలదోసిమండలాలను ఎర్పరచాలని, గ్రామోద్యోగులకు స్వస్తి చెప్పాలనీ చూడటం అందరినీ ఆశ్చర్యంలో ముంచివేసిందని, నేడు గ్రామోద్యోగులు ఆందోళనతో పాటు ఆవేశము కూడా చెందుతున్నారనీ కర్నూలు జిల్లా గ్రామోద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ లక్ష్మణరావు ఇక్కడ జరిగిన నంద్యాల డివిజన్ గ్రామోద్యోగుల మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ ఎన్.టి.ఆర్. ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

సమావేశానికి గ్రామ రెడ్డి, గ్రామ కరణాలతో సహా గ్రామ నౌకర్లు 300 మందికి పైగా హాజరయ్యారు. గ్రామాధికారులు, గ్రామ నౌకర్ల వదనాలలో విషాదోద్వేగాలు కనిపించాయి. పలువురు గ్రామాధికార్లు తమ బాధను సభలో వ్యక్తం చేశారు. శ్రీ ఎన్. టి. ఆర్. తమకు తుడి పుడియలు లేని గౌరవం నమ్మకొని, గత అసెంబ్లీ ఎన్నికలలో శ్రీ రామారావుకు విజయానికి పనిచేసిన నేరానికి ఇది ప్రతి ఫలమని కొందరు బాధతో చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నేలరాయడానికి శ్రీ ఎన్. టి. ఆర్. ఇలాంటి పనులకు పడిగట్టిన మని. ఇది పూర్తి అన్యాయమని, ఈ జీవనంపై అధారపడే బలహీన, మధ్య తరగతి వారికి, రుడతరులకు యీ విధంగా వారి ఉద్యోగాలకు తిలోదకాలు ఇవ్వడం పిరికి తీరని అన్యాయం చేయడమేనని. వారి వారి కుటుంబాల బ్రతుకులు ఎమి కావాలని పలువురు సభలో తీవ్రంగా విమర్శించారు.

జిల్లాలో మండలాల వలన ప్రజలకు, ప్రజల ఆస్తిపాస్తులకు సహాయం జరగదని శ్రీ లక్ష్మణరావు అన్నారు. ఈ వ్యవస్థను రద్దుపరిచడం వలన భవిష్యత్తులో ఉత్పన్నమయ్యే పరిస్థితులకు యీ సంఘం వారు బాధ్యులు కాజాలరని ఆయనహెచ్చరించారు, శాంతిభద్రతలు క్షీణించి అరాచకం ప్రజలదానికి తెలుగుదేశానిదే బాధ్యత అని, మన్నుందు కార్యక్రమం నిర్వహణకై సత్యులు పట్టుదలతో సిద్ధం కావాలని జిల్లా ఉపకార్యదర్శి శ్రీలి. నారాయణరావు పిలుపు ఇచ్చారు. గ్రామోద్యోగులను ముమ్ముందు బజాలుపాలు కాబివ్వనని, ఈ వ్యవస్థను రక్షించుకొనుటకు యీద్యమనని, మండలాలను అమలు చేయనని. తమ గ్రామోద్యోగుల సంస్థ అలాగే ఉంటుందని చెప్పిన శ్రీ ఎన్ టి. రామారావు నేడు తమ బ్రతులను బజారుకు ఈడ్చారని నంద్యాల అధ్యక్షులు శ్రీ జి. వెంకటరెడ్డి అన్నారు. గ్రామోద్యోగులు ముందు ఎలాంటి ప్రత్యక్ష చర్యకయినా సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కార్యదర్శి శ్రీ లక్ష్మణరాజు విలేఖరులకు తెలిపారు. మండలాల వలన ప్రజలకు మేలుకు బదులు కీడే ఎక్కువ జరుగుతోందని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామోద్యోగుల మద్దతు ప్రకటించిన కొందరు కాబినెట్ మంత్రుల నోళ్ళు నొక్కివేసిపెట్టడం ముఖ్యమంత్రికి తగదని సభకు అధ్యక్షత వహించిన మిట్టాల గ్రామ యువసంఘ శ్రీ కె. వి. రమణారెడ్డి తెలిపారు

(కం)

ఎమర్జెన్సీ ఉన్నా ఫలితం శూన్యం

ట్యూటిన్, జనవరి 6 :

రొట్టె ధర రెట్టింపు కావడంతో ట్యూటీయేరియాలో అల్లర్లు. కొట్లాటలు జరిగి చాలా మంది మరణించడమో. గాయపడడమో జరిగింది. దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించినా ఫలితం కనిపించడం లేదు.

ట్యూటిన్ నగర శివార్లలో నేడు కూడా అల్లర్లు, కాల్పులు జరగాయి. నగర మధ్యలో దుకాణదారులు చెత్తాచెదారాన్ని తొలగించడానికి నిరాకరించారు. తత్కారణంగా వడిఉన్న, కాల్చివేయబడిన కార్లు చాలా కనిపించాయి. 20కి పైగా బస్సులు ధ్వంసమయ్యాయి.

ట్యూనిస్‌లోనే డజన్ కొద్దీ గాయపడ్డవారిని ఆసుపత్రులకు తీసుకు వస్తూ ఉండగా తెల్లవారు జామున డాక్టర్లు వారికి చికిత్స చేస్తున్నారు. సైన్యం వచ్చి నగరవీధులలో గస్తీ తిరుగుతోంది.

ఇతర ప్రాంతాలలో మరణించిన వారు 25 మందికి పైగా ఉన్నట్లు తెలియ వచ్చింది.

డా. చెన్నారెడ్డి పార్టీపెట్టాలి

హైదరాబాదు, జనవరి 6 :

రాష్ట్రంలో సరైనా ప్రతిపక్షమేలేనందు వల్ల ఆ కొరతను తీర్చడానికి డా. మర్రి చెన్నారెడ్డి పూనుకోవాలని రాష్ట్ర యువ జన కాంగ్రెసు మాజీ విద్యార్థి కార్యదర్శి శ్రీ ఎస్. బాలమోహన్యా విజ్ఞప్తి చేశారు.

తెలుగుదేశం పార్టీ అసమర్థతవల్ల రాజకీయమైన శూన్యత ఏర్పడిందని, ఈ కారణ పూర్వదానికి సమర్థమైన రాజకీయ వేదిక అవసరమని అనుభవజ్ఞులైన డా చెన్నారెడ్డి మాత్రమే ఇటువంటి పార్టీని రూపొందించగలరని ఆయనన్నారు.

ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫాక్టరీ స్థాపనకు విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 6 :

కాజీపేటలో రైల్వే కోచ్ ఫాక్టరీని నెలకొల్పాలని రైల్వే మంత్రికి అఖిల భారత మైనారిటీల మహాసభ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ జఫీర్ పాషా విజ్ఞప్తి చేశారు.

తాము ఇటీవల ప్రధానమంత్రిని, రైల్వే మంత్రిని, రైల్వేబోర్డు అధ్యక్షుని ఇతర సీనియర్ అధికారులను కలిసి యీ విషయం తాము విజ్ఞప్తి పత్రాలు యిచ్చినట్లు పేర్కొన్నారు.

ఈ ఫాక్టరీ నెలకొల్పడం వల్ల యీ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, వెనుకబడిన తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి ఏ విధంగా దోహదం చేయగలదో వారికి వివరించామన్నారు.

పరిశ్రమలు. ఉద్యోగాలు మొదలైన వాటి విషయంలో తెలంగాణాకు జరిగిన అన్యాయాలపై 70 లో వరంగల్ పౌర సంఘటన చేసిన ఆందోళనను శ్రీ పాషా ప్రస్తావించి, కాజీపేటలో చొరగా స్థలం లభ్యం కాగలదనీ, నీరు, కార్మికులు వంటి ప్రాథమిక సౌకర్యాలు సులభంగా లభించగలవనీ, అందువల్ల కాజీపేట యీ ఫాక్టరీ స్థాపనకు తగినదని పేర్కొన్నారు.

ఈ విషయాన్ని తమ శాఖ పరిశీలిస్తున్నదని అధికారులు హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

లక్ష్మి ఎలెక్ట్రికల్ కంట్రోల్ సిస్టమ్స్ ఈక్విటీషేర్ల జారీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 6:

కోయంబత్తూరుకు చెందిన లక్ష్మి ఎలక్ట్రికల్ కంట్రోల్ సిస్టమ్స్ సంస్థ 7 లక్షల 20 వేల ఈక్విటీ షేరను విడుదల చేస్తోంది. ఒక్కొక్క షేరు విలువ 10 రూపాయలు.

ఈ సంస్థ డైరెక్టర్ శ్రీ వి జె. జయరామన్ ఈ విషయాన్నిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

జనవరి 18 వ తేదీన షేర్ల జారీ ప్రారంభమవుతుంది. జనవరి 21 నగాని, 30 వ తేదీనగాని ముగుస్తుందని ఆయన తెలియజేశారు.

స్విట్జర్లాండుకు చెందిన సంస్థ సాంకేతిక సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈ కర్మాగారానికి సుమారు 3 కోట్ల రూపాయలు పెట్టు బడి అవసరమవుతుందని. కోయంబత్తూరు జిల్లాలో వి అరవూరు గ్రామంలో దీన్ని నెలకొల్పుతున్నారని ఆయన తెలియజేశారు.

ప్రథమ పిల్లల క్రీడోత్సవం

హైదరాబాదు, జనవరి 6:

ఆంధ్రప్రదేశ్ క్రీడాపుండరి వచ్చే నెలలో ప్రథమ రాష్ట్ర పిల్లల క్రీడోత్సవాన్ని ఏలూరులో నిర్వహిస్తోంది. ఈ ఉత్సవం ఫిబ్రవరి 9 నుంచి 14 వరకు జరుగుతుంది. ఈ పోటీలలో 14 సం.ల లోపు పిల్లలు పాల్గొనవచ్చు.

ఈ ఉత్సవంలో జరిగే అథెలిట్స్, వాలీబాల్ పోటీలలో బాలురు, బాలికలు కూడా పాల్గొనవచ్చు. ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, హాకీ, కోకోలలో బాలురు మాత్రమే పాల్గొనాలి.

పిల్లల వయస్సు నిర్ధారణకు వయస్సు (సం.లు), బరువు (కిలోలలో), ఎత్తు (అంగుళాలలో) నూదినీ అనుసరించాలి. బాలురకు 125 పాయింట్లు. బాలికలకు 120 పాయింట్లు మించకూడదు.

స్వలాభం కోసమే ముఖ్యమంత్రి సినిమా రేట్లు పెంచారు

హైదరాబాదు, జనవరి 6:

డబ్బుసంచీలు వత్తిడికి ఎట్టలకు లొంగిపోయి ముఖ్యమంత్రి సినిమా రేట్లు పెంచేశారని ఎ. బి. వి. పి. నగరశాఖ కార్యదర్శి శ్రీ ఎం. రాజమహేందర్ రెడ్డి అరోపించారు.

ముఖ్యమంత్రికి, ఆయన కుటుంబసభ్యులకు, అనేక థియేటర్లు వుండటం వలన స్వంత లాభం కోసమే పేదలకు ఇంత వ్యతిరేకమైన నిర్ణయాన్ని చేశారా అనే అనుమానం ప్రజలకు కలుగుతోందని ఆయనన్నారు.

థియేటర్లు కట్టడం వల్ల దన్నాన్ని వదిలించుకోదానికేనని, దీనితో ద్రవ్యోల్బణానికి వారు కారకులై పేదలను నానా బాధలకుగురిచేస్తున్నారని ఇటువంటి సాంఘిక, ఆర్థిక గూండాలను యేహ్య భావంతో చూడటం పోయి, ఆర్థిక రాయితీలు ఇవ్వడం ఆశ్చర్యకరంగా వుందని శ్రీ రెడ్డి అన్నారు.

లక్షలాది ప్రజల ఏకైక వినోదసాధనమైన సినిమా టిక్కెట్ ధరలు పెంచనే పెంచకపోతే తెలుగుదేశం ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని అయనన్నారు.

కలెక్టర్ దర్శనమే సామాన్యులకు దుర్లభం

మహబూబ్‌నగర్ జనవరి 5 :

మంత్రుల, ముఖ్య మంత్రుల దర్శనమేగాదు సామాన్య ప్రజలకు కలెక్టర్ దర్శనం దొరకడం కూడా అసాధ్యంగానే వుంది. మహబూబ్‌నగర్ కలెక్టరు సోమవారం గురువారం ప్రజలకు తమ దర్శన భాగ్యం కలిగిస్తారని పెద్ద బోర్డు పెట్టాడు. అయితే ఆ దర్శనం పెద్దలకే తప్ప పేదలకు కాదు. ఎంతో ఆశతో ఎంతో దూరాన్నించి ఎన్నో సమస్యల భారాన్ని మోసుకుని వచ్చిన పేదలను కలెక్టర్ స్వయంగా కలుసుకోడు, పి. ఏ. వో, మరో అధికారినో కలుసుకోమంటాడు. వారిని కలుసుకుంటే యాదాలాపంగా ఎదో చెప్పి పంపించేస్తారు.

ఇంతకు ముందున్న కలెక్టర్ ఇంటి వద్ద ప్రజలను కలుసుకొనేవారు. ప్రజల సమస్యలకి సత్వర పరిష్కారం చూపేవారు. ఇప్పుడున్న కలెక్టర్ ఆ పద్ధతికి స్వస్తిచెప్పారు.

(కం)

పేదల ఇంట్లో భోజనం: ఎన్టీ ఆర్ నిర్ణయం

హైదరాబాదు, జనవరి 6 :

జిలాలలో పర్యటించేటప్పుడు ఇక ముందు తాను పేదవాని ఇంట్లో భోంచేస్తానని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రకటించారు.

కరీంనగర్ జిల్లా పరిషత్‌లో వరద సహాయ సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ. అయన పేదలు రోజు కొక పూటైనా తిండి తినలేక పోతున్నారని ఈ స్థితిలో తాను పద్రసోతమైన భోజనం తినలేనని అన్నాడు. తర్వాత అయన హోటల్ కార్మికుడు శ్రీ శాంతయ్య ఇంట్లో భోంచేశారు.

శ్రీమద్భాగవత ఉపన్యాసాలు

హైదరాబాదు, జనవరి 6:

నల్లకుంట శంకరమఠంలో 6వ తేదీ నుండి 31వ తేదీ వరకు రోజూ సాయంత్రము 6-30 గంటలకు శ్రీ చాడ సుబ్రహ్మణ్య దయసులుచే శ్రీమద్భాగవతోపన్యాసాలు జరుగును.

సరూప్‌తేప్
మెయిటీములు మచ్చుమాయము చేసి ఎల్లప్పుడు కలువలవలె కాంతివంతముగా చేయును
అమృత్ మలామ్
కాళ్లపగుళ్లు, పెదవులపగుళ్లు శరీరము పగుళ్లను లేకుండా చేసి శరీరమును మృదువుగావుంచును కాళ్లు పాయుట నివారించును
డిస్ట్రిబ్యూటర్స్:- శ్రీసత్యసాయి ఎంటర్‌ప్రైజెస్. విజయవాడ-1.
SUVARNA

కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్
భీమవరం—534 202.
(నిర్వాహకులు: డి.ఎస్.ఆర్.కాలేజి అసోసియేషన్)
1983—84 విద్యా సంవత్సరమునకు బి.యిడి కోర్సులో అడ్మిషన్‌నిమిత్తం ఆంధ్ర యూనివర్సిటీ నిర్వహించిన కామన్ ఎంట్రెన్స్ పరీక్ష పాసయిన (గ్రాడ్యుయేట్స్) మరియు పాస్టు (గ్రాడ్యుయేట్స్) నుంచి దరకాస్తులు కోరబడుచున్నవి. దరకాస్తు ఫారం, ప్రాస్పెక్టస్‌లను రు. 20/—బు చెల్లించి ప్రిన్సిపాల్, డి.ఎస్.ఆర్. కాలేజీ, భీమవరంనుంచిపొందవలెను. దరకాస్తులు (ప్రిన్సిపాల్‌కు) 13—1—1984న లేదా ఆ లోపుగా చేరవలెను.
జి. ఎస్. రామభద్రరాజు,
సెక్రటరీ & కరస్పాండెంట్,
శ్రీరామపురం, భీమవరం—534202.

జయలక్ష్మి కాటన్ అండ్ అయిల్ ప్రోడక్ట్స్ (ప్రై) లిమిటెడ్.
ఈక్రిందిఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి
1. కాటన్ సీడ్ ప్లాంట్ & ఆయిల్‌మిల్ :
(ఎ) ఆపరేటర్స్ కమ్ ఫిట్టర్స్,
(బి) అసిస్టెంట్ ఆపరేటర్ కమ్ ఫిట్టర్స్
2. రిఫైనరీ & సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ ప్లాంటు :
(ఎ) ఆపరేటర్సు.
(బి) అసిస్టెంట్ ఆపరేటర్సు.
3. ప్రథమ — రెండవ తరగతి సర్టిఫికెట్లు కలిగియున్న బాయిలర్ అటెండర్సు.
4. ఐ. టి. ఐ ప్యాసైన ఎలక్ట్రీషియన్స్.
5. ఎల్ ఎమ్ ఇంజిన్లు మోకలిగియున్న మెకానికల్‌నూపర్‌వైజర్స్
పై ఉద్యోగము లన్నిటికీ ఇదే విధమైన పరిశ్రమలో 2 — 3 సం వత్సరముల కనీస అనుభవము ఉండవలెను.
షేపింగ్, ఫిట్టింగ్, వెల్డింగ్, ఎలక్ట్రికల్ శాఖలో ఐ.టి.ఐ. పాసై అనుభవము చేసినవారు ప్రైవేటుగా మీకోసం బదుకుదురు.
అభ్యర్థుల వారు వారిదిగల అర్హతలు, వయస్సు, అనుభవము, ప్రస్తుత జీతము, పనిచేయు ఆరంభ జీతము, వారికి తెలిసిన ఇద్దరు రిఫరెన్సు వగైరా అప్లికేషన్లతో ది. 20—1—84వ తేదీ లోగా దరఖాస్తులు పంపవలసినదిగా కోరబడుచున్నది.
మేనేజింగ్ డైరెక్టర్,
జయలక్ష్మి కాటన్ అండ్ ఆయిల్ ప్రోడక్ట్స్ (ప్రై)లిమిటెడ్
పోస్టు బాక్సు నం. 221, అరండల్ పేట్.
గుంటూరు - 522 002.

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Bashee Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 30992, 35867.

హైదరాబాద్ బజార్
శ్రీ వెంకట రెడ్డి
సభ్యమైన నేతి మిఠాయిలు
కోఠి మరియు సిటీ బస్ స్టేషన్, హైదరాబాదు.
Phone : 45229

ప్రతి బుధవారం మరియు శనివారం వెలువడే 'హైద్రాబాద్ బజారు'లో మీ ప్రకటనలు ఇవ్వండి.
రేటు తక్కువ - ఫలితం ఎక్కువ.

కాస్మొపాలిటన్ ఆభరణాలు
22 కెరాట్స్ బంగారం
SURAJBHAN & CO.
అమ్మకం మరియు కొనుగోలు
సుల్తాన్ రోడ్, హైదరాబాద్. ఫోన్ 42714
తయారుచేసే GANESH & CO
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్.
ఫోన్ 32861
సుల్తాన్ బజార్
ఫోన్ 41587

సరి క్రొత్త స్టాకులలో లభించును.
రేమాండ్స్ సూటింగ్సు, విమల్ షర్టింగ్సు మరియు చీరలు, పంజాబీ సూట్స్, బెడ్ షీట్స్, టువ్వాళ్లు, సిటీ మ్యాన్ షర్టులు, ప్రాకులు, టి-షర్ట్స్, జీన్స్, మరియు ట్రౌజర్సులలో అధునాతనమైన డిజైనులు.
ప్లాంట్ మరియు షర్ట్ లెంగ్త్స్ కట్ పీసులపైన 10% డిస్కౌంట్.
Chellarams
Group of Companies-India
NEAR GUNFOUNDRY OVER BRIDGE MAYUR COMPLEX KUSHAL SHOPPING
ABID ROAD, HYDERABAD 1. Phone 222376 224264

సంక్రాంతి తెయ్యదనాన్ని రూప్‌సంగమ్ ఇనుమడింపజేస్తుంది
84లో మొదటి పండుగకోసం రూప్‌సంగమ్ సంపూర్ణమైన శ్రేణిలో సరికొత్త రకాలలో ఫాషన్ సూటింగ్స్, షర్టింగ్స్, శారీస్, పంజాబీ సూట్స్, బెడ్‌స్ప్రెడ్స్ మొ॥ అందిస్తున్నది.
రూప్‌సంగమ్
నాణ్యతకు మరియు పాదుపునకు ఒక నమ్మకమైన పేరు
సంతోష్ సప్త థియేటర్ల దగ్గర, ఆజిద్ రోడ్, హైద్రాబాదు
మరియు ఫిలిమ్ ఛాంబర్ హాల్, గాంధినగర్, విజయవాడ.
40% వరకు డిస్కౌంటు

మీపండుగను మరింత ఉత్సాహంగా చేయుటకై హౌండ్‌లూం హౌస్
20%
20% ప్రత్యేక రిబేటు
క్రొత్త స్టాక్సుపై
సిల్కు మరియు కాటన్ చీరలు, షర్టింగ్సు, స్కర్టుల మరియు పురుషుల రెడీమేడ్స్, రాసిల్కు మరియు కాటన్ డ్రెస్సు మెటీరియలు, దుప్పట్లు, ఫర్నిషింగ్స్, కాటన్ మరియు ఉన్ని తివాచీలు.
హౌండ్‌లూం హౌస్
ప్రభుత్వ పోరాము
గాంధీ భవనం ప్రక్కన,
నాంపల్లి, హైద్రాబాదు - 500001 ఫోన్: 50252.
ఉ 10 గం నుంచి - రాత్రి 8.30 వరకు విరామం లేకుండా
ఆదివారం శలవు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారినామ సం. పౌష శు. చవితి : శనివారం

1984వ సం. జనవరి 7 శనివారం, శు. చవితి: సా. 7.03, ధనిష్ట: సా. 10.40, వర్జ్యం : సా. 6.46 మొదలు 8.34 వరకు.

1984వ సం. జనవరి 8 ఆదివారం, శు. పంచమి : రా. 9.38, శత: సా. 1.40, వర్జ్యం : రా. 8.51 మొదలు 10.39 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారినామ సం. పౌష శు. చవితి : శనివారం

ఆకస్మిక మార్పు ఉచితమా?

రాష్ట్ర ప్రభుత్వం వారు సమితులని తీసివేసి మండలులని ఏర్పాటు చేద్దామనుకుంటున్నారు. ప్రస్తుతానికి వారి నిర్ణయం వాయిదా పడినట్లు వార్తలు తెలిపాయి కాని అధికారంలో ఉన్న వారు పంచాయితీ వ్యవస్థ పునర్నిర్మాణాన్ని గురించి గట్టిగా ఆలోచిస్తున్నారనుకుంటే తప్పులేదు. ప్రజలు ఎన్నుకున్న సమితిఅధ్యక్షులని తొలగించి వారి బదులు ఇతరులని నియమిస్తే "తీవ్ర పరిణామాలుతప్పవని మాజీ ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య హెచ్చరించారు. కొత్త ఏర్పాటుల వలన రు. 400 కోట్లు కర్చు కాగలదని ఆయన అన్నారు. రాష్ట్రంలో 330 సమితులు ఉన్నాయి కనుక వీటికి వాహనాలూ, భవనాలూ కావాలంటే చాలా వ్యయం అవుతుందని ఆయన వివరించారు. కొంతకాలం కిందట సమితి ఎన్నిక లని జరిపించిన పేరు శ్రీ అంజయ్యకే దక్కటం చేత ఆయన ఈ విషయమయి ఇంత శ్రద్ధ తీసుకోవటం సహజం. పరిపాలనా వ్యవస్థలో పెద్ద మార్పులు వస్తే కొన్ని పర్యవసానాలని ఎదుర్కొని తీరాలి. భారతదేశంలో గ్రామాలలో జీవించేవారే ఎక్కువ మంది ఉన్నారు. వీరి జీవనానికి సంబంధించిన సంస్కరణ ఏదయినా అతి ముఖ్యమయినదనక తప్పదు. ఒక పక్క రాష్ట్ర శాసనసభలూ, మరొక పక్క కేంద్ర శాసనసభలూ ఒక విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థకి ఆధారాలయితే పంచాయతీ రాజ్య వ్యవస్థ మరొక ముఖ్యమయిన ఆధారంగా ఉంటోందనుకోవచ్చు. భారతదేశంలో పెద్ద సామాజిక పరిణామాలు వస్తున్నట్లు అందరూ ఒప్పుకుంటున్నారు. మార్పులు ముందు నగరాలలో తరువాత పల్లెటూళ్లలో రావటం సమంజసమేనని అనే వారే ఎక్కువ మంది ఉంటారు. అయితే, ఇటు బస్తీలలోనూ, అటు గ్రామాలలోనూ వచ్చే మార్పులకి మధ్య కొంత పొంతన ఉండాలి. ప్రస్తుతం భారతదేశంలో కొనసాగుతున్న వ్యవస్థ ప్రాచీన కాలాలనుంచి వస్తున్న దానిని పోలినదే అని నిపుణులు చెబుతారు. పరిణామం క్రమంగా వస్తే మంచిదనిపిస్తుంది. హటాత్తుగా చేసే మార్పులు ఫలితంగా అవాంఛనీయమయిన ఫలితాలు వచ్చినా ఆశ్చర్యం లేదు ఆధునిక సాంకేతిక విజ్ఞాన వినియోగం అభివృద్ధి చెందిన కొద్దీ భూగోళంమీది వివిధ ప్రాంతాల వారి మధ్య సంబంధాలు అధికం అవుతూ ఉంటాయి. వికేంద్రీకరణంగా వర్ణింపబడేది ఇటువంటి పరిస్థితులలో మరీ అవసరం అని ఎందరో అంటారు. [జార్జి ఆర్వెల్ రాసిన 1984 హెచ్చరిక ఇదే!] ప్రాంతీయ రాజకీయ పక్షాలు వికేంద్రీకరణాన్ని కోరుతాయి. ఇటువంటి పార్టీలు అధికారంలో ఉండే ప్రాంతాలలోనూ వికేంద్రీకరణం అవసరమే. ఉద్యోగాలు లేదా పదవుల పేరులు మారినంత మాత్రాన వ్యవస్థ మారదు.

లక్ష్య సాధనకు దౌర్జన్యం

దౌర్జన్యం ద్వారానే తమ లక్ష్యాలని సాధించటానికి వీలవుతుందని కొందరి నమ్మకం. పాత కాలాల మాట అలాగ ఉంచి వర్తమానకాలంలో భూగోళం మీద ఎన్నో చోటులలో దౌర్జన్యాలు కొనసాగుతున్నాయి. బెయిరూట్ లో జరుగుతున్న అంతర్యుద్ధం లేదా అంతర్యుద్ధాల సంగతి అందరికీ తెలిసినదే. లండన్‌లో కొన్ని రోజుల కింద కొందరు ఐరిలాండు దౌర్జన్యవాదులు ఒక కారులో బాంబుని పెట్టి, దానిని పేల్చి అమాయకుల ప్రాణాలని తీశారు. రంగూన్‌లో దక్షిణ కొరియా నుంచి వచ్చిన మంత్రులని కొందరిని దౌర్జన్యవాదులు హత్యచేశారు శ్రీలంకలో కొందరు తమిళ తీవ్రవాదులు అక్కడి సైనికులు కొందరిమీద అత్యాచారాలు జరిపి తోటి తమిళులు ప్రతికార చర్యలకి గురి అవటానికి కారకులుఅయ్యారు. పంజాబులో కొందరు అకాలీ అతివాదులు నిర్భయంగా దౌర్జన్యాలు చేస్తున్నారు. అస్సామ్‌లో కూడా పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి కొంతకాలం కింద అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ హత్యా ప్రయత్నానికి గురి అయ్యారు. ఆయన దేశానికి దక్షిణానఉన్న గువాతమేలా వంటి దేశాలలో భయంకరమయిన మారణకాండ జరుగుతోంది. లిబియా పాలకుడు కర్నెల్ గడ్డాఫీ తమ ప్రత్యర్థులని చంపించి వేయిస్తున్నారన్న ఆరోపణ వెలువడుతూనేఉంటుంది. నైజీరియాలో మళ్లీ సైనిక పరిపాలన మొదలయింది. ఆ దేశంలో ఎన్నో తెగలు ఉన్నాయి. వీటి మధ్య యుద్ధాలు తిరిగి చెలరేగితే ఎంత ప్రాణనష్టం కలుగుతుందో ఊహించటం కష్టం. పాలస్తీనా విముక్తి సంస్థ నాయకత్వం నుంచి శ్రీ యాసర్ అరాఫత్ పతనం అయ్యారు కనుక పాలస్తీనా ప్రాంతంలో దౌర్జన్యాలు అధికం కాగలవని అనుకునే వారూ ఉన్నారు. గాంధీగారు అహింస, సత్యం, మతవిశ్వాసాల విషయంలో వ్యక్తిగత స్వేచ్ఛ ఎంత అవసరమో చెప్పేవారు నమ్మకాలు ఎలాగ పుడతాయో చెప్పటం కష్టమేకాని సత్యాన్వేషణ తప్పొప్పుల నిర్ణయానికి తోడుపడగలదంటే సందేహంలేదు. హింస ద్వారా సాధించగలిగినది ఎక్కువ కాలం నిలవలేదు. ఎవరయినా ఇతరుల విశ్వాసాలని గౌరవించగలిగినప్పుడే వారి విశ్వాసాలు గౌరవించబడగలవు. భారతదేశంలో ఇంత వైవిధ్యం, ఇంతదారిద్ర్యం ఉన్నప్పటికి ఈ మాత్రం నిలకడ ఉందంటే గాంధీగారి బోధనల పట్ల ప్రజల లోలోపల పాతుకుపోయిన అభిమానం వలననే అనవచ్చు. కాని, కొందరికి పీటిమీద నమ్మకంలేదు. దౌర్జన్యాలు జరిపి తమ కలలని నిజం చేసుకోవచ్చునని వారు అనుకుంటారు హైదరాబాదు అసుపత్రి నుంచి నక్సలయిటు నాయకుడు శ్రీ సీతారామయ్య తప్పించుకు పారిపోయారు. ఆయనకి కాపలాకాస్తున్న పోలీసు వారిలో ఒకరయిన శ్రీ ఇబ్రహీమ్‌ని కాల్చి చంపి పేశారు శ్రీ సీతారామయ్యని విడిపించినవారు. శ్రీ ఇబ్రహీమ్ వయసు 27. ఆయనకి 22 సంవత్సరాల భార్య, 18 నెలల బిడ్డ ఉన్నారు.

ఇండియా "సిటిజన్స్"కేనా? "నేషనల్స్"కి కాదా?

అమ్మయ్య! ఒక ప్రమాదం తప్పిపోయింది. ఏ సంఘటనలు లేకుండానే ఏకాత్మతా యాత్ర ముగిసింది, సెక్యులరిస్టులకు చాలా అశాభంగమయిందనే చెప్పాలి.

కాని ఆహుతి తప్పలేదు. అయితే అది "ఆత్మాహుతి"లాంటిది. అరవైవడిలో నడుస్తున్న ఒక ధీర గంభీరమూర్తి, అత్యంతావేశంతో ప్రసంగాలు చేసే వ్యక్తి. తన జీవిత సర్వస్వాన్ని సమాజసేవకే అంకితంచేసి యావజ్జీవిత కార్యకర్తగా నిలిచిన ఆంధ్రుడు శ్రీ కరెడ్ల సత్యనారాయణ 'ఆత్మాహుతి'తో గాని ఈ యాత్ర ముగియలేదు. దక్షిణభారత విశ్వహిందూపరిషత్ కార్యకర్త ఆయన.

రక్తపోటు అధికంగాఉన్నా లెక్కచేయకుండా. వాగర్‌కోయిల్‌లో ఒక సంగసభలో మాట్లాడుతూ, అలాగే ఒరిగిపోయిన శ్రీ సత్యనారాయణ తిరిగి లేవలేదు, మెదడులోని రక్తనాళాలు చిట్లటంతో అజ్ఞాని అత్మ— ఆ ఏకాత్మ, పరమాత్మతో లీనమయింది.

ఈ యాత్ర ఫలితంగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆంగ్లదినపత్రికలో అనేక ఉత్తరాలు ప్రచురింపబడ్డాయి.

కొన్ని విషయాలు చెప్పుకోవటం చెవిటివానిముందు శంఖమూదటం లాంటిదే. అయినా చెప్పుకోకతప్పదు. పరిషత్ ట్రస్టీల బెంగుళూరు సమావేశంలో 1983 ఏప్రిల్‌లో ఈ నిర్ణయాన్ని తీసుకుంటే, ధర్మాచార్యులతోకూడిన మార్గదర్శకమండలి మేలో హరిద్వార్‌లో ఈ నిర్ణయాన్ని బలపరిచింది. ఇందులో ఇంకా వ్యక్తుల ప్రమేయమేముంది ?

అయినా కేంద్రప్రభుత్వానికి, కాంగ్రెసువాదులకి ఇందులో రాజకీయాలే కనబడ్డాయి. అంతేకాదు, సాక్షాత్ ద్వారకాపీఠ శంకరాచార్యులు స్వామీ సంపూర్ణానంద్, టెలివిజన్‌లో దర్శనమిచ్చి మరీ దీనిని నిందించారు. "యజ్ఞ"మంటే వారిఅభిప్రాయం వేరుగా ఉండవచ్చు. ఇక వి. వి. రాజాగారి బోటి మేధావులు, లవణం బోటి సంఘ సంస్కర్తలమాట చెప్పవలసిన పనేలేదు.

విష్ణువటి అయిన స్వర్గీయ "గోరా"గారు ఒకపారి గోమాంస— వరాహ మాంసాల మిశ్రత భవ్యభోజన ప్రచారోద్యమాన్ని నిర్వహించిన సంగతి మనం మరువగూడదు సుమా !

'ఎందరో మహానుభావులు, అందరికీ వందనములు' అయినా మేధావుల నోటీసుకు తీసుకురాదగిన విషయాలు కొన్ని ఉన్నాయి సుమా !

* * * * *

దేశంలో నేడు రెండేవర్గాలున్నాయి. మెజారిటీ, మైనారిటీలు, అంతా మైనారిటీలుగాఉండేందుకు ప్రయత్నించాలి. నిజంగా అంతేకూడా !

భారతదేశంలోని జనాభాసంఖ్యతో చూస్తే, బ్రాహ్మణులు మైనారిటీలు కాదా ? ముస్లింలు మైనారిటీలు, క్రైస్తవులు మైనారిటీలు, మొన్న హైదరాబాద్‌లో సమావేశమైన కాయస్తులుకూడా మైనారిటీలే. తిరువనంతపురంలో సమావేశమైన వన్నికులక్రైస్తవులు, తాము మైనారిటీలు కాబట్టి తమను వెనుకబడిన తరగతులలో కలపమన్నారు.

ఇంతెందుకు ? మొన్నటికి మొన్న మన "అన్న" ప్రభుత్వం మైనారిటీస్ కమీషన్‌ను ఏర్పాటు చేసింది. జనతాప్రభుత్వ హయాంలో మైనారిటీస్ కమీషను అధ్యక్షుడుగాఉండిన జస్టిస్. యం. ఆర్. ఎ. అన్సారీ దానికి అధ్యక్షులు. అప్పటి ఆయనతోపడక మిగతా సభ్యులు డాక్టర్. జాన్ బోటివారు రాజీనామాచేశారు. తరువాత కాంగెసుప్రభుత్వం రావటంతోనే, ఇంకొక సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ బేగ్‌ను ఆ పదవికి నియమించటంతో, శ్రీ అన్సారీ నిరుద్యోగి అయ్యారు. వారికి తిరిగి మన ప్రభుత్వం ఒక కమీషన్‌ను నియమించి అధ్యక్షపదవిని కట్టబెట్టింది.

తెలుగుదేశం 'సెక్యులర్' ధృక్పథానికి. శ్రీఉపేంద్ర 'సోవలిస్టు బాక్‌గ్రౌండ్'కూ ఇంతకంటె మంచి సర్టిఫికేట్ ఏం కావాలి ?

* * * * *

చిట్టచివర కొన్ని వాస్తవాలు.

1982 మిలాడినాబి ఉత్సవాలలో మద్రాసులోని ముస్లింలు పెద్ద ఊరేగింపు జరిపారు. అందులోని నినాదాలు "ఉయి విల్ హోల్డ్ ఎలాఫ్ట్ ది క్రెసెంట్ బానర్ అండ్ ఉయివిల్ నాట్ రెస్ట్ టిల్ ఉయి అఛీవ్ అల్లా'స్ రూల్ ఇన్ ది కంట్రీ"

మద్రాసులోని థౌ సెండ్ లైట్స్ మసీదుముందున్న ఒక బానర్‌మీది భాష "ఇస్లాంలో తూర్పుదేశస్థులు, పశ్చిమదేశస్థులంటూ లేరు. ఈ మతంలో ఆరాధన రాజకీయాలతో మిశ్రమయింది. రాజకీయాలుకూడా ఒక విధంగా ఆరాధనే"

వీటికి కమలావతి త్రిపాఠీ, ఆర్. వెంకట్రామన్, వసంతదాదా పాటిల్, ఇ. యం. యస్. నంబూద్రిపాద్‌లకు అభ్యంతరం లేదు— అంతా మౌనమహామునులే.

"సిటిజన్స్" మరియు "నేషనల్స్"

శ్రీ టి. ఆర్. వేదాంతం తన అనుభవాన్ని వివరించాడు. నాగాలు, మిజోలు కాము క్రైస్తవులమనీ కాబట్టి భారతీయులం కామని వాదిస్తున్నారనీ అంటే. క్రైస్తవ మతాధికారుల సమాధానం ఇలా ఉందట. "మేము భారతపౌరులం, కాని తప్పనిసరిగా భారతజాతీయులం కాము. ఎవరైతే భారతీయ పరంపర, భారతీయ నాగరికత, భారతీయ సంస్కృతినిగురించి గర్విస్తారో వారినే మీరు భారతజాతీయులుగా నిర్వచిస్తున్నారు. ఇది చెప్పి మీరు భారతీయనాగరికత భారతీయ సంస్కృతి మౌలికంగా హిందూ నాగరికత, హిందూ సంస్కృతి అంటారు. ఈ ఒక్క కారణంగానే మేము భారతజాతీయులం కాము. భారతీయపౌరులం మాత్రమే మేము పాశ్చాత్యసంస్కృతిని, పాశ్చాత్య నాగరికతను అవలంబిస్తున్నాము. ఆదృష్ట్యా మేము భారతజాతీయులం కానేకాము, కేవలం భారతీయ పౌరులం మాత్రమే"

ఏవరణ బాగుండలా ?

నేటికీ నాగాల నాయకుడు ఫిజో లండన్‌లో సుఖజీవనం గడుపుతున్నాడు. మన ప్రభుత్వం అప్పుడప్పుడూ ఆయనతో చర్చలు జరుపుతూనేఉన్నది.

కాబట్టే "ఇండియా దట్ ఈజ్ భారత్ ఈజ్ ఫర్ ఇండియన్ సిటిజన్సు ఓన్లీ" (నాట్ ఫర్ ఇండియన్ నేషనల్స్)

— "చాణక్య"

నక్కనారాయణ ఆకు విహాద పరిశోధనలు



డా. ఎస్ శివరాంబాబు

పరిశోధనా సౌకర్యాలు ఇంత వరకూ మన దేశంలో విశ్వవిద్యాలయాలకు, కొలిది ప్రసిద్ధమైన పరిశోధనా సంస్థలకు మాత్రమే పరిమిత మైనవి. కేవలం విశ్వ విద్యాలయాలలో పని చేస్తున్న అధ్యాపకులు, లేదా రీసెర్చ్ స్కాలర్స్‌లకు మాత్రమే పరిశోధనా అవకాశాలు కలుగుతున్నవి.

పరిశోధనాంశాలు సహితం కేవలం ఎకడమిక్, విలువలకే పరిమితమవుతున్నవి. పరిశోధన పరిశోధన కొరకే పలె పరిణమించింది. కాని సామాన్య ప్రజలకు నిత్య జీవితంలో ఉపయోగపడే విధంగా తమ పరిశోధనాంశాలను సలహాలనే ఉత్సాహం అంతగా కనబడటం లేదు.

ఈ రెండు విషయాలను అధిగమించి కేవలం విశ్వ విద్యాలయాలలోనే గాదు, కళాశాలలో సహితం లభించే కొద్దిపాటి వనరుల ఆధారంగా పరిశోధన చేయ వచ్చని డా. శాఖమూరి శివరాం బాబు ఉత్సాహంతో ముందు కొచ్చారు. అంతేగాక తన పరిశోధనాంశాలు సామాన్య ప్రజల ఉపయోగానికి అందే విధంగా కృషి చేస్తున్నారు.

గుంటూరులోని జి.కె.సి. కళాశాల రసాయన శాస్త్ర విభాగంలో పని చేస్తున్న యువ అధ్యాపకులు డా. శివరాం బాబు,మన దేశంలో మొదటి సారిగా కళాశాల స్థాయిలో పరిశోధనను ప్రారంభించి, గత సంవత్సరంగా కృషి చేస్తున్నారు.

సహజ శిద్ధమైన వృక్షాల నుండి లభించే రసాయన పదార్థాల గురించి నాగార్జున విశ్వ విద్యాలయంలో రసాయన శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ కె.వి. జగన్నాధరావు పర్యవేక్షణలో పరిశోధనచేసి 1979లో డాక్టరేటు పొందారు.

అయితే కళాశాల స్థాయిలోనే తన పరిశోధనలను కొనసాగించాలనే భావనతో గత సంవత్సరం నుండి "యాంటి సెప్టిక్" "యాంటి బయాటిక్" స్వభావం కలిగిన వృక్షాల గురించి పరిశోధన సాగిస్తున్నారు. కళాశాలలోనే పరిశోధన చేయడం ద్వారా విద్యా బోధన కొన సాగిస్తూనే పరిశోధన చేయడానికి వీలవు తుందని అన్నారు. అంతే గాక పరిశోధనావకాశాలు విస్తృతి చెంది, అనేక మందిని ఆకర్షించే అవకాశం ఉన్నది.

వైద్యశాస్త్రంలో సమన్వయం

రసాయన శాస్త్రవేత్తలు ఇంతవరకూ పరిశోధనలు చేసి, కొన్ని డాక్టరేట్‌లను సంపాదిస్తున్నారు. వారి పరిశోధనలు గ్రంథాలయాలను పరిమితమవుతున్నవి. ముఖ్యంగా మన చుట్టూ కనిపించే అనేక వృక్షాలలో పలు నూతన రసాయనాలను కనుగొంటున్నారు. అయితే అవి ప్రయోజన కరంగా రూపొందలేకపోవుతున్నవి.

మొదటి సారిగా వృక్షాలలోని రసాయన పదార్థాలను బయటకు తీసి, వాటిని వైద్య శాస్త్రంలోని పరిశోధనలతో సమన్వయం కుదుర్చే ప్రయత్నాన్ని డా. శివరాంబాబు, ప్రారంభించారు. ఇటువంటి ప్రయత్నాలను ఇటీవలనే పాశ్చాత్య దేశాలలో ప్రారంభించారు. మన దేశంలో అంతగా విస్తరించలేదు.

గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలోని డా. ప్రభాకరరావు సహకారంలో రసాయన శాస్త్ర పరిశోధనలను వైద్య శాస్త్ర సహాయంతో ప్రజోపయోగంగా నిర్మించే కృషిని చేస్తున్నారు.

నత్తెనపల్లి ప్రాంతంలో ఎక్కువగా లభించే "నక్కనారాయణఆకు"తో ప్రస్తుతం డా. బాబు పరిశోధన చేస్తున్నారు. ఈ ఆకునే శాస్త్రీయ పరిభాషలో "ఇండిగో ఫిర్రాటిటా" అని అంటారు. శరీరంపై గాయాలు తగిలితే ఉప శమనం కల్గించడానికి మందుల కన్నా బాగా ఈ ఆకు పనిచేస్తుంది.

హోమియోపతి, ఆయుర్వేదం వైద్య విధానాలలో ఎక్కువగా వృక్షాల నుండి మందులను తయారు చేస్తున్నారని, వారి అనుభవం ఆధారంగా వృక్షాలను ఎంపిక చేసుకొని పరిశోధనలుచేస్తే అలోపతి వైద్యానికి చాలా మేలు చేకూరగలదని డా. బాబు విశ్వసిస్తున్నారు.

ఇటువంటి పరిశోధనను మొదటిసారిగా కళాశాల స్థాయిలో జరపడానికి అనుమతి ఇచ్చిన విశ్వవిద్యాలయ (గ్రాంట్స్) కమీషన్ పార్టనర్, ఆకివీడు—534235,

లేఖలు

కులపతి

అర్యా, ఆంధ్ర విశ్వవిద్యాలయం కులపతిగా నియమించుటకు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రజలనుండి సూచనలు అడుగుతున్నట్టు తెలుస్తున్నది. ఆయన అత్యంత ప్రతిభావంతుని ఈ పదవికి నియమించాలని తహతహలాడిటం ఎంతైనా ముదావహం. ఆ కారణంచేత నోబుల్ బహుమతి గ్రహీతలు ప్రముఖ శాస్త్రవేత్తలు అయిన డా॥ చంద్రశేఖర్‌ని గాని, డా॥ ఖురానాని కాని ఈ పదవి స్వీకరించటానికి అంగీకరింప చేసినట్లయితే ముఖ్యమంత్రి నిర్ణయం అద్భుతంగా ఉంటుంది. ఆ ప్రముఖులిద్దరే భారతీయులైన నోబుల్ బహుమతి గ్రహీతలు కాన ఈ సూచన అహ్వానిస్తారని ఆశిస్తాను.

డా॥ విజయ, బాలాజీనగర్, విజయనగరం 531202.

పేరుగొప్ప ఊరు దిబ్బ

అర్యా, పైసా మెతగానే మా డిగ్రీ కళాశాల దుస్థితి వుంది, రేపల్లె పట్టణములో శ్రీ అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీకళాశాల పేరుకు "సైన్స్ అండ్ ఆర్ట్సు కాలేజి" అయినప్పటికి సైన్స్ గ్రూప్ మాత్రంలేదు. ఇచ్చటి విద్యార్థులు మరియు చుట్టుప్రక్క గ్రామాల విద్యార్థులు తెనాలిగాని లేక నగరంగాని వెళ్ళి సైన్స్ గ్రూప్ చదువుకోవాల్సి వచ్చుచున్నది.

డి.వి.యస్.ఆర్. శాస్త్రి, ద్వితీయ బి.కామ్, శ్రీ ఏ.బి.ఆర్. ప్రభుత్వ డిగ్రీకళాశాల, రేపల్లె—522265.

అత్యాచారాలు

అర్యా, అడవారి మీద అత్యాచారాలు జరిపేవారిని కఠినంగా శిక్షించాలి.

పసలపూడి నరసింహారావు, మోటూరు, గుడివాడ తాలూకా.

బస్సులో గొడుగు

అర్యా, నేను 28-12-83వ తేదీన ఎ.ఎ.జడ్ 3809 గల బస్సులో తాడేపల్లి గూడెం నుండి తీపవరం ప్రయాణముచేయుచున్నాను. మార్గంమధ్యలో వర్షముకురిసినది. అప్పటికి బస్సులో 50మంది ప్రయాణికులు ఉన్నారు. బస్సు గూడెం దిబోది. బస్సుకు పైన భాగం బాగా పాడైపోయి లోనికి వర్షం వస్తున్నది. అప్పుడు అనిపించింది నాకు బస్సు ఎక్కేటప్పుడు కూడా గొడుగు ఉండాలని ఆ సమయంలో బస్సులో ఉన్న ఆడ, మగ, పసికిందులు సైతం వర్షంలో తడుస్తుంటే నాకు చాలా బాధ కలిగింది.

మేడవరపు జనార్ధనరావు, శ్రీ అంజనేయ రైస్ మిల్లు మేనేజింగ్ పార్టనర్, ఆకివీడు—534235,

అన్నా! అన్నా!

అన్నా! అన్నా!! విన్నావా!!!
బియ్యం ధరలు కన్నావా!!!
సామాన్యుల.... పేదవాళ్ళ....!!!
యిక్కట్లును తీర్చలేవా....!!!
పాత బియ్యం కొందామంటే
కిలో 400 నుండి 450 పైసలు
కొత్త బియ్యం కొందామంటే
కిలో 300 నుండి 350 పైసలు
బహిరంగ మార్కెటులో
భయమేస్తూ వున్నది
అన్నా! అన్నా!!! విన్నావా!!!
బియ్యం ధరలు కన్నావా ? ?
గోరు చుట్టుపై రోకలి పోటు
అయ్యయ్యో! పప్పుల ధరలు....
చూస్తూవుంటే....గుండెపోటు
నిలకడ లేని ధరలు
నింగిలోకి దూసుకుపోతు....
బుర్రగీర పెడుతున్న వేళ
అదుపుచేసి అందరికి
నీవు పంచిపెట్టు శుభవేళ
అన్నా! అన్నా! విన్నావా!!!
బియ్యం ధరలు కన్నావా !!!
అన్న సాటి మరెవ్వరు లేరని
పదవి కంటె ప్రగతి ముఖ్యమని
నీవు వదే వదే అనుకున్నావని
జనమంతా అనుకొని....
పండుగ చేసుకొని....
మురిసిపోతూ వుంటే....
అంతకంటే కావలసింది ఏమున్నది
అన్నా! అన్నా!!!

జోగిమహంతి సుదాకర్‌రావు. 18-11-4 వెంకటేశ్వర నిలయమ్, రాగంపేట, కాకినాడ—533001.

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

65 వ సర్గ

ఏవం తస్య బ్రువాణస్య కుంభకర్ణస్య రాక్షసాః
నాదం చక్రుర్మహాఘోరం కంపయంత ఇవార్ణవమ్ 46

కుంభకర్ణుని మాటలు విని అక్కడ ఉన్న రాక్షసులు దిక్కులు పిక్కటిల్లేట్టు ఘోరంగా అరిచారు. ఆ అరుపు సముద్రాన్ని అట్టడుగు నుంచి కదిలించి క్రిందుమీదు చేసినట్టయింది.

తస్య నిష్పతతస్తూర్ణం కుంభకర్ణస్య ధీమతః
బభూవుర్ఘోర రూపాణి నిమిత్తాని సమంతతః 47

రాక్షసులతో అలా అని కుంభకర్ణుడు అందర్నీ కూడగట్టుకుని ముందడుగు వేసేసరికి నలువైపులా భయంకరమైన రీతిని అపశకునాలు తోచాయి.

— అపశకునాలు —

ఉల్కాశనియతా మేఘః బభూవుర్గర్దభారుణేః
సాగరవనాచైవ వసుధా సమకంపత 48

ఉల్కలతో పిడుగులతో మేఘాలు కనిపించీ కనిపించని ఎరుపు వన్నెతో మింట తోచి ప్రమాద సూచకములయాయి.

సముద్రాలతో అడవులతో సహా భూమి కంపించింది.

ఘోర రూపాశ్చివానేదుః సజ్వాల కబలైర్ముఖైః
మండలాన్య పసవ్యాని బబంధుశ్చ విహంగమాః

నక్కలు నిప్పులు క్రక్కే మొగాలతో ఘోర రూపాలు గలవై కూయసాగాయి. పక్షులు పైన అపసవ్యంగా చుట్టూ తిరగ నారంభించాయి.

[పశేషం]

దినఫలం

7-1-1984 శనివారం శక సం. 1905- పుష్యం- 17

* మేషం : ఏ పరిస్థితులలో కూడా మీకు యిబ్బంది రానిదినం. ఇల్లుకటాలను కొనే ప్రయత్నం కొనసాగించుటకు 'నాంది' పలుకుతారు. ఆరోగ్యంలో కొందరకు లోపముంటుంది.

* వృషభం : వ్యవహారరీత్యా మీకు మేలైనదినం. వ్యాపారరీత్యా ముందడుగు పేయగలరు. యత్నించండి, ప్రగతి సాధించండి, రాజకీయంగా మీకు మేలే జరుగుతుంది.

* మిథునం : వృత్తిలో పెంపు కనిపిస్తుంది, ఉద్యోగరీత్యా మీరు చేసే ప్రయత్నాలు సత్ఫలదాయకాలే. అవకాశ వాదులను గాని, స్తోత్రప్రియులనుగాని దాపునకు రానీయకండి.

* కర్కాటకం : అధిక లాభాపేక్షకు యత్నించటం ఏమంత మంచిది గాదు గదా! ప్రభావ్యరంగం వలన మీకు మేలు చేకూరుట కూడా నిశ్చయం.

* సింహం : గ్రహించండి. ప్రభుత్వాదరణగల దినం. చాలమందికి రాజకీయంగా మేలు చేకూరనున్న దినం. వృత్తిలో ఆదాయానికి లోపంరాదు.

* కన్య : వ్యవహారం ఏదయినాఉంటే సామాన్యంగా పరిష్కరింపబడగలవు. చాల కాలంగా విభేదాలతో దాపునకు రాని మిత్రులు, బంధువులు యింటికి రాగలరు.

* తుల : వ్యాపారమూలంగా మంచిఆదాయం కొంతమన్నుకు. వ్యవహార రీత్యా మీకేమేలున్నది. దూరప్రయాణాలు కొందర విషయంలో లాభిస్తాయి, పొగిందండి.

* వృశ్చికం : విలువగల వస్తువులు కొనుగోలుచేయగలరు. విందు వినోదాలలో పాల్గొనగలరు. పదిమందిలో పేరు తెచ్చికొనే పన్నిపేశాలుంటాయి. గ్రహించి మెలగండి.

* ధనుస్సు : స్థానికంగా పేరు తెచ్చికొంటారు. రాజకీయంగా పదవకాశాలు అమరే మార్గమున్నది. స్నేహితుల మూలంగా ధనలబ్ధికి అవకాశమున్నది.

* మకరం : ఇంట శుభకార్యం జరిగే మార్గమున్నది. బంధువులవలన మేలు చేకూరుతుంది. వ్యాపార వ్యవహారరీత్యా కొందరకు మేలు సంభవించగల దినం.

* కుంభం : నాలుగు విధాలా మేలు చేకూరగలదినం. హటాత్తుగ మహనీయులను సందర్శించు అవకాశం ఏర్పడుతుంది. అధికారుల మూలాన మేలు చేకూరుతుందని గ్రహించండి.

* మీనం : వైజ్ఞానికంగా అభివృద్ధి నందుతారు. అభిమానులవలన ఒకానొక విషయంలో మేలు చేకూరుతుంది. అవసరందలు నెత్తికెక్కకుండా చూచుకోవాలి జాగ్రత్త!

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

తవుడునూనె తీసే సంస్థలకు బొగ్గు కొరత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 0 : కొత్తగూడెం సింగరేణి కాలరీస్ నుంచి కావలసిన రకం బొగ్గు దొరకక తవుడు నుంచి నూనె తీసే సంస్థలు ఇబ్బందులకు గురవుతున్నట్లు సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ మాజేటి వెంకట్రావు తెలియజేసారు.

సకాలంలో వ్యాగన్లు సరఫరా అయ్యేట్లు, సింగరేణి కాలరీస్ వారు తగిన విధంగా బొగ్గు సరఫరా చేసేటు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఎర్నాకులం, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ మున్నగు చోట్లకు నూనె ఎగుమతి చేసేందుకు బాంక్ వ్యాగన్లు సరిగా లభ్యం కావడం లేదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నూనె తీసిన తవుడుపై విధించిన 25 శాతం లెవీ వల్ల టన్నుకి రు. 700ఆ నష్టం వస్తున్నదని, నెయ్యి రూపాయలు ఉత్పత్తివ్యయంకాగా రు.300 మాత్రం ధర నిర్ణయించారని ఆయన వివరించారు.

సంఘం క్రింద ఉన్న 31 సంస్థలు జరిగిన ఏడాది 4.04లక్షలటన్నుల తవుడును ప్రాసెస్ చేయగలిగారని, ఈ ఏడాది 5.5 లక్షల టన్నులకు పెరగాలదని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

సంఘం అధ్యక్షుడుగా శ్రీ ఏ. ఎ. ఎస్. చిన్నారావు, కార్యదర్శిగా శ్రీ మాజేటి వెంకట్రావు, కోశాధికారిగా శ్రీ ఎం. రాజయ్య ఎన్నికయ్యారు.

మధ్యాహ్న భోజన పథకం కొనసాగింపు : విద్యార్థుల వినతి

విజయవాడ, జనవరి 6 : విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలని భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి శ్రీ వి. కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. పాఠశాలలకు వెళ్లే బాలబాలికల సంఖ్య దీనివల్ల పెరగడానికి, తద్వారా నిరక్షరాస్యత తగ్గడానికి సోహద పడుతుందని ఆయన పేర్కొన్నారు.

జనీనం ఆమేరకు ఎమ్మ, ధాన్య రూపంలో నైన బాలబాలికల తల్లిదండ్రులకు అందచేయాలని ఆయన సూచించారు.

గులాబీ పుష్ప ప్రదర్శన పోటీలు

విజయవాడ, జనవరి 6: తూర్పు లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన జనవరి26వ తేదీన ఆ క్లబ్ పరిధిలో ఆవరణలో గులాబీపుష్ప ప్రదర్శన పోటీలు జరుగుతాయి. వివరాలకు శ్రీమతి అఖిలా మోహన్‌చంద్, (ఫోన్ 52822)ని సంప్రదించవచ్చును.

మత్స్య పరిశ్రమ సమస్యలు

విశాఖ పట్నంలో నెలకొల్పిన "ఫిషరీస్ హార్బర్" భారతదేశంలో అతి పెద్దదిగా పేరుపొందినా, విశాఖలోని ఫిషరీస్ హార్బర్ ఆంధ్ర మత్స్య కార్మికులకికాని, ఆంధ్ర మత్స్య వ్యాపారస్థులకికాని అంత ప్రయోజనకారిగా ఇంకా రూపొంద లేదు. మన ఫిషరీస్ హార్బర్ ద్వారా పొరుగు రాష్ట్రాల వారు ఎక్కువగా ప్రయోజనాలు పొందుతున్నారంటే అందులో అతిశయోక్తి లేదు. దీనికి అనేక ఉదాహరణలు ఎత్తి చూపవచ్చు.

విశాఖ ఫిషరీస్ హార్బర్ లో గత 5 సంవత్సరాల నుంచీ సుమారు 80 ట్రాలర్స్ లోతట్టు సముద్ర ప్రాంతాలలో చేపల వేట సాగించే పరిశ్రమలో పనిచేస్తున్నాయి. ఈ ట్రాలర్స్ అన్నీ, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, గుజరాత్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల వారికి చెందిపున్నాయి. ఈ ట్రాలర్లు నిర్వహిస్తున్న కంపెనీల వారెవరూ తెలుగు వారికి ఉద్యోగాలు ఇచ్చే అలవాటు లేదు విశాఖ ఫిషరీస్ హార్బరు అభివృద్ధి పట్ల కాని. విశాఖలో మత్స్య పరిశ్రమ అభివృద్ధి పరచడంలో కాని వీరి సహకారం మనకి ఏమి లేదు. లభించిన మత్స్య సంపదని ఇతర ప్రాంతాలకి ఎగుమతిచేసి లాభాలు సంపాదించడం, ఆ లాభాల్ని వారి వారి రాష్ట్రాలకి తరలించుకుపోవడం, ఇదే వారు సాగిస్తున్న కార్యకలాపాలు. కనీసం విశాఖలోని మత్స్య కార్మికులకి కూడా ఈ ట్రాలర్ కంపెనీల ద్వారా పనులు లభించడంలేదు.

ఈ అన్యాయాన్ని చూస్తూవూరుకోవడం మినహా తెలుగుమత్స్యకారులు కాని, తెలుగు మత్స్య వ్యాపారస్థులు కాని ఏమీ చేయలేని నిస్సహాయులయి వున్నారు. దీనికి కారణం వుంది. ఈ సమస్యలు వ్యక్తులవల్ల పరిష్కారం అయేవికావు. రాష్ట్ర ప్రయోజనాల్ని పటిష్టంగా కాపాడే ఆసక్తి, దీక్ష రాష్ట్ర ప్రభుత్వానికి వుండాలి, దురదృష్టవశాత్తు మన రాష్ట్ర ప్రభుత్వం -ఆనాడు, ఈనాడు కూడా- రాష్ట్ర ప్రయోజనాల కన్నా, రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ నాయకులకి తోడు, రాష్ట్రంలోని ఉన్నతాధికారుల పరిస్థితి కూడా అంతంతగానే వుంది. రాష్ట్ర పరిపాలనలో కీలక స్థానాలలో వున్న ఉన్నతాధికారులంతా రాష్ట్రేతరులేఉంటారు. కనుక రాష్ట్ర అవసరాలని పరిరక్షించే ఏ కార్యక్రమాన్ని ప్రజలు చేపట్టినా ఈ అధికారుల సహకారం లభించదు. ఎందు కంటే ఈ ఉన్నతాధికారులవి రాష్ట్ర ప్రయోజనాలుకావు, రాష్ట్రేతర ప్రయోజనాలు.

తెలుగు వారి మెతక తనాన్ని ఉదహరించేందుకు ఒక ఉదాహరణ ఇక్కడ చెప్పవచ్చు. 'ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, గుజరాత్, తమిళనాడు, కేరళరాష్ట్రాల వారు విశాఖ ఫిషరీస్ హార్బర్‌ని స్థావరంగా చేసుకొని, కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తూ వుంటే మన బెస్త వారు ఒరిస్సా సముద్ర ప్రాంతాలలో చేపలు పడుతున్నారని ఒరిస్సా తీరంలో మనవార్ని తన్నడం జరిగింది. మర పడవలలో వెళ్ళి చేపల వేటసాగిస్తున్న తెలుగు బెస్త వారిని ఒరిస్సాలో మత్స్యవ్యాపారస్థుల సంఘం వారు కిరాయి వారి చేత తన్నించినట్లు ఈ మధ్య పిర్యాదు చేయబడింది. చిత్రం ఏమిటంటే విశాఖలో ఫిషరీస్ హార్బర్‌లో స్థిర నివాసం ఏర్పాటుచేసుకొని తెలుగు వారి సహకారంతో మన మత్స్య సంపద అంతా వివిధరాష్ట్రాల వారు కొల్లకొట్టుకు పోతూవుంటే, ఒరిస్సా ప్రాంతానికి చేపల వేటకి వెళ్ళిన తెలుగు బెస్త వారు తన్నులు తిని రావడం తెలుగు వారి దురదృష్టాన్ని తెలియజేస్తుంది.

నిజానికి ఒరిస్సా రాష్ట్రం వారు కూడా ఆంధ్ర కోస్తాలో చేపలు పట్టె కార్యక్రమం ఏటాసాగిస్తూ వుంటారు. ఒరిస్సాకి చెందిన మత్స్య వ్యాపారులు కొందరు దళారీలు, ఆగస్టు, సెప్టెంబరు నెలలలో విశాఖపట్నం వచ్చి ఫిషరీస్ హార్బర్‌లోని మరపడవలు అద్దెకు తీసుకొని ఒరిస్సా ప్రాంతానికి చేపల వేటకి వెళతారు. పడవలలో ఒరియా వారు వుంటారు కనుక స్థానికుల నుండి ప్రతిఘటన వుండదు. ఈ వేటలో లభించిన మత్స్య సంపద మర పడవలవారు. అద్దెకు తీసుకొన్నవారూ ఒక ఒప్పందం ప్రకారం పంచుకుంటారు. ఒరిస్సా మత్స్య కారుల కన్నా, ఆంధ్రమత్స్యకారులు ఎక్కువ ప్రావీణ్యం కలిగిన వారని వినికిడి. ఈ కారణం వల్లనే ఒరిస్సా మత్స్య వ్యాపారులు ఏటా విశాఖపట్నం వచ్చి తెలుగువారి మరపడవలు సహాయంతో ఎక్కువ మత్స్య సంపదని పొందుతున్నారు. "ఆంధ్రప్రదేశ్ మెకనైజుడు ఫిషింగ్ బోట్ ఆపరేటర్సు అసోసిఏషన్" అధ్యక్షుడు కెప్టన్ ఎన్. వెంకటేశ్వర్లు "ఆంధ్రపత్రిక" విశాఖ ప్రతినిధితో ఈవివాదం గురించి ప్రసంగిస్తూ సాగరజలాలకి సంబంధించి ప్రస్తుతంఅమలులో వున్న నిబంధనల ప్రకారం సముద్రజలాలు దేశంలోని అందరుప్రజలకీ చెందుతాయి కాని, అయా రాష్ట్రప్రజలకు చెందినవికావు. ఒరిస్సా మత్స్య వ్యాపారస్తులు ఏటా సుమారు 200 మరపడవలు విశాఖ ఫిషరీస్ హార్బర్ నుంచి అద్దెకు తీసుకొని ఆంధ్రా, ఒరిస్సా సముద్ర తీరంలో చేపల వేట సాగిస్తూవుంటారు. ఈ వ్యాపారం ఇలా సాగుతూవుండగా ఒరిస్సా తీరం వెళ్ళిన తెలుగు మత్స్యకారుల్ని కన్నడం, ఒరిస్సా ప్రాంతాలకి రావద్దని భయపెంచడం, తీవ్రంగా నిరసించవలసిన విషయం" అని అన్నారు.

కాప్టన్ వెంకటేశ్వర్లు ఇలాఅన్నారు "రాష్ట్ర ప్రయోజనాల్ని కాపాడడంలో ముఖ్యమంత్రి కల్పించుకోవలసి ఉంది. ఆంధ్రప్రాంతంలో ఒరిస్సాతో సహా అనేక రాష్ట్రాలవారు మన మత్స్య సంపద అనుభవిస్తూ మన మత్స్యకారులపై ఒరిస్సావారు దౌర్జన్యం జరపడం నిరశించవలసిన విషయం. రాష్ట్రప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి ఈ విషయములో తగిన చర్య తీసుకొనడంఎంతయినా అవసరం" అన్నారు విశాఖ ఫిషరీస్ హార్బర్ ఆంధ్రులదే. కాని దానిద్వారా ప్రయోజనం పొందుతున్నది మాత్రం ఆంధ్రులుకారు ఇతర రాష్ట్రాలవారే. ఇది దురదృష్టకరం.

—ఎస్. యమ్. గురుజాడ

వారంవారం విశాఖతీరం

గ్రామీణ ప్రజల ఇందన అవసరాలు

దేశ జనాభాలో అత్యధిక శాతం గ్రామాల్లో నివసిస్తున్నారు. వారు తమ ఇందన అవసరాలకు సాంప్రదాయక వనరులైన వంటచెరకు, వంటల ఉపఉత్పత్తులు మరియు పశువులపేడ మొదలగు వానిపై ఆధారపడేవారు. పట్టణ ప్రజల ఇందన అవసరాలు ఇబ్బడిముబ్బడిగా పెరగటంతో గ్రామ ప్రాంతాలనుండి సాంప్రదాయక వనరులు పట్టణాలు చేరుతున్నాయి. ఫలితంగా గ్రామ ప్రజలు తమ ఇందన అవసరాలకు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. దేశంలోని 100 మిలియన్ల గ్రామాలకు వంటచెరకు సరఫరా వంటి కనీస సౌకర్యం కలిగించడం చాలా క్లిష్టమైన సమస్య.

ఈ పరిస్థితులలో 'సామాజిక అడవుల పెంపకం' ఆశాజనకమైన కార్యక్రమంగా చెప్పవచ్చు. ఈ పథకం ఇప్పుడిప్పుడే ప్రజల ఆసక్తిని చూరగొంటున్నది. గ్రామప్రజలు చెట్లు పెంచవలసిన అవసరాన్ని, వాటి ఆర్థిక ప్రాముఖ్యతనుగుర్తించారు. ప్రభుత్వ అటవీ శాఖ ఈ కార్యక్రమాన్ని బహుళ ప్రచారంచేసి ఇంకా పెద్దఎత్తున నారుమొక్కల సరఫరా కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఈ మధ్య బెంగుళూరులో జరిగిన రెండు రోజుల సదస్సులో గ్రామీణ ప్రజల ఇందన అవసరాలు, వాటిని తీర్చడానికి చేపట్ట వలసిన కార్యక్రమాలను గూర్చి చర్చించబడినది. అడ్వైజరీ బోర్డ్ ఆన్ ఎనర్జీ చైర్మన్ శ్రీ కె. సి. పంత్ ఈ సదస్సు ప్రారంభిస్తూ దేశంలోని 100 మిలియన్ల గ్రామాల ప్రజల ఇందన అవసరాలు తీర్చడం క్లిష్టసమస్యగా ఉన్నట్లూ, వారి ఇందన అవసరాలు తీర్చడం కనీస సౌకర్య కార్యక్రమంగా చేపట్టవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. లేకపోయినట్లయితే "గ్రామీణ ప్రజల ఇందన సమస్య"భవిష్యత్తులో ఆర్థిక రంగంపై అనారోగ్య ప్రభావాన్ని కలిగిస్తుందని తెలిపారు.

ఈ పరిస్థితి నెదుర్కొనడానికి గల రెండు అవకాశాలను గూర్చి శ్రీ కె సి. పంత్ గారు తెలిపారు. శక్తిని మరింత సమర్థవంతంగా ఉపయోగించుకొనుట, రెండవది అందుబాటులో ఉన్న నిల్వల నుండి మరింత విలువను పొందడానికి పరిశోధనలు జరపడం. పరిశ్రమలు, రవాణా, గృహ మరియు పట్టణ ఇందన అవసరాలలో పొదుపు చేయడానికి అవకాశం ఉంది. అలాగే గ్రామ ప్రజల వంటకోసం ఉపయోగించే "కట్టెలపొయ్యి" వలన ఎంతో శక్తి వృధా అవుతున్నది. అట్టి పొయ్యిలలో వంటకు ఉపయోగపడే శక్తి 10శాతం మాత్రమే. అందువలన ఈ విధానాన్ని మరింత సమర్థవంతం చెయ్యవలసిన అవసరం ఉంది. మేలయిన విద్యుద్దీకరణ పద్ధతులు ఉపయోగించి కేవలం 1 శాతం విద్యుచ్ఛక్తి లేక కిరోసిన్ అదా చేసినా దేశానికి చెప్పుకోదగిన పరిమాణంలో ఇంధనం అదా అవుతుంది. అందువలన తక్కువశక్తి నుపయోగించే మేలయిన వంటపద్ధతులు, విద్యుద్దీకరణవిధానాలు కనుగొనవలసిన అవసరం ఎంతైనా ఉంది.

— సమ్మెట గోవర్ధన్.

వాస్తు నిపుణుడు శ్రీ నరసింహాచార్యులు

శ్రీ గాళ్ల నరసింహాచార్యులు కృష్ణా జిల్లాలో పుట్టినను పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా, పోతవరంలో శ్రీ సప్తగిరి జ్యోతిషాలయమును స్థాపించారు.

గాళ్ల నరసింహాచార్యులు సిద్ధాంతము, పాండిత్యము, పంచాంగ రచన, వాస్తు విజ్ఞానము, జాతకములు వ్రాయుటయందును, గృహ నిర్మాణము, బిల్లులు, సినిమా హాలులు, వర్క్ షాపులు, బోరింగు పాయింటులు, స్థల నిర్దేశములు చేసిఉత్తమ పద్ధతులలో ప్లానులు వేసి కృష్ణా, గుంటూరు, నిజామాబాదు, హైదరాబాదు మొదలైన కీలక ప్రాంతములందును పేరుసాధించారు.

వీరు స్థల పరీక్ష చేయగానే స్థలంలో గల దోషము, శల్య దోషములు, సమస్యా దోషములు, అక్కడక్కడే త్రవ్వించి తీయించెడివారు. గృహ జాతక రచనలో వీరు అందె వేసిన వారు.

వీరు నక్షత్ర శాస్త్రము శ్రీశైలంలోను, అలహాబాదులోను, బెనారసులో శాస్త్ర అధ్యయనము, పూరీ జగన్నాథము, సాక్షి గోపాలము, భువనేశ్వర్ వంటి తావుల్లో జరిపి గౌరవింపబడిరి. "లహరి" "నారాయణ" సాహిత్యములందు అభిలాష జాస్తిరి.

శ్రీమతి ఇందిరాగాంధి "ఎమర్జన్సీ" పెట్టిన తర్వాత వీరు వెలుగులోనికి వచ్చిరి. ఎమర్జన్సీ తర్వాత ఎలక్షన్సులో "అమ్మ" గెలవదని వీరు వ్రాసిరి. తర్వాత "చిక్కమగళూరు" ఎలక్షనులో గెలిచినా ప్రయోజనం యుండదు అని ప్రకటించిరి. శ్రీమతిగాంధి భవిష్యత్తు చెబుతూ ఆమె శని శేషం పోయిందని రాశ— గోదావరి చక్రములో ప్రకటిస్తూ ఆమె ప్రధాన మంత్రి అవుతుంది అని దంకా కొట్టి ప్రకటనలు— వాదోపవాదనలు జరిపారు.

వీరు అనేకులు రాష్ట్ర నాయకులకి జాతకాలు వ్రాసి యిచ్చిరి. వీరికి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎం. ఏ. డిగ్రీకలదు.

[-పొయ్యలగూడెం రం.]

రాజకీయ దృష్టితోనే మండలాల ఏర్పాటు

విజయవాడ, జనవరి 6: గ్రామస్థాయి నుంచి పార్టీని పెంచుకోవాలనే దృష్టితోనే మండలాలు ఏర్పాటు జరుగుతున్నదని శ్రీ రోశయ్య ఇక్కడ పత్రికలవారివద్ద వ్యాఖ్యానించారు.

అంజయ్య ప్రభుత్వ హయాంలో పంచాయితీరాజ సంస్థలకు రాజకీయ ప్రమేయం లేకుండా ఎన్నికలు జరిగాయని, ఇప్పుడు ఆ వ్యవస్థను దెబ్బతీయడం తెలుగుదేశం యింతృత్వ వైఖరిని ప్రస్ఫుటిస్తున్నదని, ఈ చర్య చట్ట వ్యతిరేకమని ఆయనన్నారు. ఎన్. జి. వోలు సమ్మె చేసినప్పుడు ప్రజల ముందు వారి కోర్కెలను పెడతానన్న ముఖ్యమంత్రి ఇప్పుడు మండలాల ఏర్పాటును గూర్చి ఏ ప్రజలను అడిగి చేస్తున్నారని, ఆయన ప్రశ్నించారు. కనీసం శాసనసభను సమావేశపరచి ప్రస్తావించకుండా ఆర్డినెన్సులతో గడపాలని చూస్తున్నారని, ఇప్పటికే 30 ఆర్డినెన్సులు వచ్చాయని, మరో 30 ఆర్డినెన్సులు సిద్ధంగా వున్నాయని ఆయన అన్నారు.

రాయలసీమ సమస్యలను ప్రస్తావిస్తూ, తెలుగుదేశం ప్రభుత్వం కొన్నాళ్ల పాటు సాగాలనే ఉద్దేశ్యంతో మాజీ రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి కొన్ని సూచనలు చేయగా వాటిని ఖాతరు చేయకుండా రాయలసీమకు ఆయనేం చేశారని ప్రశ్నించడం నాగరిక విధానం అనిపించుకోదు అని శ్రీ రోశయ్య వ్యాఖ్యానించారు. లోపాలను సవరించుకోవాలనే ఉద్దేశ్యంతోనే విమర్శలు చేస్తున్నారు గానీ,అసలు విమర్శే చేయకూడదని ప్రభుత్వంలో వున్నవారు అనడం అత్మవంచన కాగలదని ఆయన పేర్కొనారు.

'బొప్పన'కి కళాలయ నగదు బహుమతి

విజయవాడ, జనవరి 6 : 1983వ సంవత్సరంలో ఉత్తమ నాటక రచయితగా శ్రీ బొప్పన వెంకటేశ్వరరావుకు రూ. 1116లు నగదు బహుమతి, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రము ఇవ్వటానికి కళాలయ అనే సంస్థ వారు నిర్ణయించినారు. ఇతను వ్రాసిన చాణుక్య శపథం నాటకానికి సైయువ సాహితి సంస్థ ఈ బహుమతి అందించాలని నిర్ణయించు కున్నట్లు సంస్థల అధ్యక్షుడు కలిగినీడి దుర్గారాజా ప్రకటించారు.

సినిమా టిక్కెట్లరేట్లు పెంచడం సమంజసం

విజయవాడ, జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం సినిమా టిక్కెట్ల రేట్లను పెంచడం సమంజస మని స్వాతంత్ర్య యోధుడుశ్రీ మల్లెల శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

ఖర్చులు పెరిగాయని, ప్రదర్శకులు నష్టపడుతున్నారని, అన్ని ధరలు పెరిగాయని, పైగా సినిమాలు చూసేవారు రేట్లుపెరిగాయని బాధపడటం లేదని, సినిమా విత్యావసరమైన వాటిల్లో ఒకటైనదని ఆయన వివరించారు.



పోటి ఎడ్లకు వెరయిటీ తాళ్లు వేయడంలో ఖ్యాతి పొందిన, తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం నాన్నయ్యుడు ఎడ్ల పరుగు విజేత, రచయిత బోజ్జా సత్యనారాయణకు, కృష్ణా జిల్లా, గుడివాడ తాలూకా, తమిరిశ నివాసి ఎడ్లపరుగు పోటీజేత శ్రీ కొర్లి గంగాధరరావు పెద్దకుమారుడు పోట్లగిత్త ముద్ర ఉంగరాన్ని బహుకరిస్తున్న చిత్రం.

అరటి పూచతో తయారుచేసిన అయ్యప్ప ఆలయం (బాపట్ల)

బాపట్లలో అయ్యప్ప మండల పూజాకార్యక్రమం

బాపట్ల, జనవరి 6 : స్థానిక అయ్యప్ప సేవాసమితి మండల పూజ ఉత్సవం వైభవోపేతంగా జరిగింది. సోమేశ్వరాలయంలో అరటి పట్టలతో వినాయక, సుబ్రహ్మణ్య, శ్రీ అయ్యప్ప ఆలయాలు కనుల విందుగా కళాత్మకంగా నిర్మించబడ్డాయి. యాభయి అడుగుల ఎత్తున విద్యుద్దీపాలతో అయ్యప్ప విగ్రహం రూపొందించబడింది. వందమంది బాలికలు హారతులతో వెంటరాగా విద్యుద్దీపాలు అలంకరించిన రథం శోభాయమానంగా వూరేగింది. కేరళ వాయిద్యాలు మ్రోగించబడ్డవి. ఈసారి శబరిమల యాత్రకు వందమంది పైగా అయ్యప్పలు సిద్ధమయ్యారు.

పేదల గృహనిర్మాణ పథకం పూర్తయ్యేనా!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 6 : నగరపాలక సంస్థ నగర సామాజిక అభివృద్ధి పథకం క్రింద చేపట్టబడిన పేదల గృహ నిర్మాణం నత్తనడకగా సాగుతోంది.

83—84 లో 5 వేల గృహాలు కట్టాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇంతవరకు 300 మాత్రం పూర్తి కాగా, మరో 800 వివిధ దశల్లో వున్నాయి.

ప్రభుత్వం వెయ్య రూపాయల చొప్పున సబ్సిడీ ఇస్తానని ప్రకటించి వుండగా,ఇప్పటికి 300 గృహాలు పూర్తి అయినా, సబ్సిడీ విడుదల చేయలేదు.

యూనిసెఫ్ బృందంవారు కోటిన్నరరూపాయలు సహాయం చేస్తానని వాగ్దానం చేసారు కాని అది రాలేదు.

ఒక్కొక్క ఇంటికి రు. 10 వేలు ఖర్చు కాగలదని అంచనావేయబడిన ఈ గృహ నిర్మాణ పథకానికి ఇంటి యజమాని రు. 2వేలు భరించాలి. రు. 8 వేలు బ్యాంకులు రుణంగా ఇస్తున్నాయి. సబ్సిడీ విడుదలయితే బ్యాంకుకు రుణం క్రింద జమ అవుతుంది.

ఈ ప్రాజెక్టు కోసం నగరపాలక సంస్థ విశాఖపట్నం నుంచి ఒక అధికారిని డెప్యూటేషన్‌పై తీసుకొన్నది. గత నవంబరులో 10 మంది స్వచ్ఛంద సాంఘిక కార్యకర్తలను వెలకు రు. 100ం నామమాత్రపు పరిహారంపై తీసుకొన్నారు. ఈ ప్రాజెక్టు విభాగానికి తగినంత మంది సిబ్బంది కానీ, వాహనాలు కానీ లేవు. ఆ అధికారిగా వచ్చిన వారి తొలి విధ్యుక్త కాలం కూడా తీరిపోనున్నట్లు తెలియవచ్చింది.

ఇండియన్ బ్యాంకు 500 ఇండ్లకు, స్టేట్ బ్యాంకు 1500 ఇండ్లకు, ఆంధ్ర బ్యాంకు 500 ఇండ్లకు రుణాలిస్తామని ప్రకటించి వున్నాయి. ప్రాజెక్టు క్రింద 2500 దరఖాస్తులు ప్రభుత్వం ఆమోదానికి పంపి వున్నది.

గృహ నిర్మాణంతో పాటు 35 మహిళా మండలులు, 10 బాల్వాడీలు, 100 అంగన్‌వాడీలు, స్వయం ఉపాధి యూనిట్లు, రీడింగ్ రూమ్‌లు, లైబ్రరీలు, యూత్ క్లబ్‌లు, క్రీడా విభాగాలు ఏర్పాటు చేయాలని కూడా ప్రాజెక్టు ఆశించింది.

హైదరాబాదులో 240 మంది, విశాఖలో 80 మంది ఈ ప్రాజెక్టు క్రింద పని చేస్తుండగా, ఇక్కడ మాత్రం తగిన సిబ్బంది లేక పోవడం ఆశ్చర్యకరంగా కన్పిస్తుంది. నగర పాలక సంస్థ, ప్రభుత్వము ఈ ప్రాజెక్టును విస్తరింప వేసే సకాలంలో పనులు శీఘ్రంగా అయ్యేట్లు చర్యలు తీసుకోవలసి వుంది.

రాజధాని ముచ్చట్లు

జనవరి ఒకటి ఉదయం ఆకాశవాణిప్రాంతీయ వార్తలు పూర్తికానున్నాయి. మా ఇంటివాకిలి 'గంట టంగ్ టంగ్' అంది. తలుపు తీశాను. నాచిన్ననాటి స్నేహితుని కొడుకు రెండు అట్టపెట్టెలు చేతపుచ్చుకుని నిలబడి వున్నాడు. నేను కనిపించటంతోటే 'నమస్కారం అంకుల్' అన్నాడు. 'నువ్వుటాయ్, రా, కూచో' అని సోపా చూపాను. మన సంవత్సరాది నాటి వలె తలంటిపోసుకుని, కొత్త బూట్లు, కొత్త సూటు వేసుకు వచ్చాడు. విలవిల మెరిసిపోతున్నాడు. అట్లాగే చూస్తూ వుండి పోయాను. అతను పెట్టెలను టీపాయ్ మీద పెట్టి ఒకటి తెరచి, ఎర్రమందారంరంగులో వున్న గులాబిపూలు తీశాడు. ఆంటీని పిలవండి, ఈపూవులు, మిటాయిలు మీ ఇద్దరికీ ఇచ్చి ఆశీర్వచనాలు పొందడానికి వచ్చాను' అన్నాడు.అంతలో ఆవిడ రానే వచ్చింది. అతడు 'విష్‌యూ ఆల్ ఎ హాపీ అండ్ ప్రాస్పెరస్ న్యూఇయర్! అంటూ పూవులూ, మిటాయిల పెట్టె ఆమె చేతికిచ్చాడు. నాకో పూవూ ఇచ్చాడు. 'బాగుంది, విజయీభవ' అన్నాను. కుశల ప్రశ్నల మీమ్మట 'ఈపూట ఇక్కడ మాతో వుండరాదటోయ్!' అంది మాఆవిడ. అతను నవ్వుతూనే 'సారీ ఆంటీ నేను ఇంకా చాలా మంది పెద్దల వద్దకూ, ఫ్రెండ్స్ ఇండ్లకూ వెళ్లాలి. మరో సారి ఎప్పుడయినా వచ్చి భోజనం చేస్తాను. వస్తాను. అంకుల్' అంటూ నిష్క్రమించాడు.

తర్వాత బజారుకు వెడుతుంటే దారిలో చాలా ఇళ్లముందు 'హాపీ న్యూ ఇయర్' అని ఇంగ్లీషు అక్షరాలతో వేసిన ముగ్గులు కనిపించాయి. ఎరిక గల వారెవరు కనిపించినా అదేమాట! భోజనాలు చేసే వేళకు ఇరుగుపొరుగు వారి నుంచి వచ్చిన పాయసం, కేకులు, వడలు, పళ్లు చూస్తే, అరె మనం ఏమీ అనుకోలేదు. చేసుకోలేదే అని పస్తాయించ వలసి వచ్చింది.

నిజమే నిత్యకృత్యంలో ప్రతిదానికీ ఈహూణశక కాలమానాన్నే వాడుకునే మనం ఈ రోజును సంవత్సరాదిగా పాటించితే తప్పేమిటి? ఇంకో పాద శతాబ్దిలోనో, అర్ధ శతాబ్దిలోనో అదే పరిపాటి అవుతుందేమో?

* * *

ద్వారం వెంకటస్వామి నాయుడుగారు ఫిడేలు వాయించటంతో ప్రావీణ్యం సంపాయించి, ఫిడేలు వాయిడుగారుగా ప్రసిద్ధి పొందారు. వారి కాలంలో వాయులీనం, వయొలిన్ అనే మాటలు ఎక్కువ వాడకంలోకి రాలేదు. కచేరీలకు వారి కథలకు ఫిడేలు ఫలనా వారనే కరపత్రాలు వగయిరాలలో ప్రకటించేవారు. ఇప్పుడు వయొలిన్, వైలిన్ అనే మాటలు ఎక్కువ వాడకంలో వున్నాయి. గతవారం జరిగిన స్థానిక శ్రీ త్యాగరాయ గానసభ వారి వార్షిక సంగీతోత్సవాలలో నాయుడు గారి కుటుంబానికి చెందిన అయిదుగురు 'అయిదు ఫిడేల్స్' కచేరీ చేసినప్పుడు ఈమాటలకు సంబంధించిన తర్కన భర్జన ఒకముచ్చట అయింది. వాగ్గేయ లోకరు 'వయొలిన్' అనేది 'వైలెన్స్'కు సన్నిహితంగావుంది కనక 'ఫిడేల్' అంటేనే బాగుంటుందని ఆ ముచ్చటను ముగించారు!

ఇంతకీ ఆరోజున ఫిడేలు నాయుడు గారి సంతానం సత్యనారాయణ, మంగతాయారు ద్వారం నరసింగరావుగారి సంతానం దుర్గా ప్రసాదరావు, సత్యనారాయణరావు, మనోరమ తమ అయిదు ఫిడేల్లతో ప్రేక్షకులను ఆనందాబ్ధిలోలలాడించారంటే అతిశయోక్తి కాదు. ఆ అయిదుగురు కలిసి వాయించినపుడు 'ఉదధి మథనం' వలెనూ, విడి విడిగా వాయించినపుడు 'దధి మథనం' ఎలెనూ వినిపించి, మురిపించి, మైమరపించింది. నాయుడుగారూ, నరసింగరావు గారూ వారిని వన్నవారి మనోనేత్రాలముందు సాక్షాత్కరించిన నందర్భాలూ వున్నాయి. ఇటువంటి వరస సంగీత కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు త్యా. గా. వభ వారిని ఎంత మెచ్చుకున్నా చాలదు.

ఈ ఉత్సవాలలో మరొక ప్రశంసార్హమయిన, చిరస్మరణీయమైన కార్యక్రమం పండిత హరిప్రసాద్ చౌరాసియా (హిందూస్తానీ) వేణుగానం. ఉస్తాద్ అల్లా రఖా జ్యేష్ఠ పుత్రుడు జాకీర్ హుస్సేన్ తబలా వాద్యం ఆ వేణుగాన కచేరీకి ఎంతో పుష్టి నిచ్చింది. ప్రేక్షకులకు తుష్టి నిచ్చింది. జాకీర్ తండ్రిని మించిన తనయుడు కాగలడని విజ్ఞుల పెద్దల ఆశీర్వచనం.

ఈ ఉత్సవాల ముగింపు, సత్కార కార్యక్రమం రాజ్యపాల్ రామలాల్ సమక్షంలో జరిగింది. త్యా. గా. సభ వారికి చెప్పదన్నుగా వుండి సత్కారం అందుకున్న జి. (మిటాయి) పుల్లారెడ్డిగారు ఆ 'విండు పేరోలగం'లో రాజ్యపాల్ ప్రభుతులకు తమ మిటాయి బంగీలను బహూకరించటం మరవు రాని మరో ముచ్చట!

— ఎం. ఎస్. శర్మ.

UPSC

Advt. No. 1

Applications on prescribed form are invited by 6th February, 1984 (20th February, 1984 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North-Eastern region, Ladakh division of J&K State, Sikkim, Lahaul & Spiti Distts. of Himachal Pradesh). Pay scale and upper age limits immediately follow the name of the post.

AGRICULTURE MINISTRY

1. One Dy Dir (Monitoring), D'te of Pulses Dev, Lucknow. *(Resvd for ST).* Rs. 1100-1600. 45 yrs. EQ: (i) Deg in Agri followed by a post-grad deg in any field of Agril Scs or eqv. (ii) 7 yrs exp in a supervisory capacity in monitoring and evaluation work on commercial/food crops pref on pulses.

2. One Asstt Virologist, D'te of Plant Protection, Quarantine & Storage, Faridabad. Rs. 650-1200. 30 yrs. EQ: (i) Master's deg in Sc or Associateship of Indian Agril Res Instt with specialisation in Plant Pathology or Plant Virology or eqv. (ii) 2 yrs exp in res in viral or mycoplasma like diseases incl methods of control.

DEFENCE MINISTRY

3. One Scientist 'B' (Botany), Def Res & Dev Orgn. *(Resvd for SC failing unresvd).* Rs. 700-1300. 28 yrs. EQ: 2nd Cl Master's deg in Botany or eqv.

4. One Scientist 'B' (Civil Engg), DR & DO. *(Resvd for SC failing unresvd).* Rs. 700-1300. 28 yrs. EQ: 2nd Cl Bachelor's deg in Civil Engg or eqv.

5. Six Scientists 'B' (Chemical Engg), DR & DO. *(Four posts resvd for SC & Two resvd for ST failing unresvd).* Rs. 700-1300. 28 yrs. EQ: 2nd Cl Bachelor's deg in Chemical Engg or eqv.

6. Three Scientists 'B' (Mech Engg), DR & DO. *(Two posts resvd for SC & One resvd for ST failing unresvd).* Rs. 700-1300. 28 yrs. EQ: 2nd Cl Bachelor's deg in Mech Engg or eqv.

7. Seven Sr Scientific Offcrs Gr II, D'te of Tech Dev & Production (Air). *(Three posts exclusively resvd for SC & Two exclusively resvd for ST, One post resvd for ST failing SC). [Note: The seven posts belong to two different categories having different essential qualifications and duties i.e. Category A and B. The candidates should send in separate application forms with separate fees for each category of posts for which they wish to be considered. The category of posts applied for should be clearly mentioned on the first page of the application form].* Rs. 700-1300. 30 yrs. EQ: *Category A (for 5 posts):* (i) 2nd Cl deg in Aeronautical/Mech Engg or eqv. (ii) 2 yrs pract exp in dev/production/quality assurance/inspection of aeronautical equipment or precision mech equipment. *Category B (for 2 posts):* (i) 2nd Cl deg in Aeronautical/Mech Engg or eqv. (ii) 2 yrs pract exp in dev/production/quality assurance/inspection of electro-mechanical components associated with aviation of airfield lighting equipment.

8. Five Scientists 'B' (Electronics), DR & DO. *(Three posts resvd for SC & Two posts resvd for ST failing unresvd).* Rs. 700-1300. 28 yrs. EQ: 2nd Cl Bachelor's deg in Electronics Engg or eqv.

EDUCATION & CULTURE MINISTRY

9. One Reader-cum-Res Offcr (Material Production/Language Lab), Central Instt of Indian Languages. *(Resvd for ST failing unresvd).* Rs. 1100-1900. 40 yrs. EQ: (i) Master's deg in Linguistics/Comparative Philology of Indian Language or eqv. (ii) Doctorate deg in Linguistics or published res work of a high standard in linguistics or in allied fields. (iii) 5 yrs exp in language teaching or res in applied linguistics incl material production. (iv) Exp in preparation of audio-visual material for language teaching and language lab.

FOOD & CIVIL SUPPLIES MINISTRY

10. Two Sr Tech Offcrs (Engg)/ Asstt Prof of Sugar Engg, National Sugar Instt, Kanpur. *(One post resvd for SC failing for ST failing both unresvd).* Rs. 1100-1600. 45 yrs. EQ: (i) Deg in Mech or Elect Engg or eqv. (ii) 5 yrs pract exp of mech or elect engg work in a respons capacity, involving designing, erecting and operating up-to-date sugar manufacturing plant.

11. One Superintendent. Rs. 550-900. 30 yrs. EQ: (i) Deg of a recogn Univ or eqv. (ii) 5 yrs exp of admn, account and estt work in a Govt office or public body or a commercial orgn of repute.

HEALTH & F. W. MINISTRY

12. One Lecturer in Pharmacology (Non-Medical), Jawaharlal Instt of Post-grad Medical Education & Res, Pondicherry.

సినిమా రేట్ల పెంపుపై విద్యార్థుల ప్రదర్శన

హైదరాబాదు, జనవరి 6:

నేషనల్ స్టూడెంట్సు యూనియన్ వారు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. ఆర్. ఇంటి ముందు శుక్రవారం ఉదయం ప్రదర్శన జరిపారు.

సినిమా టిక్కెట్ల రేట్లు హోటళ్ళలో తినుబండారాలరేట్లు తగ్గించాలని, అన్ని రకాల స్కూల్ ఫీజులకు సంబంధించిన గ్రాంట్లను తక్షణమే విడుదల చేయాలని, దుర్భిక్ష ప్రాంతాలలోని విద్యార్థుల నుంచి వసూలుచేసిన ఫీజులను వాపస్ చేయాలని వారు కోరుతున్నారని రాష్ట్ర ఎన్.ఎస్.యు. ఐ. విభాగం అధ్యక్షుడు శ్రీ పి. సుధాకర రెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు.

శ్రీ సుధాకరరెడ్డి నాయకత్వంలో ఎన్.ఎస్.యు ఐ. ప్రతినిధి వర్గం ఒకటి ముఖ్యమంత్రిని కలిసి ఈ మేరకు ఒక విజ్ఞాపనను సమర్పించారు. వారు చెప్పినదంతా శాంతిగా విని సినిమా టిక్కెట్ల ధరల పెంపును పునఃపరిశీలిస్తామని హామీ ఇచ్చారు. హోటళ్ళ యజమానులను సమావేశపరిచి తినుబండారాల ధరలు తగ్గించే విషయం త్వరలో చర్చిస్తామని వారికి చెప్పారు. స్కూల్‌ఫీస్పుల గ్రాంట్లు విడుదలకు ఉత్తరువులు జారీ అయినా యని, దుర్భిక్ష ప్రాంతాలలో విద్యార్థులు చెల్లించిన ఫీజుల వాపస్ గురించి పరిశీలించగలమని కూడా ఆయన అన్నారు.

తమ కోర్కెలను వీలయినంత త్వరలో పరిష్కరించమని శ్రీ మనోజ్ ఎర్షాద్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఏడాది రోజులలో తమ కోర్కెలు పరిష్కారం కాకపోతే ఆందోళనకు దిగాల్సి వస్తుందని ఎన్, ఎస్. యు. ఐ. తెలియచేసింది.

శ్రీ ఠాకూర్ రవీంద్రసింగ్, శ్రీ ఎస్. సోమి రెడ్డి, శ్రీ రాకేష్ జైస్వాల్, శ్రీ సత్యసాయి (తూర్పు గోదావరి). శ్రీ రవి (సూర్యాపేట) శ్రీ రాజనారాయణ (నగర ఎన్. ఎస్. యు. ఐ) నాయకులు ముఖ్యమంత్రిని కలసిన వారిలో ఉన్నారు.

బడిపిల్లల అన్నంలో పురుగులు

నిర్మల్, జనవరి 6:

నిర్మల్‌లోగల వెనుకబడిన తరగతి బాలుర హాస్టల్‌లో జబ్బవల కొన్ని రోజుల నుండి పుడుగులతో కూడిన అన్నం పెడుతున్నారనీ, అని రోజూ రోజుకు పెరిగి చివరకు పురుగుల భోజనమయిందనీ విద్యార్థులు స్థానిక ఆర్. డి. వో. శ్రీ ఎ. రంగారావుకు కాగితాలలో కట్టి తీసుకు వచ్చి చూపించారు.

ఈ హాస్టల్ విద్యార్థులు ఆలోచన చేయగానే ఆర్. డి. ఒ., సాంఘిక సంక్షేమ ఉపాధికారి వెళ్ళి హాస్టల్‌ను తనిఖీ చేశారు. కాని వార్డెన్ లేరు. వార్డెన్ ఎక్కడకు పోయింది తమకు తెలియదని ఎ.ఎస్.డబ్ల్యు తెల్పారు. వీరు నెలలో 15 రోజులు హాస్టల్‌లో ఉంటే మహా ఎక్కువని విద్యార్థులు తెల్పారు.

హాస్టల్ తీరు తెన్నులు చూస్తే విద్యార్థులను ఎలా మనకాకొట్టి వార్డెన్ జేబులు నింపుకుంటున్నాడో అర్థం అవుతుంది. ఈ సంవత్సరం అందరినీ విహారయాత్రకు తీసుకుపోతానని చెప్పి ఇంతవరకు మాంసం కాని, స్వీట్ కాని విద్యార్థులకు పెట్టనుకూలేదట. ఇక వారికి వచ్చే ప్రతినెల డబ్బులు కూడ ఇవ్వటం లేదు. ఎందుకంటే మీకు మంచి ప్రదేశాలు చూపిస్తానని చెప్పగా విద్యార్థులు ఊరుకున్నారట. తుదకు 70మంది విద్యార్థులనే తీసుకు వెళ్తానని, మీదు చిన్నవారని, అలకికి ఆగలేరని, మిమ్మల్ని హైదరాబాద్ వరకు తీసుకుపోతానని సర్దిచెప్పాడట. ఈ హాస్టల్‌లో మొత్తం 175 మంది విద్యార్థులున్నారు, పాత్రపుత్రకాలు రూమ్‌లో పెట్టుకొని మాకు ఇవ్వటం లేదని విద్యార్థులు ఆరోపించారు. మాకు పెట్టెలు, పల్లెములు, బకెట్లు, కూడుకడుపై పోయినవనీ, ఉన్న ఒక బోరింగ్‌లో కూడా పుడుగులు వస్తాయనీ, కనీసం స్నానము చేద్దామన్నా సరిపోదని అందుకు మున్సిపల్ కార్యాలయానికి గాని, గాంధీ పార్కుకు గాని స్నానానికి పోవలసి వస్తున్నదని విద్యార్థులు తెల్పారు, ఈ హాస్టల్‌వార్డెన్ ఇక్కడ గత 9నెలల నుండి ఉంటున్నారట.

ఇక బాలికల హాస్టల్‌కు కూడ ఇతనే ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నాడు. అక్కడ కూడ విద్యార్థినులకు ప్రతినెల వచ్చే డబ్బు ఇవ్వటం లేదన్నారు. మాకు బాయంట్ అంకుండి వార్డెన్ రానడటం లేదని పాత్ర పుత్రకాలు పూర్తిగా ఇవ్వ లేదని అన్నారు.

ఎర్షద్‌తో చర్చలకు ప్రతిపక్షాల నాయకుల తిరస్కృతి

ఢాకా జనవరి 6:

బాంగ్లాదేశ్ రాజకీయ భవిష్యత్‌పై చర్చలకు రావలసిందిగా సైనిక పాలకుడు లెఫ్టినెంట్ జనరల్ ఎర్షద్ పంపిన ఆహ్వానాలను 100 మంది పైగా ప్రతిపక్ష నాయకులు తిరస్కరించారు.

ప్రజాస్వామ్యం కోసం మేము అవలంబించిన వైఖరిని అస్థిరం చేసేందుకు ఉద్దేశించినవే ఈ ఆహ్వానాలని ప్రతిపక్షాల ప్రతినిధి అన్నారు.

రాజకీయ కార్యకలాపాలపై విధించిన నిషేధాన్ని జనరల్ ఎర్షద్ ఎత్తివేసి, యితర తమ కోర్కెలన్నీ ఆమోదించే వరకు ప్రతిపక్ష నాయకులు చర్చలలో పాల్గొనరని అయన చెప్పారు.

వాజ్‌పాయ్‌కి అస్వస్థత

ఇందోర్, జనవరి 6:

భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ అటల్‌బిహారీ వాజపాయ్ అస్వస్థతకు గురైనారు.

సర్క్యూట్ హౌస్‌లో ఆయనను పరీక్షించిన డాక్టర్ విశ్రాంతి తీసుకోవలసిందిగా ఆయనకు సలహా ఇచ్చారు. ఆయన బాగా అలసిపోయి ఉన్నారని, ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన ఆలస్యంగా భోజనం చేశారని, తర్వాత కాస్సేపటికి వాంతి చేసుకున్నారని పార్టీవర్గాల ద్వారా తెలిసింది. పార్టీ జాతీయ కార్యవర్గం జాతీయ మండలి సమావేశాలలో పాల్గొనేందుకు ఆయన ఇక్కడకు వచ్చారు.

ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్న ప్రదాని విధానాలు

ఇందోర్, జనవరి 6:

భారతదేశ సమైక్యతను, సమగ్రతను దెబ్బతీసేందుకు విదేశాలు కుట్ర చేస్తున్నాయంటూ దేశ భద్రత గురించి ప్రజలలో భయాందోళనలు కల్పిస్తూ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వైతికంగా చాలా నష్టం కలిగిస్తున్నారని వి. జె. పి. అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారీవాజపాయి ఆరోపించారు.

ఇక్కడ ప్రారంభమైన పార్టీ జాతీయ మండలి మూడు రోజుల సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ ఎదోన.క్షోభం రాజోతోందన్న భయాన్ని సృష్టించి తాము తప్పుమరెవరూ పారిని రక్షించలేరనే భావాన్ని ప్రజలలో కలిగించి దీనిని స్వప్రయోజనాలకు వాడు కోడమే అమె ఉద్దేశమని అంతా గుర్తించాలని శ్రీ వాజపాయి అన్నారు.

అసలు దేశసమైక్యతకు ప్రధాని చేతలు, విధానాలే ప్రమాదాన్ని తెచ్చి పెడుతున్నాయని, విదేశాలసంగం అంటూ ఏదేలేదని అయన అన్నారు. అసలు ఈ ప్రభుత్వం ఏమిచేస్తోంది, అసేది ఎవరికీ అర్థం కాదు, తర్కానికి అందదు అసలు దారికి దూరం తయం పట్టుకుంది పరిపాలించాలనే పట్టుదలగాని, సామర్థ్యంగాని లేకుండా పోయాయి అని అయన ఘాటుగా విమర్శించారు.

శ్రీమతి గాంధీ ప్రభుత్వం కుంభకోణాలు, సంక్షోభాలకు నిలయం అయిపోయిందని,, అవన్నీ ఒక దాని వెంట ఒకటి బయటపడుతున్నాయని శ్రీ వాజపాయి అన్నారు.

ఇది చుక్కాని లేని ప్రభుత్వమని, దేశ ఆర్థికపరిస్థితి నిరాశజనకంగా ఉంది. సముద్రం మీద గాలికి వదిలేసిన నౌకలా ప్రభుత్వ పరిస్థితి తయారయ్యింది. భారత రిపబ్లిక్ చరిత్రలో ప్రభుత్వంలో ఇప్పుడు జరిగినన్ని కుంభ కోణాలు మున్నెన్నడూ జరగలేదు. ప్రభుత్వం పట్ల గౌరవం సన్నగిల్లింది అని శ్రీ వాజపాయి అన్నారు.

గొడ్డుమాంసం కుంభకోణం, కర్నాటక చేపుల కుంభకోణం, ధీరేంద్రబ్రహ్మచారి తుపాకుల కుంభకోణం లాంటివన్నీ ఈ ప్రభుత్వ లక్షణాన్ని వెల్లడిస్తున్నాయని దేశంలో తీవ్రవాదుల అగడాలు, అస్తవ్యస్త పరిపాలన నానాటికి పెరుగుతున్నాయని దీనిని బట్టి దేశం పరిస్థితి ఎలావుందో తెలుసుకోవచ్చునని ఆయన అన్నారు.

అస్సాం సంక్షోభం ఆ ప్రాంతమంతా విస్తరించి సరిహద్దులు దాటడంతో బంగ్లాదేశంతో భారత సంబంధాలు చిక్కుల్లో పడుతున్నాయి. ప్రభుత్వం నిస్సహాయంగా ఉండిపోయింది. పంజాబ్ సంక్షోభం ఈ విపయాన్ని మరుగు పడస్తోంది అన్నారాయన.

కాంగ్రెస్ (ఐ) దుష్పరిపాలనను ఎలాఎదుర్కోవాలస్తున్నారని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించాడు. ఈ సారి ఎన్నికల అనంతరం కేంద్రంలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేయడం తప్ప మార్గాంతరం లేదన్నారు.

దక్షిణాదిన బెంగాల ఈశాన్యరాష్ట్రాలు పంజాబు, కాశ్మీర్ రాష్ట్రాలలోను కాంగ్రెస్ (ఐ) బలహీనమైంది. ఇక మిగతా ప్రాంతంలోనే దానితో పోరాటం. జాతీయ ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకమై దాన్ని ఎదుర్కోగలదనే విశ్వసిస్తున్నాను అన్నారాయన. ఎన్.డి.ఎ. జాతీయ ప్రజాస్వామ్య శక్తులు బలపడాలని కోరుకోందన్నారు.

కేంద్రం-రాష్ట్రాల సంబంధాలు గురించి ప్రస్తావించి తమ పార్టీ రాష్ట్రాల సాయంతో బలమైన కేంద్రం ఉండాలం అంటోందన్నారు.

పంజాబ్ పోలీస్ డైరెక్టర్‌పై హత్యాప్రయత్నం

చండీగఢ్, జనవరి 6:

పంజాబ్ పోలీస్ భూమిభాగం డైరెక్టర్ శ్రీ డి. ఎస్. మంగత్ ఇంటిలో ప్రవేశించి ఆయనను చంపడానికి శుక్రవారం తెల్లవారుజామున ముగ్గురు సిక్కు యువకులు విఫల ప్రయత్నం చేశారు. వారెవరో గుర్తించ బడలేదు. వీళ్ళల్లో వాడు పారిపోయాడు

ఈ ప్రయత్నం జరిగినప్పుడు శ్రీ మంగత్ ఇందోలేదు. ఆయన కుమారుడు మరుగుదొడ్డిలోకి వెళ్ళి లైట్ వేసినప్పుడు ఆ యువకులు కాల్పులు జరపగా అక్కడ ఉన్న కావలివాడు ఎదురుకాల్పులు జరిపారని అధికార వర్గాలవారు తెలియచేశారు.

శ్రీ మంగత్ ఇదివరలో పాటియాలా రేంజ్ డి. ఐ. జి. గా పనిచేశారు. 1982 లో సంత్ భింద్రన్‌వాలాకు ప్రమేయంగల చండోకలాల్‌లో జరిగిన ఒకానొక సంఘటనతో ఆయనకు సంబంధముంది. ఆ కారణంగా తీవ్రవాదులు చంపదలచిన వారిజాబితాలో ఆయన పేరుకూడా చేరింది. చండోకలాన్ హర్యానాలోని హిస్సార్ జిల్లాలో ఉంది.

చండీగఢ్ పోలీసులు ఈసందర్భంగా కేసునమోదుచేశారు. సీనియర్ పోలీస్ అధికారులు ఆయన ఇంటికి వెళ్ళి ఆ ప్రాంతం అంతా పరిశీలించి వచ్చారు. దర్యాప్తు జరుగుతోంది.

తెలుగుగంగ ద్వారా రాయలసీమ సాగు; మద్రాసుకు మరో మార్గాన మంచినీరు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 6:

తెలుగుగంగ ద్వారా కృష్ణానదీజలాలను మద్రాసుకు తరలించే కదులు నాగార్జునసాగర్ కుడికాలువను పోచంపాడు వంకు పొడిగించి 15 శతకోటి ఘనపుటడుగుల నీటిని మద్రాసుకు ఇవ్వవచ్చునని మాజీ మంత్రి, కాంగ్రెస్ (ఐ) శాసనసభ్యుడు శ్రీ కోలం సిద్ధారెడ్డి ప్రభుత్వానికి ఒక సూచన చేశారు.

ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదించిన తెలుగుగంగ పథకం వలన కృష్ణా జలాలను నెల్లూరుజిల్లాకు ఎక్కువగా తీసుకు పోతున్నారనే సందేహాలు రాయలసీమ ప్రజలలో చోటు చేసుకొన్నాయని, అయితే మద్రాసు నగరానికి విధ్దేశించిన 15 శతకోటి ఘనపుటడుగుల నీటినే పెన్నాకు తీసుకువెళుతున్నట్లు ప్రభుత్వం చెబుతున్నదని అయన అన్నారు.

ప్రభుత్వ వాదనే నిజమైనప్పుడు మద్రాసుకు ఉద్దేశించిన కృష్ణనీటిని జవహర్ లాల్ నెహ్రూ కాలువను మరో వంద మైళ్ళ దూరం (పోచంపాడు) వంకు త్రవ్వడము ద్వారా మద్రాసుకు తీసుకుపోవచ్చునని శ్రీ సిద్ధారెడ్డి సూచిస్తూ, దీనివల్ల ప్రకాశం, నెల్లూరు జిల్లాలలోని పొదిలి, కనిగిరి, కావలి, దర్శి, ఉదయగిరి కాలూకాలలోని సుమారు 5 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం కలుగుతుందన్నారు.

తాము సూచించే ఈ ప్రత్యామ్నాయ పథకంవల్ల రాయలసీమ ప్రజలకు కృష్ణా జలాలను ఇవ్వాలనేది తమ అభిమతం కాదని శ్రీ సిద్ధా రెడ్డి స్పష్టంచేశారు. తెలుగుగంగ పథకంక్రింద కృష్ణాజలాలను జమ్మలమడుగువరకు తీసుకు వెడితే కర్నూలు, కడపజిల్లాలలో ప్రభుత్వము అనుకొన్న ఆయకట్టుకు నీరు లభిస్తుందన్నారు, తమ కొత్తపథకంవల్ల రాయలసీమకు నీరుగాని, ఆయకట్టుగాని తగ్గదని అయన వివరించారు.

తాము సూచించే ఈ ప్రత్యామ్నాయ పథకం నిజానికి కొత్తదికాదనీ,1957 వ సంవత్సరంలోనే అప్పటి ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాలు సంయుక్తంగా తయారుచేసిన నందికొండ ప్రాజక్టు విషేదికలో కుడికాలువను పెన్నానదివరకు త్రవ్వాలని పేర్కొనడం జరిగిందని శ్రీ సిద్ధారెడ్డి శుక్రవారం ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

కృష్ణాజలాల సద్వినియోగాన్ని పరిశీలించిన ప్రఖ్యాత ఇంజనీరు శ్రీ ఎ. ఎన్. ఖోస్లా నాగార్జునసాగర్ కుడికాలువను పెన్నానది వరకు త్రవ్వడంద్వారా 4 వేల క్యూసెక్కుల నీటిని పెన్నలో వదలడంద్వారా మద్రాసుకు మంచి నీరు ఇవ్వడమే గాక, వ్యవసాయానికిగూడా ఉపయోగించుకో వచ్చునని ప్రతిపాదించారనీ, సాంకేతిక పరంగా ఇది లాభసాటియైనదే గాక ఆచరణయోగ్యమైనదని కేంద్ర జల, విద్యుత్ సంఘం అభిప్రాయపడిందనీ, అయితే కృష్ణా జలాల తగాదా వల్ల అప్పటి దానిని ఆ సంఘం మంజూరు చేయలేదని అయన వివరించారు.

నాగార్జునసాగర్ కుడికాలువను పెన్నానదివరకు త్రవ్వే ప్రాజెక్టు వివేదిక ప్రకారం ఈ కాలువ పొడవు 245 వైళ్ళు 21 వేల క్యూసెక్కుల నీటిని తీసుకుపోగల శక్తిగలది. 20.62 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం లభింపచేస్తుంది.

మద్రాసు నగరానికి శ్రీశైలం రిజర్వాయర్ నుండి గాకుండా నాగార్జునసాగర్ నుండినీటిని పంపడంవల్ల ఆ జలాలద్వారా శ్రీశైలంలోను, నాగార్జునసాగర్‌లోను విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చుననీ, అందువల్ల ప్రభుత్వానికి సాలీనా రూ. 5.58 కోట్లు ఆదా అవుతుందని శ్రీ రెడ్డి తెలిపారు.

తెలుగుగంగ ప్రాజెక్టు ఖర్చుకు తమిళనాడు ప్రభుత్వ విరాళం రూ. 250 కోట్లుగా అంచనా వేయబడిందని శ్రీశైలం నుండి సోమశిలవరకు త్రవ్వే కాలువ పనులకు తమిళనాడు ప్రభుత్వ వాటా సుమారు రూ. 150 కోట్లు ఉంటుందని అయన అంటూ తాము ప్రాతిపాదించిన నాగార్జునసాగర్ కుడి కాలువ విస్తరణ పథకానికి అంతకన్నా ఎక్కువ ఖర్చు కాదని చెప్పారు. పైగా అడవులను నరకడం పరిసరాలలో మార్పులవంటి సమస్యలు దీనివల్ల తలఎత్తవన్నారు.

తెలుగుగంగ ప్రాజెక్టుపై రాయలసీమ ప్రజలలో భయాందోళనలు, అపోహలు ఉన్నాయనీ అందువల్ల వారిని సిద్ధపరిచడానికి ప్రయత్నం చేయాలని అయన అన్నారు. 1969,72లలో పంచిన తెలంగాణా ఆంధ్రఉద్యమాలవల్ల రాష్ట్ర ప్రజలఐక్యతకు విఘాతం ఏర్పడిందనీ ఇటువంటి విషయాలలో విధానపరిధేతలకు పాత అనుభవాలు మార్గదర్శకమవుతాయని అయన అన్నారు.

కొత్త పంచాయతీ వ్యవస్థ తీరుతెన్నులు

(1 వ పేజీ తరువాయి)

కన్వీనర్‌గా వ్యవహరిస్తాడు. జిల్లాకు చెందిన లెజిస్లేటర్లు, పార్లమెంటు సభ్యులు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఈ బోర్డు సభ్యులుగా ఉంటారు. వీరు గాక, వ్యవసాయం, పరిశ్రమలు, విద్య మొదలైన రంగాలనిపుణులను, కార్పొరేషన్లు మున్సిపాలిటీలకు చెందిన ఇద్దరు ప్రతినిధులను కూడా ఈ బోర్డు సభ్యులుగా నామినేట్ చేయవచ్చు.

ఈ బోర్డు ప్రధానంగా ప్రణాళిక, సమీక్ష కార్యక్రమాలను నిర్వహించే సంస్థగాఉంటుంది. మండల పంచాయతీలు జిల్లా పరిషత్ తయారు చేసే ప్రణాళికలను ఇవి పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులతో తగు సూచనలు సలహాలు ఇస్తుంది,

ప్రభుత్వం కేటాయించే వనరులను ఏ పద్ధతిలో ఇవ్వాలో కూడా ఈ బోర్డు సూచిస్తుంది. ఈ వనరులను రెండు రకాలుగా విడులుగా వర్గీకరించి, ఒకటి జిల్లా పరిషత్ అధీనంలో, రెండవది మండలాల అధీనంలో ఉంచుతారు. మండలాలకు నిధుల పంపిణీ కోసం మార్గదర్శక సూత్రాలను కూడా ఈ బోర్డు సూచిస్తుంది. వివిధ శాఖలకు, రంగాలకు వనరులను ఎలా కేటాయించాలో సూచిస్తుంది. అయితే, ప్రాంతాల వారీగా పథకాలు రూపొందించడం, ఎస్టిమేట్లు తయారు చేయడం, నిర్ణీత పరిమితిలో పరిపాలనా సంబంధమైన అమోదాలు ఇవ్వడం, పథకాలు అమలు చేయడం మొదలైన పనులను జిల్లా పరిషత్, మండలాలు నిర్వహిస్తాయి.

అభివృద్ధి కార్యక్రమాలే గాక, జిల్లాలో అన్ని రెగులేటరీ డిపార్టుమెంట్లవని తీరును కూడా జిల్లాబోర్డు సమీక్షించగలదు.

జిల్లా పరిషత్

కొత్త జిల్లా పరిషత్‌లో మండల అధ్యక్షులందరూ సభ్యులవుతారు. మండల అధ్యక్షులను ఎన్నుకొన్న వెంటనే జిల్లా పరిషత్ ఏర్పాటవుతుంది. ఉరు గాక పది మంది కోఆప్టెడ్ సభ్యులు కూడా ఉంటారు. ఇప్పుడు అరుగురే ఉన్నారు. కోఆప్టెడ్ సభ్యులలో వెనుక బడిన తరగతుల వారు నలుగురు, స్త్రీలు ముగ్గురు (ఒక వెనుకబడిన తరగతుల స్త్రీతో పాటు) జనరల్ సభ్యులు ఇద్దరు, మైనారిటీసమాజం నుంచి ఒకరు ఉంటారు,

కలక్టర్, సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు, మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉండి వచ్చు. అయితే, వీరికి ఓట్ హక్కు ఉండదు.

జిల్లా పరిషత్‌లో లెజిస్లేటర్లు సభ్యులుగా ఉండరు. జిల్లా పరిషత్‌కు ఇప్పుడున్న అధికారాలు బాధ్యతలు, కొనసాగుతాయి. కాని, జిల్లా బోర్డు సూచనల ప్రకారం వాటిని నిర్వహించాలి. ఏ నిర్ణయాన్ని జనసాంద్రతను బట్టి వీటిని ఏర్పాటు చేస్తారు. 35 వేల నుండి 55 వేల జనాభాకు ఒక మండల పంచాయతీ ఏర్పాటవుతుంది.

గ్రామపంచాయతీల సర్పంచులు మండల పంచాయతీల ఎక్స్ అఫీషియో సభ్యులవుతారు, మండల పంచాయతీ అధ్యక్షుని ఓటర్లు నేరుగా ఎన్నుకొంటారు. పంచాయతీ సమితుల అధికారాలను, బాధ్యతలను మండల పంచాయతీలు నిర్వర్తిస్తాయి. అయితే మండల పంచాయతీ చిన్నదిగా ఉండడంవల్ల స్టాండింగ్ కమిటీలు ఉండవు, మండల పంచాయతీ తన బడ్జెట్ ప్రతిపాదనలను జిల్లా పరిషత్తుకు, జిల్లా బోర్డుకు పంపి, వాటి సలహాలు తీసుకొంటుంది.

గ్రామపంచాయతీలలో పెద్దమార్పులు ఉండవు. మరీ కన్నగా. అభివృద్ధి యోగ్యంగా లేని పంచాయతీలను కలిపి వేస్తారు. సర్పంచులను నేరుగా ఎన్నుకొంటారు. హరిజన గిరిజనులకు రిజర్వేషన్లు ఉంటాయి.

మండలస్థాయిలో మండల అభివృద్ధి అధికారి అతని క్రింద విస్తరణాధికారులు, ఒక అసిస్టెంట్ ఇంజనీర్ మొదలైన సిబ్బంది ఉంటారు. జిల్లా అభివృద్ధి శాఖల అధినేతలు జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అజమాయిషీలో పనిచేస్తారు.

పరీక్షలు వాయిదా

హైదరాబాద్, జనవరి 6:

బి. ఇ. మొదటి సెమిస్టర్ 2/4, 3/4, 4/4, (అన్ని బ్రాంచీలు) వార్షిక పరీక్షలు వాయిదా పడ్డాయి. ఇప్పుడు ఈ నెల 16 నుండి ఈ పరీక్షలు జరుగుతాయి.

పంచాయతీరాజ్ సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని ప్రతిపాదించిన మండల వ్యవస్థను వ్యతిరేకిస్తూ శనివారం ఇక్కడ జరిగే పంచాయతీరాజ్ సదస్సు తీర్మానించనున్నది,

పింగళి వెంకట్రామారెడ్డి హాలులోజరిగే ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ సదస్సులో చాలా నున్న తీర్మానాలను గూర్చి శ్రీ ఎం. జగన్నారెడ్డి అధ్యక్షతన ఎర్పాటైన తీర్మానాల కమిటీ సంఘం ఈరోజు గాంధీభవన్‌లో సమావేశమై ఖరారు చేసింది.

అధ్యాన సంఘ అధ్యక్షుడు శ్రీ వి. పుచ్చలపల్లి సుందరరెడ్డి పత్రికల వారితో మాట్లాడుతూ, సదస్సును కేంద్ర మంత్రి శ్రీ కె. విజయభాస్కర రెడ్డి ప్రారంభిస్తారనీ మాజీ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహిస్తారనీ, మరో మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ముఖ్య అతిథిగా విచ్చేస్తారని చెప్పారు.

ఈ సదస్సుకు జిల్లాలనుండి హాజరయ్యే ప్రతినిధులు ఉదయం 8 గంటల నుండి అయా జిల్లాల ప్రముఖుల వద్ద నుండి వాణ్ణీలను పొందిపచ్చునన్నారు.

సభలు సమావేశాలు

ప్రపంచ వ్యవసాయ లెక్కలపై ప్రాంతీయ సమావేశాన్ని ఉదయం 10 గంటలకు హెల్‌హౌస్ భవన్ (లిబర్టి వద్ద)లో మంత్రి శ్రీ కె. జానారెడ్డి ప్రారంభిస్తారు.

* * *

భారతీయ విద్యా భవన్ హైదరాబాద్ కేంద్రం అధ్వర్యాన భవన్ ఆవరణ (మిర్జాలాగ్ ఇ కింగ్ కోటి రోడ్)లో సాయంత్రం 6 గంటలకు ప్రజాస్వామ్యం ముందున్న సమస్యలు అనే అంశంపై బ్రిటన్ పార్లమెంటు సభ్యుడు శ్రీ మార్టిన్ స్లీ మన్స్ ప్రసంగం.

చౌకబారు ట్రిక్‌లు ఇకనయినా మానండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 6:

ప్రజలను మభ్యపెట్టడానికి చేస్తున్న చౌకబారుట్రిక్కులను ఇకనైనా మానవలసిందిగా ముఖ్యమంత్రికి, ఆయన మంత్రివర్గ సహచరులకు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. రోశయ్య విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఇటీవల నిజామాబాదుజిల్లా వెళ్ళినప్పుడు ఒక నాల్గవతరగతి ఉద్యోగి ఇంట్లో భోజనం చేయడాన్ని శ్రీ రోశయ్య సరితంగా విమర్శించారు.

ముఖ్యమంత్రి ఒక నాల్గవతరగతి ఉద్యోగి ఇంటిలో భోజనం చేయడం, దానిని దూరదర్శన్‌లో ప్రసారంచేయడం వల్ల ముఖ్యమంత్రికి ప్రచారం వస్తుందేమోకాని ఆ ఉద్యోగికి ఒరిగేది ఏమీ ఉండదని అయన అన్నారు.

పేదలమీగ అంతగా అభిమానం ఉంటే ముఖ్యమంత్రి తన భోజనంలోపది కొంత నిరుపేదలకు పెడతే పంతొమ్మిదివాడినని, అలాగాకుండా ముఖ్యమంత్రి, అయన సిబ్బంది నాల్గవ తరగతి ఉద్యోగి ఇంటిలో భోజనం చేస్తే ఆ కుటుంబంఅంతా నెలరోజుల పాటు పస్తులు పడుకోవలసి ఉంటుందని అయన పేర్కొన్నారు.

శ్రీ రామారావు అధికారంలోకి వచ్చి ఏడాది అయినా అయన స్వకీయయాలలోకి తాము ఇంతవరకు పోయి విమర్శించలేదనీ, అయితే వర్యటనలకు వెళ్ళినప్పుడు గుడివెలలో ఉంటామని మొదట్లో చెప్పడం జరిగిందనీ, పెద్దవలి లోకసభస్థానానికి జరిగిన ఉపఎన్నికల సమయంలో జన్నారం అటవీప్రాంతంలో ఒక రాత్రి అగేందుకు మకాం ఏర్పాటు చేసేందుకు 50 వాహనాలు, ఒక బెటాలియన్ అధికారులు రెండురోజులపాటు తీవ్ర కృషి చేశారన్నారు. ముఖ్యమంత్రి గుడిసెలో పడుకొంటే ప్రజలకు వొరిగేది ఏమిటని అయనప్రశ్నించారు.

వర్యటనకు వెళ్ళినప్పుడు హరిజన వాడలో ఉంటానని చెప్పిన కార్యక్రమంత్రి తమ ప్రకటనను మరిచిపోయారని అయన అన్నారు.

ఇప్పటికైనా ముఖ్యమంత్రి, అయన మంత్రివర్గ సహచరులు ఈ ట్రిక్కులను కట్టి బెట్టి రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలువల్ల శ్రద్ధ చూపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ప్రజలను ఇటువంటి చౌకబారు ట్రిక్కుల ద్వారా వంచించడాన్ని తమ పార్టీ సహించదని అయన హెచ్చరించారు.

కొత్త జిల్లాల్లో 7 న మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్, జనవరి 6:

రాష్ట్ర మంత్రివర్గం రేపు మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సమావేశం అవుతుంది.

దంపతులపై తీవ్రవాదుల కాల్పులు

జలంధర్, జనవరి 6:

జలంధర్ జిల్లా, సాహల్‌పూర్ గ్రామంలో ఇద్దరు తీవ్రవాదులు గత రాత్రి దర్శన్‌సింగ్‌పైన, అయన భార్యపైన కాల్పులు జరిపి వారిని తీవ్రంగా గాయపరచారు,

తీవ్రవాదులు దర్శన్‌సింగ్ ఇంటి వద్దకు వెళ్ళి తలుపు తట్టారు. దర్శన్ సింగ్ తలుపు తీయగానే అయనపై కాల్పులు జరిపారు. అయన భార్య రాగానే ఆమెపై కూడా కాల్పులు జరిపారు.

బీరాల కాలేజి ప్రిన్సిపాల్ సవాలుకు ఎం. ఎల్. సి. జవాబు

హైదరాబాద్, జనవరి 6:

తమపై ఏమైనా ఫిర్యాదులు చేయదలిస్తే చీరాలలోని వి. ఆర్. ఎస్. వై. ఆర్. ఎస్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జగదీశ్వరరావు ఎల్ 5అయుక్తకు పంపవచ్చునని, అయన చేసిన తప్పులను కప్పిపుచ్చుకొనడానికి తమపై సవాల్ చేయనవసరం లేదని శాసనమండలి సభ్యుడు శ్రీ ఎం. తిమ్మారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ జగదీశ్వరరావు సవాల్ చేస్తూ తెలిపిన ప్రకటనను ప్రస్తావించి, చీరాల కాలేజి యాజమాన్యంపై కాలేజి సిబ్బంది చేసిన కొన్ని ఆరోపణలను తాము ఉన్నత విద్యాశాఖ డైరెక్టరు దృష్టికి తెచ్చి, వాటిపై దర్యాప్తు చేయించమని కోరామనీ, గుంటూరులోని ప్రాంతీయ జాయింట్ డైరెక్టరీ విచారణ జరిపి వివేదిక సమర్పించారనీ అయన తెలిపారు. కాలేజీలో నియామకాలు, పరీక్షలు వివిధయాలకు సంబంధించిన పిక్కు ఆరోపణలు సరైనవేనన్న అభిప్రాయాన్ని విచారణాధికారి వ్యక్తం చేశారు. ముందుగా చేరిన ఇద్దరు లెక్చరర్‌ల కన్నా తర్వాతి చేరిన లెక్చరర్‌లను సీనియర్‌గా చూపించి, సర్వీసులో లేని లెక్చరర్ పేర 8 నెలల పాటు జీతం గ్రాంటు తీసుకోవడం జరిగినదని వివేదికలో పేర్కొన్నారు,

విద్యార్థుల నుంచి వసూలు చేసిన ట్యూషన్ ఫీజును కాలేజి అకౌంట్‌కు జమచేయలేదనీ 82 ఫిబ్రవరి నుంచి జూన్ వరకు సిబ్బందికి జీతం ఇవ్వలేదనీ వచ్చిన ఆరోపణలు కూడా నిజమైనవేనని పేర్కొ

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ద్వారా పట్టణాలకు వలస నిరోధం: బి.జె.పి. సూచన

ఇండోర్ జనవరి, 6

సాంప్రదాయ గ్రామీణాభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రాంతాలనే పట్టణాలుగా తీర్చిదిద్దిన్నట్లయితే అవసరాన్ని భారతీయ జనతాపార్టీ నొక్కి చెప్పింది.

గ్రామీణ ప్రాంతాల నుంచి పేదలు పట్టణాలకు తరలిపోవడం, తద్వారా పట్టణాలలో పేదరికం తప్పనిసరుగని పేదరికపోవడం తగ్గడానికి ఇది అవసరమన్నది. శుక్రవారం ఇక్కడి ప్రారంభం కానున్న బి. జె. పి. జాతీయ మండలి పరిశీలనకు సమర్పించే ఆర్థిక పరిస్థితికి సంబంధించిన తీర్మానం ముసాయిదాలో ఈ విషయం ఉటంకించబడింది.

వ్యవసాయోత్పత్తుల ఆధారంగా ఏర్పాటయ్యే పరిశ్రమలు, ఇతర పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటు. వ్యవసాయిక అదనపు, సామాజిక అదనపు పెంపొందించడం గ్రామీణ రోడ్ల నిర్మాణం, గ్రామీణ విద్యుదీకరణ, ఆరోగ్యం మంచినీటి సౌకర్యం కలగడం ద్వారా గ్రామీణ ప్రాంతాలనే పూర్తిగా పట్టణ ప్రాంతాలుగా తీర్చిదిద్దవచ్చునని ఆ తీర్మానంలో సూచించబడింది.

విద్య ఆరోగ్యం, గృహవసతి, తదితర ప్రాథమిక సౌకర్యాలు కూడా ఇందులో చేరిఉంటాయి. అంటేగాని సమగ్ర గ్రామీణాభివృద్ధి పేరుతో ఇప్పుడున్న పథక కార్యక్రమాలనే సమన్వయించడంవల్ల ప్రయోజనం ఉండిబోదన్నది.

వ్యవసాయాన్ని అశ్రద్ధచేయడంవలనే దారిద్ర్య రేఖకు దిగువన జీవించేవారి సంఖ్య పెరిగిపోతోందనీ, కనుక ఏడవ ప్రణాళికలోనైనా దీనికి తొలిప్రాధాన్యం ఇవ్వాలని కోరింది.

దేశ ఆర్థికస్థితి ఎంతో అగమ్యగోచరంగా ఉన్నట్టు చెప్పడం, నిర్మాణాత్మక సలహాలను లోక్లను, వైవిధ్యాలను కప్పిపుచ్చడం కాంగ్రెస్ (ఐ) నాయకులకు అలవాటైనదనుకు విచారం వ్యక్తం చేసింది.

అయితే పంచవర్ష ప్రణాళికాలంతం అనులు వరకు అన్న ప్రణాళికల తీరును సమీక్షించగా ప్రణాళికాపద్ధతి అభివృద్ధి ప్రధాన లక్ష్యాలే సాధించబడిన లేదని విదితం అయిందని ఆ ముసాయిదా తీర్మానం పేర్కొన్నది. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి మార్గంలో అడుగు పెట్టి నప్పుడు ఎక్కడ ఉన్నామో ఇప్పుడు ఆ లక్ష్యాల విషయంలో అక్కడే ఉన్నామన్నది.

5 ఏండ్లపాటు జరిగిన భారత్ అభివృద్ధిని సమీక్షిస్తే ప్రాథమిక వైఫల్యాలు కొన్ని తలెత్తిందాలనీ, అసలు ప్రణాళికావ్యూహాన్నే పునఃసమీక్షించవలసిన అవసరం ఉన్నదనే పేర్కొన్నది.

ప్రణాళికా లక్ష్యాలను సాధించిన అభివృద్ధికి మద్దతుగల వ్యత్యాసాలకి వాటిని అదుపు చేసే ఎజన్సీ లదిపద్ధతి అనడం లేదని, అసలు ప్రణాళికా పద్ధతిలోనూ వ్యూహాలు ప్రాధాన్యతలు నిర్ణయించడంలో జరిగిన అవకతవకలే కారణమని పేర్కొన్నది

ఇదంతా చూస్తే ప్రజలను మోసగించి అప్పుడారి పట్టించడమే కాంగ్రెస్ నాయకుల వైఖరిగా కనిపించక మానదని, ప్రజలను ఆకర్షించే పెద్దపెద్ద వాగ్దానాలు చేస్తూ ఎన్నికలకు ముందు భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం, కొత్త వాటిని మంజూరు చేయడం గమనిస్తే ఈ విషయం వెల్లడికాగలదన్నది.

మేజిక్ ఫెస్టివల్

హైదరాబాదు, జనవరి 6:

రేలంగి ఆర్టు అకాడమీ, వంశీ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో యీ నెల 7, 8 తేదీలలో రవీంద్రభారతిలో "మేజిక్ ఫెస్టివల్ జరుగుతోంది. ఈ ఉత్సవం జరగడము ఇదే ప్రథమం. దీనిలో అరుగురు ప్రఖ్యాత మెజీషియన్లు ప్రొఫెసర్ బి. వి. పట్టాభిరామ్, ఆర్. ఎల్. రాజు, ఆర్. రాజగోపాల్, ఆర్. ఆర్. రావు, మోహన్, ధనరాజ్ జైన్ పాల్గొంటారు. వీరితో పాటు మరో ఐదుగురు మెజీషియన్లు ప్రొఫెసర్ చుక్కపు వెంకటరమణ, మనోహరరావు, కుమారి సూర్యకుమారి, వంశీ, గణేశ్‌గుప్త మధ్య మధ్యలో "మాయా వినోదం" కలిగిస్తారు.

శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే యీ ఉత్సవాలను సమాచారశాఖ కమీషనర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ ప్రారంభిస్తారు. అదనపు పోలీస్ డైరెక్టర్ జనరల్ శ్రీ ఆర్. ప్రభాకరరావు అధ్యక్షత వహిస్తారు. అధికార భాషాసంఘం అధ్యక్షుడు డాక్టర్ సి. నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రత్యేక సంచికను సైంటిఫిక్ టెక్నాలజీ సంస్థ ప్రిన్సిపాల్ శ్రీ వి. మాలకొండారెడ్డి ఆవిష్కరిస్తారు.

వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం

హైదరాబాద్ జనవరి 5:

తెలుగునాడు వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం సమావేశమై కార్యవర్గం ఎన్నుకున్నది. అధ్యక్షులు-శ్రీ మల్లికార్జున ఉపాధ్యక్షులు-శ్రీ విశ్వేశ్వరాచారి, శ్రీ ఎస్ జలీల్, కార్యదర్శి శ్రీ ఆంధోని జాన్, కోశాధికారి శ్రీ మహమ్మద్ ఇసాక్. ఆరుగురు సభ్యులు, ఇద్దరు సహాయ కార్యదర్శులు.

తిరుమలగిరిలో రైల్వే ఇంజనీరింగ్ గ్రూప్ షెరేడ్‌లో దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ పి. ఎస్. మోహిలి వందన స్వీకారం చేస్తున్న దృశ్యం. మేజం దలివాల్, లె. కర్నల్ రెబీరో చిత్రంలో ఉన్నారు.

నగర శివార్లలో మొత్తం 49 దోపిడీలు

హైదరాబాద్, జనవరి 6:

నగర శివార్లలో చెదురు మదురుగా వున్న నివాస గృహ ప్రాంతాలలో దోపిడీలు అకస్మాత్తుగా జరగడం జిల్లా పోలీసు వ్యవస్థలోని లోపాలను చూపినట్లయింది రంగారెడ్డి జిల్లాలో చెరగ నగర శివారు ప్రాంతాలలో గత మూడు రోజులుగా ఏడు దోపిడీలు సాగాయి. నిడదు చివరలో కాస్త తగ్గాయి. మొత్తం 49 దోపిడీలు జరిగాయి. సుమారు రు 680 వేలు దోచుకోబడిందని డి. ఎస్. పి శ్రీ ఎం. రతన్ చెప్పారు.

వీటిలో 27 గుర్తించబడ్డాయి. రూ 3.0 వేలు తిరిగి రాబట్టడం జరిగింది. దోపిడీ ముఠాలో ఎక్కువ మందిని నిర్బంధించి తీసుకున్నారు తదితరులకై గాలింపు సాగుతున్నది

ఈ దోపిడీలు మూడుముఠాలు సాగిస్తున్నాయని భావించబడుతున్నది. అందులో ఒకటి నానిక్‌జిల్లా మాలెగావ్‌కు, మరొకటి బెంగాల్‌లోని ఉర్దూనీజిల్లా బంగ్రా గ్రామానికి చెందినవి. మూడవదాడు స్థానికులైన వ్యక్తులు ఈ ముఠాలలో కొందరు అరెస్టు నేరస్తులు. వారి జీవనమే దోపిడి సాగించడం. మిగిలినవారు దారిద్ర్యం, దుర్వినియోగం వంటి వత్తిడుల ప్రభావానికి గురై ఈ వృత్తితో దిగారు.

ఎ నేరాన్నయినా ఎదుర్కోవడానికి జిల్లా పోలీసు బలగం సంసిద్ధంగా వున్నది. కాని నగరం శివార్లలోను, రంగారెడ్డి జిల్లాలోను దాదాపు 300 కాలనీలు వెలిశాయి. వాటిలో కొన్నిచోట్ల దోపిడీలు సాగించడం సులభం, పైగా ఏది పోలీసు దాణాలో వీటిని చూసుకోవలసి వస్తున్నది. రంగారెడ్డిజిల్లాలో కిన్న, పెద్ద పరిశ్రమలు వేయి వరకు వున్నాయి. అక్కడి కాలనీలలో సుమారు 150 వేల మంది నివసిస్తున్నారు, అక్కడి శాంతి భద్రతలు కాపాడటమే గాక కార్మికఆశాంతి గురించి కూడా బాధ్యత వహించాల్సి వున్నది.

నాలుగు జాతీయ రహదార్లు, నాలుగు రాష్ట్ర రహదార్లు ఈ జిల్లా గుండా పోతున్నాయి. ట్రాఫిక్ క్రమబద్ధం చేసే అవసరం ఏర్పడింది హైదరాబాద్ నగరంతో సమానమయిన స్థాయిలో రంగారెడ్డిజిల్లాలో కూడా పోలీసు బలగాలు నియమించబడలి.

నాచారం పారిశ్రామికవాడకు పోలీసు ఠాణాను, నేరేడుమెట్ట, హిమాయత్‌సాగర్ పెద్ద షాపూరిల వద్ద మూడు చౌకీలను ప్రభుత్వం మంజూరు చేసింది, మరో అరు ఠాణాల వద్ద పోలీసుల సంఖ్యను పెంచింది. అయా కాలనీలలో ప్రజలు రాత్రళ్ళు గస్తీ తిరిగి పోలీసులకు తోడ్పడితే దోపిడీ ముఠాల ఆటకట్టించవచ్చు."

యువజన కాంగ్రెస్ సభ్యులను చేర్పించే కార్యక్రమం

నాగర్‌కర్నూలు, జనవరి 6:

మహబూబ్‌నగర్ జిల్లాలో 4 వేల మందిని ప్రాథమిక సభ్యులుగాను, 400 మందిని క్రియాశీలక సభ్యులుగానూ చేర్చడానికి నిర్ణయం జరిగిందని, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. దామోదర్‌రెడ్డి తెలియజేశారు. జనవరి అఖరులోగాని ఫిబ్రవరి మొదటి వారంలో గానీ జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశం జరుగుతుందని ఆయన చెప్పారు. త్వరలోనే జిల్లాస్థాయి కమిటీ అధ్యక్షుల నియామకం జరుగుతుందనికూడా ఆయన తెలియజేశారు.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కానున్న సందర్భంగా వివిధ రంగాలలో ప్రభుత్వ వైఫల్యం గురించి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కుమారుడనువిద్యాలని, ఉరేగింపు జరపాలని, 24 గంటలు నిరాహార దీక్ష జరపాలని కూడా నిర్ణయించినట్లు శ్రీ రెడ్డి తెలియజేశారు.

రాష్ట్రపతిపై లాంగోవాల్ విమర్శ

అమృత్‌సర్, జనవరి 6:

గురుద్వారాల కార్యకలాపాలను రాష్ట్రపతి విమర్శించడం మంచిదికాదని అకాలీదళ్ అధ్యక్షుడు సంత్ హరిచంద్‌సింగ్ లాంగోవాల్ అన్నారు. బొరంగాబాద్ గురుద్వారాలో మాట్లాడుతూ చేసిన విమర్శ అయన హోదాకు తగిలించి కాదన్నారు.

రాజకీయాలప్పుడు అలాగా మాట్లాడుతుంటే రాష్ట్రపతి పదవికి రాజీనామా ఇచ్చి అయన రాజకీయాలలో ప్రవేశించవచ్చునని శ్రీ లాంగోవాల్ అన్నారు. పార్టీ రాజకీయాలకు రాష్ట్రపతి పదవి అతీతమైందని అయన గుర్తు చేశారు. సిక్కుల సిద్ధాంతాలకు ఏప్రభావం చెప్పడంపట్ల కూడా రాష్ట్రపతిని అయన విమర్శించారు.

లక్షరూపాయల బంగారం పట్టివేత

హైదరాబాద్ జనవరి 6:

కస్టమ్స్, ఎక్సయిజ్‌శాఖ అధికారులు పిరంద్రాబాద్‌లోని ఒక ఆవరణను తనిఖీ చేసి 1 లక్ష రూపాయలు విలువ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఇంటెలిజన్స్ బంగారం విభాగాల సూపరింటెండెంట్లు శ్రీ ఏ. జె. రెడ్డి, పి. వి. కృష్ణారావు, కస్టమ్స్ సెంట్రల్ ఎక్సయిజ్ ప్రివెన్షన్ సహాయ కలెక్టర్ శ్రీ ఆర్. కె. సింగ్ పర్యవేక్షణలో ఈ దాడులు జరిపారు.

తలనొప్పి
పళ్లనొప్పులు
వెనుకులను
అమాంతముగా నివారించును
పేన్‌జోన్ బామ్

రుణం

రు. 20,000 ల వరకు, వ్యాపారాభివృద్ధికి ఆకర్షణీయమైన షరతులపై భవనములు వ్యాపారము షాపులు భూములు ఫ్యాక్టరీలు, లిమిటెడ్ కంపెనీలు పరిశ్రమలు మొదలైన నవాని హామీలపై లభించును. వ్రాయండి లేదా సంప్రదించండి

ఫోన్ : 361131 3501611

Swastik Finance Corporation
292.302 V. P. Road Shanti Nivas, 2nd Floor
Prarthana Samaj, BOMBAY-44.

బంజారా కళామందిర్ జనవరిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 6:

ప్రముఖ వినీనటి, కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి జమున, బంజారా సోషల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ కేంద్ర కార్యాలయం బంజారా సంగీత-నృత్య కళామందిరంలో రవీంద్ర నాయక్ నగర్ యందు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు 10 వేల మంది బంజారాలు హాజరైనారు. మాజీమంత్రి శ్రీ డి. రవీంద్ర నాయక్, (ఎం. యల్. ఏ.) ఈ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ వి. నర్సింహారావు, మాజీ ఎం. ఎల్. ఏ. శ్రీ యస్. రాజ్యనాయక్, దేవరకొండ సమితి అధ్యక్షులు, ప్రముఖ కాంగ్రెసు (ఐ) నాయకులు శ్రీ యస్. సోమన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

శ్రీమతి జమున మాట్లాడుతూ నిరాశాపై మోజు పెరిగి వెళ్లి బ్యూహాంతో తెలుగు దేశానికి ఓట్లు వేశారు. కాంగ్రెసు పార్టీ గత చరిత్ర గురించి వారికేమి తెలియక పోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెసు వారికి 100 ఏళ్ల చరిత్ర ఉందంటూ, శ్రీమతి ఇందిరాగాంధీని గాంధేయవాదిగా శ్రీమతి జమున అభివర్ణించారు

శ్రీమతి జమున బంజారాలకు సూచన సంవత్సర ఇదారాంతిలు గెలుపుతూ, వీర పుత్రుల జాతిగా పేరుగాంచిన బంజారా జాతి భారతదేశానికి సర్వకారణమని అన్నారు అంటే ఈ యుద్ధ వీరులు ఇప్పుడు రక్షణ కొరకే పోలీసులుగా మారడం దురదృష్టకరమని అన్నారు. బంజారా జాతివారు గుండె నిబ్బరంతో ఎన్నో కష్టాలనైనను ఎదుర్కొని తమ చక్కని పాటలలో తీసుకు క్రమంతప్పని మరచిపోకూడదని అన్నారు.

క్రొత్తగా స్థాపించిన నృత్య కళామందిరం అభివృద్ధి చెంది బంజారా సంస్కృతిని కాపాడుకుంటూ, భరత నాట్యం, ఇతర కళలలో అభిరుచి కనబరిచాలని కోరుతూ, ఈ కార్యక్రమమును జయప్రదం చేయుటకు తాను శాయశక్తుల సహాయం నిస్తానని శ్రీమతి జమున వాగ్దానం చేశారు.

అనేక మంది బంజారాలు శ్రీమతి జమునకు పూలదండలతో స్వాగతం చెప్పారు. రాష్ట్ర మాజీ ఇందిరా గాంధి వాయుతత్వం వర్ధిల్లాలి, శ్రీ రాజీవ్ గాంధి జిందాబాద్ అనే నినాదాలు చేశారు.

శ్రీ బాగ్యానాయక్ చౌహాన్ స్వాగతం పలికారు. శ్రీని. శ్రీనివాస్ నాయక్ వందన సమర్పణ చేశారు. సభ పూర్తికాగానే శ్రీమతి జమున బంజారా స్త్రీలతో బాటు నృత్యం చేశారు.

హైదరాబాదు, జనవరి 5:

రంగారెడ్డిజిల్లా హైదరాబాదు (పశ్చిమం) రెవిన్యూ సహకార అధికారి కార్యాలయాన్ని హిమాయత్‌నగర్‌లోని ఇం. నెం. 3-6-150కు ఈ నెల 1వ తేదీనుండి మార్చబడింది. అప్పటవరకు ఈ కార్యాలయం న్యూ ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌లో ఉండేది.

ఆర్.టి.సి. డ్రైవర్ల సహాయ నిరాకరణ అనుచితం: పి.ఆర్.ఓ. వివరణ

హైదరాబాదు, జనవరి 6:

ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ప్రధాన పౌరసంబంధాల అధికారి ఒక ప్రకటనలో యూనియన్ల ప్రేరణపై సిబ్బంది. సహాయనిరాకరణ ప్రతిఘటన ధోరణి నవలంబించడం వలన తలుగుతున్న ఇబ్బందుల వల్ల తమ విచారం వెల్లడిస్తూ బస్సు సర్వీసులు మెరుగు పరచడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.

"ఆపీసు గత ఏడేండ్లుగా నష్టాలతో నడుస్తున్నది ఇందుకు కారణాలు మదింపు చేయడం జరిగింది. నిర్వహణ ఖర్చు పైకి అదుపుకు చర్యలు తీసుకోబడ్డాయి. ఈ ఏడాది నష్టాలు రూ. 6 కోట్లకు తగ్గవచ్చు.

ఒక బస్సుకు అనవసరమయితే సిబ్బంది మించి వున్నట్లు కనుగొనబడింది. పైగా పొరుగు రాష్ట్రాలలో కంటె ఇక్కడ సిబ్బందికి ఎక్కువ వేతనాలు లభిస్తున్నాయి. పని గంటలు కూడా ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఎక్కువే. ముఖ్యంగా ఈ పరిస్థితి రాత్రిళ్లు దూరప్రయాణాల బస్సుల విషయంలో కనుపిస్తున్నది, డ్రయివర్ల స్టేరింగ్ డ్యూటీ 2 నుంచి 4 గంటలు మాత్రమే వుంటున్నది. కొన్ని సందర్భాలలో 5 నుంచి గంటలు మించి కూడా వుంటున్నది. అందువలన ఒకే విధమయిన పద్ధతి అమలుకు సంకల్పించబడింది.

విజయవాడ డివిజన్‌లో 4 గం. 17 ని నుంచి 4 గం. 50 ని. లకు డ్యూటీ గంటలు పెంచబడినవి. ఈ మార్పుల వలన సగటు పని గంటలు 5 మించడం లేదు.

ఇలా పెంచినందుకు డ్రయివర్లకు పరిహారపు బత్తెం ఇవ్వబడుతున్నది. అయినా విజయవాడ డివిజన్ సిబ్బంది నిబంధన మేరకు పని సూత్రం పాటించనారు, అసలు మోటారు రవాణా కార్మిక చట్టం ప్రకారం 8 గంటలు పని ఇవ్వవచ్చు. కాని ఆంధ్రప్రదేశ్‌లో 6 గంటలు మించి పనిచేయడం లేదు. నారి శ్రమశక్తికి పెంబడిచో సర్వీసులు మెరుగవవు. పేరుకు బస్సులు నడపడం, ప్రయాణీకుల పట్ల గౌరవంగా వ్యవహరించడం బస్సులను శుభ్రంగా వుంచడం ద్వారా సర్వీసులను మెరుగు పరచవచ్చు. కాని సిబ్బంది వైఖరి మూలంగా కలిగే ఇబ్బందులను సామంజస్యతతో అర్థం చేసుకోవాలని ప్రజలను కోరుతున్నాము."

రమణారెడ్డిపై మంత్రి పకీర్ ఆరోపణ ఖండన

కడిరి, జనవరి 6:

తెలుగుదేశం శాసనసభ్యుడు డాక్టర్ ఎన్. వి. రమణారెడ్డి ఇక్కడ ఇందిరా కాంగ్రెస్ నాయకులతో మంతనాలు జరిపారని మంత్రి శ్రీ పకీర్ చేసిన ఆరోపణను రాయలసీమ విమోచనసమితి సభ్యుడు అభ్యుదయ ప్రజా సంఘం కార్యదర్శి శ్రీ ఎల్. శ్రీధర్ ఖండించారు. రాయలసీమకు కృష్ణాజలాలు అన్న అంశంపై కడిరిలో తమ సంఘం గోష్ఠిని ఏర్పాటు చేసిందని, దీనిలో శ్రీ రమణారెడ్డితో పాటు మాజీ మంత్రి శ్రీ వీరప్ప, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ రెడ్డప్పరెడ్డి అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారనీ, రాయలసీమకు గురించి పార్టీలకు అతీతంగా జరిగిన సమావేశమని పేర్కొన్నారు, రాయలసీమకు డాక్టరు రమణారెడ్డి చేస్తున్న సేవలను ఆయన ప్రశంసిస్తూ ఆయన ఇతర పార్టీల నాయకులతో ఎంత మాత్రం కుమ్మక్కు కాలేదన్నారు (కం)

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

పర్దా	సుదర్శన్ 35, అలంకార్, శ్రీరమణ
కడమల్	శోభన, శ్రీదేవి.
సత్యం	ప్రతాప్
రుద్రకాళి	శారద
శుభముహూర్తం	సత్తెకి
అదుగులేని దోషి	జగన్
చండీ-చాముండ	రాజ్యలక్ష్మి
శ్రీరంగనీతులు	సత్య
ఇద్దరు కిలాడీలు	మనోహర్
నాగిని సంగమం	రాధిక యశోధర
బంగారు భూమి	కృతజ్ఞ
కోటీశ్వరుడు	సంధ్య-35, రాజేశ్వరి, కొనార్క్, ఉమర్, షామ్
యశోదకృష్ణ	మీరా
కటకటాల రుద్రయ్య	దీపక్
మామగారు	కృష్ణమోహన్
చట్టానికి సవాల్	అప్పు
గృహప్రవేశం	శ్రీలక్ష్మి, కిన్
అంకితం	సుధ-35
ప్రజా రాజ్యం	దాలాజీ
నేటి భారతం	వెంకటేశ్
గజదొంగ	ప్యాంథర్ జీత్
సంఘర్షణ	సంధ్య 70, అంజలి.
పోరాటం	దేవి
కొంటె కోడళ్ళు	సంగం
మంత్రిగారి పెళ్ళాం	సుధా
తుఫాను	శాంతి

హిందీ:

పత్థర్ కా సాగర్	సుధాకర్
దాదీమా	ప్రకాష్
ఎక్ అవుర్ సంగ్రామ్	జయదీప్, ప్లాదా, సుదర్శన్ 70
హద్‌సా	సూరజ్, మిలాన్, రజనీ, రాధాదీక్షిత్, సైకిలెట్, గోపాల్, ఉమ.
దేశద్రోహి	తారకరామ, ప్రశాంత్, అలీ, అలక్
పిస్సాలీబాద్	ప్రభాత్-35
దివానా	అశోక్
హమ్ సే హై జమానా	రామ్
పంచాయత్	నవ్‌రంగ్
గుంగ్రూ	కల్పన
అన్‌మిలీ సజ్జా	షాహీన్
మై అవారాహూ	హరీహరన్, మంజు.
ఖుదా కసమ్	రామకృష్ణ 35
అవతార్	జయా
నౌకర్ బీవికా	సంతోష్, అనంద్
హీరో	సప్పు, నటరాజ్
ఖాలీ	పరమేశ్వరి 35, లంబా 70,
మా బేటీ	విక్రాంతి,
అర్థ సత్య	రామకృష్ణ 70,
అగర్ తుమ్ సహోక్	రాయల్, అజంతా,
ముజే ఇన్‌సాఫ్ చాహియే	దిల్‌షాద్,
బేతాబ్	మహేశ్వరి

ఇంగ్లీషు:

హీట్ అండ్ డస్ట్	సంగీత్
హవుజ్ అప్ బాక్స్	అమరావతి
గాన్‌పర్ ది వెస్ట్	శ్రీనివాస
ట్రోన్‌కో బిల్లి	టివోలి
ది గ్రేటెస్ట్ జూపర్ స్టారు	కిశోర్
అక్రోస్ పస్సీ	ప్రభాత్ 70
సీక్రెట్స్ అఫ్ ఉమెన్	లిబర్టీ
ది ఫిజిటింగ్ హవర్స్	సద్భావతి
దికాసంద్రా క్రాసింగ్	స్టెర్లింగ్

మలయాళం:

సిల్కి లైట్స్	మినీపాలస్
సీక్రెట్ అఫ్ వైఫ్	డ్రీంలాండ్

ఉదయం సినిమాలు

తెలుగు:

ఇద్దరు	విక్రాంతి
మానవుడు-దానవుడు	వెంకటరమణ
రంగనాయకమ్మ	శ్రీదేవి
మెరుపు కలలు	అజంతా
చక్రం	శారద
గూడుపుఠాణి	శ్రీనివాస
పైగర్ రాముడు	నటరాజ్
దేవి రాజరాజేశ్వరి	బాలాజీ
గుండమ్మ కథ	గోకుల్
వీరాంజనేయ	సుభాష్, చిత్రాజీ
టాక్సీ డ్రైవర్	దీపక్
చట్టానికి సవాల్	మనోహర్
నవగ్రహ పూజామహిమ	కల్పన
పురిబెట్టి	శాంతి
ఇది కథ కాదు	పద్మావతి
అమ్మకోసం	కమల్
ఖయిది	పారడైజ్
మా ఇంటికి రండి	సవరంగ్, అజంతా
బిరాటం	అసంత్
భక్తప్రహ్లాద-మార్కండేయ	సంధ్య 70
సాగర సంగమం	దేవి
ప్రేమ సాగరం	సుదర్శన్-70
నేటి భారతం	అమరావతి
యశోదాకృష్ణ	మెట్రో

హిందీ:

హోటల్ కి సహాయి	మీరా దీపక్స్
హద్‌సా	సంతోష్, అనంద్
ఏక్ అవుర్ సంగ్రామ్	అపా
పత్థర్ కా సౌదాగర్	నటరాజ్
బొలాడ్	మహేశ్వరి
అంగూర్	ప్రకాంత్
కాంచోర్	ప్రభాత్-70
దోస్త్	ప్రభాత్-35
జిందాదిల్	అశోక్
జైల్ యాత్ర	శ్రీనివాస
శుభ్ కామనా	మంజు
అర్చాబురా	అమృత్
ప్రేమ్‌నగర్	మహేశ్వరి
సవ్‌కర్ బీవికా	పద్మ
మండి	నిప్పు
మాసూమ్	సంగీత్ 70
మన్‌పసంద్ లైలా	దిల్‌షాద్
డిస్కో డాన్సర్	పరమేశ్వరి
బేతాబ్	లండా

ఇంగ్లీషు:

టుసర్‌షిప్ లర్	సంగీత్ (1-45)
ది లాస్ట్ నాల్‌ట్స్	ప్రభాత్ 70 (1-45)
ది లవ్ స్టోర్యా	లిబర్టీ (12-00)

మలయాళం:

కట్టుకళ్ళన్	డ్రీంలాండ్
పిక్‌నిక్	కిశోర్,

కన్నడ:

బాలుబస్ గార	పద్మావతి (1-30)

తమిళం:

శంకర్‌లాల్	లిబర్టీ, డ్రీంలాండ్
ఇమైగల్	టివోలి

ప్రతిపక్షాల సమావేశం: జ్యోతిబసు వివరణ

కలకత్తా, జనవరి 6:

జనవరి 13వ ఇక్కడ ప్రారంభమయ్యే ప్రతిపక్షాల సమావేశంలో జమ్ము-కాశ్మీర్, కర్ణాటకలలోని కాంగ్రెస్ (ఐ) యేతర ప్రభుత్వాలను పడగొట్టడానికి జరుగుతున్న ప్రయత్నాలపై ప్రధానంగా చర్చలు జరుగుతాయని ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు విలేకరులకు తెల్పారు.

ఈ సమావేశాలు రెండు రోజులు జరుగుతాయి. వివిధ ఆర్థిక సమస్యలు కేంద్ర-రాష్ట్రాల సంబంధాలు మన్నగు ప్రధాన అంశాలలో చర్చించబడిన విషయాలపై పరస్పరమైన పరిశీలన జరుగుతుందని శ్రీ జ్యోతిబసు తెల్పారు.

అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటుకావడం వల్ల కలకత్తా సమావేశానికి తాను రాలేనని కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ హెగ్డే లేఖ తెల్పారని, అయితే అయన ఇప్పుడు సమావేశాలకు రావచ్చునని తెలియజేశారు.

శ్రీ కరుణానిధి తమ ఆహ్వానాన్ని అంగీకరించారని, శ్రీ ఎం. జి. రామచంద్రన్‌ను, ఆయన పార్టీని తాను ఆహ్వానించలేదని శ్రీ దాసు తెల్పారు, శ్రీ రామచంద్రన్ శ్రీనగరి సమావేశానికి హాజరు కాలేదని, అయన పార్టీ ఏ. ఐ. ఏ. డి. ఎం. కె. కాంగ్రెస్ (ఐ) కి సన్నిహితమైందని, పార్లమెంటు ఎన్నికలలో ఎన్నికల ఒప్పందం చేసుకునే మార్గంలో ఉన్నదని ఎప్పారు.

STAFF SELECTION COMMISSION

Advt. No. 6/83 (SR). Applications are invited for the following posts :

(1) ONE HINDI TRANSLATOR : S.V.P. National Police Academy. Post reserved for SC. Pay scale : Rs. 425-700. Age : Between 21 to 28 years (relaxable upto 35 years for Govt. servants). Qualifications : Essential : (i) Should have passed Degree Examination in Hindi from any recognised University with English as a subject at degree level *OR* (ii) Should have passed Degree Examination in English with Hindi as a subject at degree level. (iii) Should have passed post-graduate examination in any subject with Hindi medium with English as a subject at degree level. Desirable : (i) Sanskrit as a subject at degree or equivalent examination; (ii) Knowledge of any modern Indian Language other than Hindi and (iii) Experience of translation from Hindi to English and vice-versa. Posting at Hyderabad.

(2) ONE JUNIOR HINDI TRANSLATOR : Office of the Joint Chief Controller of Imports and Exports. Post reserved for SC. Pay scale : Rs. 425-700. Age : Upto 25 years. Qualifications : Essential : Degree of a recognised University with Hindi and English as elective subjects. Desirable : (i) At least two years experience in translation work from English to Hindi and vice-versa. (ii) Knowledge of Import & Export Trade Control Rules & Regulations. Initial posting at Ernakulam with liability to serve within the Offices situated in the South Zone.

(3) TWO HINDI TRANSLATORS : Geological Survey of India. One post reserved for SC. Pay scale : Rs. 425-700. Age : 20 to 25 years. Qualifications : Essential : (i) Degree of a recognised University preferably with English literature as one of the subjects; (ii) Must have advanced Hindi as a subject in the degree examination or must have passed an equivalent examination in Hindi and (iii) Experience of about two years in a Government office or firm of repute in translating technical articles from English to Hindi. Desirable : (i) Degree in Geology and (ii) Proficiency in one or more regional languages. Initial posting at Hyderabad for the SC post and Bangalore for unreserved post with all-India service liability.

(4) ONE HINDI TRANSLATOR GRADE II : Central Forensic Science Laboratory. Post reserved for SC. Pay scale : Rs. 425-700. Age : 25 years and below (relaxable for Govt. servants upto 35 years as per orders in force). Qualifications : Master's degree in Hindi with English as a subject at degree level or Master's degree in English with Hindi as a subject at degree level *OR* Master's degree or equivalent in any subject with Hindi and English as subjects at degree level *OR* Master's degree or equivalent in Hindi medium with English as a subject at degree level. Initial posting at Hyderabad with all-India transfer liability.

(5) TWO STENOGRAPHERS GRADE I : Geological Survey of India. Posts reserved for SC. Pay scale : Rs. 425-700. Age : 18 to 25 yeaes. Qualifications : (i) Matriculation or equivalent and (ii) Speed in Shorthand at the rate of 120 words per minute in English or Hindi failing which at the rate of 100 words per minute in English or in Hindi. Initial posting at Hyderabad with all-India service liability.

(6) ONE INVESTIGATOR : National Sample Survey Organisation. Post reserved for ST. Pay scale : Rs. 380-640. Age : 20 to 26 years (relaxable upto 35 years for Government servants as per orders in force). Qualifications : Essential : (i) Degree with Mathematics or Statistics or Economics as a subject from a recognised University and (ii) Ability to read, write and speak the Kannada language. Desirable : (i) Knowledge of other regional language and (ii) Capability to undertake strenuous outdoor work. Initial posting anywhere in Karnataka with all-India service liability.

(7) ONE LIBRARIAN (JUNIOR) : All India Radio. Post reserved for physically handicapped persons, but to be treated as unreserved if no suitable physically handicapped candidates are available. Pay scale : Rs. 330-560. Age : Below 35 years. Qualifications : (i) A degree of a recognised University or its equivalent; (ii) A degree or equivalent diploma in Library Science of a recognised University or Institutions; (iii) Should have studied Malayalam language upto at least high school level either as a medium of instruction or as a compulsory or opt

తనకల్లు కళాశాలలో బల్లలు లేవు

అమడగూరు, జనవరి 6:

తనకల్ కళాశాలలో విద్యార్థులను తగిన వరి దర్శేదని, వర్షాలు గురించి ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తులుచేసినా ఫలితంలేదని తనకల్ తెలుగుదేశం శాఖ కార్యదర్శి శ్రీ వానుదేవరెడ్డి విచారం వ్యక్తపరిచారు. కనీసం ప్రాథమిక పాఠశాలలో కూడా విద్యార్థులు కూర్చోవడానికై పలకలు వేసి వుంటారని, అయితే తమ గ్రామంలోని కళాశాలలో జూనియర్ కళాశాల విద్యార్థులు నేలపై కూర్చోవడం బాధాకరమైన విషయమని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

తనకల్‌లో అర్థాంతరముగానిలిచిపోయిన అనుపత్రి భవనాన్ని వెంటనే పూర్తిచేసి లోకల్‌ఫండ్ డిస్పెన్సరీనుండి వైద్యశాలను మారిన భవనములోనికి మార్చి గ్రామ ప్రజలకు వైద్యవసతి కల్పించాలని శ్రీవాసు దేవరెడ్డి విజ్ఞప్తిచేశారు.

మార్చిలో జనతా పార్టీ జాతీయ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 6:

జనతాపార్టీ జాతీయ సమావేశం మార్చి 1 నుండి 4వ తేదీవరకు పాట్నాలో జరుగుతుంది. దీనికి ముందుగా కార్యవర్గ సమావేశం కూడా జరుగుతుంది.

మూడేండ్ల తరువాత జరిగే ఈ సమావేశంలో రాజకీయ ఆర్థిక, అంతర్జాతీయ పరిస్థితి గురించి చర్చిస్తారు పార్టీ వ్యవస్థాగత విషయాలను కూడా పరిశీలిస్తారు.

రెండుకుటుంబాల కొట్లాట: ముగ్గురిమృతి

పాట్నా, జనవరి 6:

దక్షిణగోవా వెలిన్ అనేగ్రామంలో రెండుకుటుంబాలమధ్య జరిగిన కొట్లాటలో ముగురు మరణించారు. ఒక వ్యక్తి గాయపడ్డాడు. మరణించిన వారిలో ఇద్దరు స్త్రీలు, ఒక యువకుడు ఉన్నారు.

గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు కొందరిని ఈ సందర్భంగా నిర్బంధించారు.

నేడు 108వ రోజు

రోజూ 3 ఆటలు
2-30 6-00 9-00

సత్యా టాకీస్ అల్వాల్
రాధాకృష్ణ మహబూబ్‌నగర్

అతి త్వరలో విడుదల!

ఆంధ్ర, సీడెడ్, నైజాం రిలీజ్:
వినస్ ఫిలింస్,
విజయవాడ-3.
Phone: 74526 PP

నామమాత్రంగా ఆర్.టి.సి. సర్వీసులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 6: సంయుక్త కార్యాచరణ సంఘం ఆధ్వర్యాన ఆర్. టి. సి. సిబ్బంది తమ ఆందోళనను ఉధృతం చేయడంతో రెండవ రోజున బస్సు సర్వీసులు మరింతగా దెబ్బతిన్నాయి.

గురువారం ఉదయం నుంచే నగరంలో ఆర్. టి. సి. సిటీ బస్సు సర్వీసులు కూడా నిల్చిపోయాయి.

సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంలో ప్రయాణికులు ఇటూ అటూ పోయేందుకు లేక తీరని ఇబ్బందులకు గురవుతున్నారు.

బస్సు సర్వీసులు దెబ్బతినడంతో ప్రయివేట్ బస్సులకు, టాక్సీలకు గిరాకీ పెరిగింది.

కృష్ణా జిల్లాలో పూర్తిగా బస్సు సర్వీసులు నిలిచిపోయాయి. గుంటూరు, నర్సాపూర్ డిపోల నుంచి నామమాత్రంగా సర్వీసులు నడుస్తున్నాయి.

కృష్ణా జిల్లాలో 465 బస్సు సర్వీసులు నడుస్తూ వుంటాయి. నిన్న సగం పైగా నడిచినా, ఇవ్వాళ పూర్తిగా ఆగిపోయాయి.

రీజినల్ మేనేజరు శ్రీ పి. రామకృష్ణరావు గురువారం ఉదయం వర్తికలవారితో మాట్లాడుతూ 1982 ఫిబ్రవరిలో వేతన ఒప్పందం జరిగినప్పుడు ఉత్పాదక శక్తిని పెంచేందుకు తీసుకొనే చర్యలకు సహకరిస్తామని యూనియన్ ఒప్పుకొన్నదని చెప్పారు.

వేతనాలు మార్చే ప్రతిపాదన క్రొత్తగా వచ్చింది కాదని, ఏడాదిగా వున్నదని, డిపోల స్థాయిలో కార్మిక నాయకులతో చర్చలు జరిగి, అంగీకరించిన మీదటనే జనవరి 4 నుంచి అమలు చేస్తున్నట్లు ప్రకటించామని, ఇప్పుడు కాదంటున్నారని ఆయన అన్నారు. నిబంధనలను ఉల్లంఘించడమనే ప్రశ్నే లేదని, ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఇక్కడి సిబ్బంది తక్కువ సమయం పని చేస్తూ, తక్కువ కిలోమీటర్లు తిరుగుతున్నారని శ్రీ రావు అన్నారు.

బందరు డిపో డ్రైవరు 5 గం. 11 నిముషాలు పని చేస్తూండగా, 5.50 గం. లకు కండక్టరు 5.26 గంటలనుంచి 6.06 గం.లకు వేతనం పెంచబడినాయి.

విజయవాడలో ఎక్స్‌ప్రెస్ డ్రయివరు 4.17 గం.ల నుంచి 4.59 గం.లకు, కండక్టరు 5.35 గం.ల నుంచి 6.20 గంటలకు వేతనం పెరిగాయి. 175 కి.మీ.ల బదులు 203 కి.మీలు తిరగాల్సి వుంటుంది.

గుడివాడలో డ్రైవరు 6.15 గం.ల నుంచి 6.36 గం.లకు కండక్టరు 6.03 గంటల నుంచి 6.25 గంటలకు వేతనం పెరిగాయి.

ప్రత్యేక ఆఫర్ ఇచ్చే పద్ధతి తొలగించబడిందని శ్రీ రావు చెప్పారు.

బస్సు, సిబ్బంది నిష్పత్తి చూసినా ఇక్కడ హెచ్చుగా ఉన్నదని గుజరాత్‌లో 6.60, కర్నాటకలో 6.71, కేరళలో 8.68, తమిళనాడులో 7.35, మహారాష్ట్రలో 7.38 వుండగా, ఆంధ్రప్రదేశ్‌లో 9.56గా వున్నదని ఆయన అన్నారు.

గుజరాత్ డ్రైవరు 156 కి.మీ., కేరళ డ్రయివరు 133 కి.మీ., మహారాష్ట్ర డ్రయివరు 147 కి.మీలు తిరుగుతుండగా, ఇక్కడి డ్రయివరు 101 కి.మీలు మాత్రం తిరుగుతున్నాడని ఆయన వివరించారు.

మార్చిన పనివేళల ప్రకారం కొద్ది రోజులు పనిచేస్తే, తరువాత సమీక్షించి ఇబ్బందులను పరిష్కరించడానికి తాము సిద్ధంగా వున్నామని ఆయన తెలిపారు.

మచిలీపట్నంలో 24 మంది డ్రైవర్లు చేసేవని 21 మంది డ్రయివర్లపైన పర్యవేక్షణ జరిగిందని ఆయన అన్నారు.

రాత్రివేళల పనిచేసే డ్రైవరు మామూలు షెడ్యూల్ అలవెన్సు రు. 9లు గాక, డ్రయివరు మారకుండా ఏకబిగిన పని చేయడంకు రు.6లు అదనంగా ఇవ్వబడుతుందని కూడా ఆయన చెప్పారు.

విజయవాడ—హైదరాబాదు రాత్రి బస్సులకు మాత్రమే డ్రయివరు మారే పద్ధతి తొలగించబడిందని, త్వరిత అన్ని దూరప్రాంతపు బస్సులకు ఆ పద్ధతి మామూలుగా కొనసాగుతుందని ఆయన అన్నారు.

పరిస్థితి ఇలా వుండగా గురువారం సాయంత్రం యూనియను ప్రతినిధులు, యాజమాన్య ప్రతినిధులు లేబరు అధికారుల ఎదుట చర్చలు జరిపాల్సి వుంది.

పండుగ వెళ్ళే వరకు క్రొత్త వేతనాలను వాయిదా వేస్తే, అప్పుడు వర్చల ద్వారా పరిష్కారం చేసుకొనేందుకు సిద్ధంగా వున్నామని జె. సి. ఎ. కన్వీనరు శ్రీ బత్తుల వెంకటేశ్వరరావు చెప్పారు.

గత రెండేళ్లుగా కార్మికులపై నిర్బంధ విధానాలు పెచ్చరిల్లి పోయాయని, బస్సులను మెరుగు చేయడం లేదని, ఆయన చెప్పారు. 1964 నుంచి వున్న పద్ధతులను ఇవాళ ఎందుకు తీసేయాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించారు.

ప్రత్యామ్నాయ మొత్తం పేరుతో బస్సులు బాగున్నా లేకపోయినా హోవర్ లోడ్‌తో నడుపుతున్నామని ఆయన అన్నారు. చనిపోయిన వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడం, రిటైరయిన వారిలో 30 శాతం వారికుటుంబాలకు వారి ఉద్యోగాలు ఇవ్వడం వంటివి అమలు జరగడం లేదని, 4 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సును తొలగించి క్రొత్త బస్సు వేయాల్సి వుండగా, 10 లక్షల కిలోమీటర్లు తిరిగిన వాటిని కూడా మార్చడం లేదని ఆయన అన్నారు.

చూపు దెబ్బతిన్న డ్రయివర్లకు ప్రత్యామ్నాయ ఉద్యోగం ఇవ్వడం లేదని, సస్పెండ్ చేయబడిన కండక్టర్లను తిరిగి వేసుకొనడం లేదని ఆయన అన్నారు.

ప్రిన్సిపాల్ సెక్రటరీలు, సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలకు తెలుగు శిక్షణా తరగతులను బుధవారం నాడు ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రారంభించారు. అధికార భాషా సంఘం అధ్యక్షుడు డాక్టర్ సి. నారాయణరెడ్డిని, ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణ, పౌరసంబంధాల శాఖ కమీషనర్ శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాదులనుకూడా చిత్రంలో చూడవచ్చు.

ఒరిస్సా జనతాలో రాజీకి పట్నాయక్ కృషి

భువనేశ్వర్, జనవరి 6:

ఒరిస్సా జనతా పార్టీలో అసమ్మతి వర్గంతో రాజీకి సర్దుబాటుకు పార్టీ అధ్యక్షుడు శ్రీ బిజూ పట్నాయక్ ప్రయత్నాలు ప్రారంభించారు. కొంతకాలంగా పార్టీ కార్యకలాపాలతో సంబంధం లేకుండా దూరంగా ఉంటున్న ప్రముఖ నాయకులు కొందరితో ఆయన గురువారం ఇక్కడి నాలుగు గంటల చర్చలు జరిపారు. మాజీ కేంద్ర మంత్రి శ్రీ రవీ రాయ్, మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బిజయ్ మోహన్ ప్రధాన్, మాజీ మంత్రి శ్రీ బంకర్ విహారీదాస్, ఒరిస్సా జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీ విశ్వనాథ పండితి, శ్రీ ఎన్. సింగ్‌దేవ్, డా॥జోసెఫ్ దుంధిరౌల్, బిజూ పట్నాయక్ ఇంటి తలుపులు చప్పుడు జరిపారు. శ్రీ పట్నాయక్ ఢిల్లీనుంచి తిరిగి వచ్చాక మళ్ళీ 15వ తేదీన వీరి చర్చలు కొనసాగుతాయి. కొంతకాలంగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నవారంతా ఇటీవల జయప్రకాశ్ విచార్ మంచ్ ఏర్పాటు చేసిన సంగీత పాఠకులకు గుడుంబే ఉంటుంది.

ఈ సమావేశం విలువైనదిగా మారుతుందని, ఉన్న విభేదాలకు రాజకీయ పరిష్కారం సాధించ బడుతుందని పార్టీ వర్గాలు తెలియచేశాయి. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులను "అసమ్మతి వాదులుగా" తాము పరిగణించడం లేదని శ్రీ పట్నాయక్ విలేకరులతో అన్నారు. వారంతా మంచివారేనని, పార్టీ కోసం పనిచేస్తారని, పార్టీ కోరుతున్నారని చెప్పారు.

పార్టీలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణను తిరస్కరిస్తూ ఇటీవల శ్రీ రవీ రాయ్‌కి సంస్థాగత ఎన్నికల సంఘం అధ్యక్షుడు శ్రీ కల్దాతో ఇటీవల జరుపుకున్నారని. పార్టీ రాష్ట్ర విభాగం కార్యవర్గ సమావేశానికి ఆహ్వానాలు పంపినా కొందరు పార్టీ నాయకులు హాజరు కాకపోవడం "దురదృష్టకరం" మని పార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

మంత్రివర్గ విస్తరణలో యువకులకు ప్రాధాన్యం

(1వ పేజీ తరువాయి)

తమ పార్టీకి వామపక్షమని గానీ, మితవాద పక్షమని గానీ ముద్ర వేయటం ఇష్టం లేదని ఆయన అన్నారు.

తెలుగుదేశం తన స్థితిని పదిల పరచుకుంటా అని ప్రశ్నించగా "ప్రజల మద్దతే నా అసలు బలం" అని ఆయన అన్నారు.

తెదే. ప్రభుత్వాన్ని తొలగించాలని కలకత్తా కాంగ్రెస్‌లో చేసిన ప్రసంగాల దృష్ట్యా మీ ప్రభుత్వాన్ని గద్దె దించే ప్రయత్నాలు జరుగుతున్నాయనుకుంటున్నారా అని ప్రశ్నించగా శ్రీ రామారావు వ్యాఖ్యానించటానికి నిరాకరించారు.

కాషాయ వస్త్రధారణ, లోలాకు పెట్టుకోవడం వంటివి వ్యక్తిగత అభిరుచులనీ, వాటి వల్ల తమ పనితీరులోంటో ఇబ్బంది లేదనీ అంటూ శ్రీ రావు తమ భావాలు ప్రజలను ఇట్టే మార్చిమే తమను మదింపు వేయాలని అన్నారు.

తెలుగుదేశం పార్టీలో ఎలాంటి కీలేదాలూలేవని, పెద్దన్నయ్యగా అందరు తమ్ముళ్ళతో సహచరులతో సర్దుకు పోతూ తాను పార్టీని ఎటిట్టం చేయవలసి వుందనీ ఆయన అన్నారు.

తమ మంత్రివర్గం చిన్నది కావటమే కొందరు మంత్రులపై పనిభారం అధికంగా వుందనీ, ఆ భారాన్ని వహించటానికి తాము అంకితమైనామనీ ఆయన అన్నారు.

ఉత్సాహవంతులైన యువకులకోసం కొత్త అవకాశాలు సృష్టించబడుతున్నామని అంటూ మంత్రివర్గ విస్తరణను ఆయన ఏరోపిలా సూచించారు. అంటే ఇది ఎప్పుడు జరుగుతుందో చెప్పటానికి ఆయన నిరాకరించారు.

రాష్ట్రంలో ఎరిపాలన అంటూ చెప్పుకోదగిన దేమీ లేదనీ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటలేదనీ కాంగ్రెస్ వాడు చేస్తున్న విమర్శలను గురించి ప్రశ్నించగా శ్రీ రావు "మా పార్టీని ఎన్నుకున్నది ప్రజలు, మా మంచి చెడ్డలను నిర్ణయించవలసినవారు వారు మాత్రమే" అన్నారు.

బడుగు వర్గాల సంక్షేమం కొరకు తమ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఆయన వివరించారు. రు. 2 కు కే. జి. బియ్యం, మధ్యాహ్న భోజన పథకం, శాశ్వత గృహ నిర్మాణాలు, ఇళ్ళ స్థలాల పంపిణీ ప్రతి గ్రామంలో మంచినీటి వసతి, పాఠశాల, వైద్యశాల, అర్హమైన సందర్భాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ముగ్గురునని ఈ విధంగా అన్నారు.

కాపిటేషన్ ఫీజు రద్దు లిఖిత్సేచరలకు పింఛనులు రద్దు ఉద్యోగాలు, విద్యా సంస్థలలో రిజర్వేషన్లకు తప్పింది ఇతర సందర్భాలలో కుల ప్రస్తావనను తొలగించటం, మహిళా పక్ష విద్యాలయ స్థాపన స్త్రీలకు సమాన హక్కు కల్పించటానికి తీసుకున్న చర్యలు తమ ప్రభుత్వం సాధించిన విజయాలలో కొన్ని అని ఆయన అన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని గురించి పునరాలోచన లేదనీ. దాని విషయంలో పరిపూర్ణ శ్రద్ధ వహిస్తామనీ ఆయన అన్నారు.

మండలాల ఏర్పాటు ప్రధాన లక్ష్యం అధికార వికేంద్రీకరణమేనని, ఇందులో తమ పార్టీకి రాజకీయ ప్రయోజనం ఏమీ లేదనీ ఆయన అన్నారు.

ఎం.ఎల్.ఏ.తో సహా 70 మంది కాంగ్రెస్ కార్యకర్తల అరెస్టు

జమ్మూ, జనవరి 6:

అఖ్నూర్ వద్ద జాతీయరహదారి పోరీ కర్మ సహా 70 మంది కాంగ్రెస్(ఐ) కార్యకర్తలను అరెస్టు చేసి, ఇంగిలు కలిగిస్తున్నారని ఆరోపణపై పోలీసులు అరెస్టు చేశారు. పార్టీ ప్రకటన ఒకటి ఈ సంగతి తెలియచేసింది. అంతే కాదు వారి వారంతర్నీ విడుదల చేశారు.

పోలీసులకు కాండకు, శ్రీనగర్ సెంట్రల్ జైలులో కాంగ్రెస్(ఐ) కార్యకర్తలపై నిర్బంధానికి నిరసనగా అరెస్టుకు ముందు పార్టీ వారు పట్టణంలో పెద్ద ప్రదర్శన జరిపారు.

కాకినాడలో రాష్ట్ర చరిత్ర కాంగ్రెస్ సమావేశాలు

కాకినాడ, జనవరి 6:

ఎనిమిదవ ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ శనివారం ఇక్కడి ప్రారంభం అవుతుంది. ఇది రెండురోజులు జరుగుతుంది.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు డా॥ సచ్చిదానంద మూర్తి దీనిని ప్రారంభిస్తారు. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (ఢిల్లీ) ప్రొఫెసర్ మహాదేవన్ వంటి ప్రధాన వక్తవ్యాసం చేస్తారు. ప్రొఫెసర్ సరోజినీ రేగాని అధ్యక్షత వహిస్తారు.

టిక్కెట్ రేట్ల పెంపుదలపై విమర్శ

హైదరాబాద్, జనవరి 6:

సినిమా టిక్కెట్ రేట్ల పెంపుదలను హిమాయత్ నగర్ ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ తోటదాసరాజ్ ముదిరాజ్ నిశితంగా విమర్శించారు. వెంటనే ఈ పెంపుదలను ఉపసంహరించవలసిందిగా ముఖ్యమంత్రిని ఆయనకోరారు.

కిలో మాంసం ధరలు 5 కిలోలు సరిపోదనీ, దీనిని 10 కిలోలకు పెంచాలని ఆయన కోరారు.

సహజ సిద్ధమైన పద్ధతులలో కుటుంబ నియంత్రణ

రాంచీ, జనవరి 6:

కలకత్తా నగరంలో మురికివాడలలో నివసించే వారు మాత్రలు లూపులు అవసరం లేకుండానే సహజసిద్ధమైన పద్ధతుల ద్వారా కుటుంబ నియంత్రణ పాటిస్తున్నారు. ఇక్కడజరుగుతున్న సైన్సు కాంగ్రెసులో మెడికల్ పెట్నూరీ సెక్షన్ అధ్యక్షుడు డా. అజిత్ ఘోష్ ఈ సంగతి తెలియచేశారు.

కొదిపాటి శిక్షణ, బోధనతో ఈ మురికివాడలలో నివసించే 525 భార్యభర్తల జంటలు ఈ పద్ధతి పాటించారని, ఆ సమయంలో వారెవరికీ పిల్లలు కలగలేదని ఆయన చెప్పారు. అదే కాలంలో ఈ పద్ధతి కాని, మరే పద్ధతి కాని పాటించని 500 భార్యాభర్తల జంటలకు 105 మంది బిడ్డలు పుట్టారని అన్నారు. దీనిని బట్టి సహజసిద్ధమైన ఈ కుటుంబ నియంత్రణ పద్ధతి గర్భ నిరోధానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. పైగా, ఇది కరపాయమైంది కూడానని చెప్పారు. ఈ పద్ధతిని ప్రజాస్వామ్యం అమలు చేయాలని పిలుపునిచ్చారు.

ఈ పద్ధతి ప్రకారం రోజూ ఉదయం నిద్ర లేవగానే స్త్రీ తన శరీర ఉష్ణోగ్రత రికార్డు చేస్తూ ఉంటుంది. పెట్నూరీ చార్టులో కనిపించే మార్పులు కూడా. అప్పుడు లేవన్ కాలంలో శరీర ఉష్ణోగ్రత 0.4 డిగ్రీలు ఫారన్‌హీట్ పెరుగుతుందని, చార్టులో కొంత మార్పు ఉంటుందని, ఉష్ణోగ్రత పెరిగిన మూడు రోజులతర్వాత ఏమీ ఇవ్వాలేని ఉండదని ఆయన అన్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి ఈ విషయంపై అధ్యయనం చేసినదిట.

తెలుగుదేశంపార్టీకిబార్జువా భూస్వామివర్గాల వత్తాసు

ఒంగోలు, జనవరి 6: ఈ నెల 3వ మార్కూరు నియోజక వర్గంలోని ఎద్దనపూడి గ్రామంలో జరిగిన బహిరంగ సభలో కేంద్రమంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, పోలీస్ అధికారులు, ఇతర అధికారులు తమ విధి నిర్వహణ నిష్పక్షపాతంగా చేయకుండా వారిపై ఒత్తిడి తీసుకుని వచ్చిగాని, ప్రలోభ పెట్టిగాని, పనులు చేయిస్తే రానున్న రోజుల్లో అట్లా చేయించిన వారు విపరీతంగా వివరించవలసి వస్తుంది అని అన్నారు. గత డిశంబరునెలలో కాంగ్రెస్ (ఐ) వారిపై జరిపించిన దమనకాండ తప్పుడు కేసుల బనాయింపు విషయంలో తనకు ఇచ్చిన మహజర్లను పరిశీలించి వాటి విషయంలో తగు చర్యలు తీసుకొనడమే కాకుండా శ్రీ ఎన్. టి. రామారావుతో కూడా మాట్లాడతానని అన్నారు. గెలిచిన తరువాత తమకు వోటు వేయని వారిపై అత్యాచారాలు జరపడం మంచిది కాదు కాని, తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావడంతోనే హరిజనుల మీద, ఇతర బలహీన వర్గాల మీద పాదరక్షపుంతో మోదలయి కొనసాగుతూ ఉంది. బూర్జువావర్గాలు భూస్వామి వర్గాలు తెలుగుదేశంకు వత్తాసు నిచ్చి ఇందిరాగాంధి అమలు చేసిన, చేస్తున్న బడుగు వర్గాల అభివృద్ధి కార్యక్రమాలను నీరు కారుస్తున్నారు. ఇది బడుగు వర్గాలకు ప్రమాదం అని అన్నారు.

కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ వై. ఎస్. రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం కార్యకర్తలు జరుపుతున్న అక్రమాలను కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు సమైక్యంగా ఎదుర్కొనాలని, అందుకు రాష్ట్ర పార్టీ వారి వెనుక నిలబడి పూర్తి సహకారం అందిస్తుందని, అవసరమైతే సత్యాగ్రహ సమరం చేయడానికి కూడా జంకకూడదని "ప్రతి ఒక్కరు అందరి కోసం, అందరూ ప్రతి ఒక్కరి కోసం" నిలబడాలి అని అన్నారు.

మాజీ మంత్రి శ్రీ రామ కృష్ణారెడ్డి, ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ ఎం. రాధుమయ్య, శ్రీ పోపూరి రంగారావు కూడా సభలో మాట్లాడారు. సమావేశ స్థలానికి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్యను, శ్రీ రాజశేఖర రెడ్డిని పూలగింపుగా, మేళ తాళాలతో తీసుకుని వచ్చారు. సభలో పార్లమెంటు సభ్యుడు శ్రీ పులి వెంకట రెడ్డి, డి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ దేవతు ముసలారావు, పరుచూరు సమితి అధ్యక్షుడు శ్రీ గాదె వెంకట రెడ్డి, మార్కూరు నియోజకవర్గ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ సాధినేని చౌదరయ్య పాల్గొన్నారు. (క)

పంజాబులో దుండగులకాల్పులు నలుగురికి గాయాలు

అమృతసర్, జనవరి 6

పంజాబ్‌లో జరిగిన రెండు వేర్వేరు సంఘటనలలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారని వీరిలో ఇద్దరు తీవ్రంగా గాయ పడ్డారని ఇదివరకే అందిన అధికార సమాచారం తెల్పుతున్నది.

ఈ లోపు వగ్వారా సమీపంలోని రణీపూర్ గ్రామంలో గుర్తుతెలియని ఇద్దరు నాయకులు పిస్తోలు పట్టుకుని దాస్ అనేయువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. దాసి, అతని సోదరుడు తమ షాపు తెరచి ఉండటం, లోపల ఇద్దరు అగంతకులు ఉండటం చూచి అక్కడకు వచ్చి గొడవపడి పెట్రోలు పోసినప్పుడు దుండగులు ఇద్దరిలో నుండి కాల్పులు జరిపారు.

నిన్న రాత్రి కపూర్‌తలా జిల్లాలోని జాలేర్ కాసీపూర్ గ్రామంలో గుర్తు తెలియని నలుగురు నిక్కు యువకులు పోలీసు ఉద్యోగులుగా నటిస్తూ కాల్పులు జరిపి ముగురు వ్యక్తులను గాయ పరిచినట్లు. వారిలో ఒక స్త్రీ కూడా ఉన్నట్లు వార్తలు అందాయి.

ఎన్. డి. ఏ. విస్తరణ: భారతీయ జనతా తర్కానం

ఇండోర్ జనవరి 6:

బి. జె. పి లోక్‌దళ్‌తో కూడిన ఎన్. డి. ఏ సాధిగా పని చేస్తున్నందుకు బి. జె. జాతీయ కార్య నిర్వాహక వర్గం సంతృప్తిని వ్యక్తం చేసింది. దేశంలోని ప్రజాస్వామిక, జాతీయ వాద శక్తులన్నిటిని మరింత పటిష్టం చేయడం ద్వారా ఎన్. డి. ఏ. ను విస్తృతం చేయడానికి తీర్మానించింది.

దేశంలోని సాధారణ రాజకీయ పరిస్థితిపై జరిగిన చర్చలో కొందరు ఎన్. డి. ఏ. ను విస్తరించకపోతే వచ్చే లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) సవాలును ఎదుర్కొనడం కష్టమన్నారు.

అస్సాం ఉద్యమ నాయకులతో చెంటనే తగిగి చర్చలు ప్రారంభించాలని కోరుతూ పార్టీ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

పంజాబులో దేశ విద్రోహులైన తీవ్రవాదుల కార్యకలాపాలను ఎదుర్కొనడానికి వెంటనే సరు చర్చలు తీసుకోవాలని కోరుతూ సమావేశం మరో తీర్మానాన్ని ఆమోదించింది.

సమావేశానికి శ్రీ వాజ్‌పేయి అధ్యక్షత వహించారు.

జాక్సన్ దౌత్యంతో గుడ్‌మాన్‌కు విముక్తి

వాషింగ్టన్, జనవరి 6:

అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న సర్వజాతి పౌరహక్కుల సంఘం నాయకుడు జాక్సన్ సిరియాలో బందీగా పట్టుబడిన అమెరికా వైమానికుడు రాల్ఫ్ గుడ్‌మాన్‌ను విడిపించుకొని అయనతో స్వదేశం చేరారు. వీరిని వచ్చేవి జర్మనీ నుంచి తీసుకొని రావడానికి అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ ఒక ప్రత్యేక విమానాన్ని పంపారు.

జాక్సన్‌ను, గుడ్‌మాన్‌ను బెనర్డ నొకాడు అనువత్రలో పరీక్ష చేశారు తర్వాత యీ ఉభయులను వైట్ హౌసికి శ్రీ రీగన్ ఆహ్వానించారు.

శ్రీ జాక్సన్ డెమోక్రాటిక్ పార్టీ తరపున అధ్యక్ష పదవికి అభ్యర్థిగా రీగన్‌తో పోటీ పడుతున్నారు.

గుడ్‌మాన్ కూడా సర్వజాతి వాదే. ఈయన వయస్సు 27 ఏళ్లు. ఈయన కిడుదలకు రీగన్ ప్రయత్నించకపోవడాన్ని జాక్సన్ నిశితంగా విమర్శించి, స్వయంగా సిరియా వెళ్లి అడికాడులను ఒప్పించి గుడ్‌మాన్‌ను తీసుకువచ్చారు. శ్రీ జాక్సన్ రాయబారాన్ని రీగన్ మొదట విమర్శించారు కాని తర్వాత బహిరంగంగా కృతజ్ఞత తెలిపారు.

నేడు 85వ రోజు

రోజూ 3 ఆటలు 2—30 6—15 9—15

గమనిక: ఈ సినిమా అమరావతి థియేటర్‌లో పాత రేట్లపై చూపబడును.



వెంకటేశ్ 70mm ఏ/సి— హైదరాబాదు

అమరావతి 70mm ఏ/సి — లతీఫ్‌కాపూర్
కాకతీయ 35mm ఏ/సి — వరంగల్

రోజూ ఉ. 11—15 గం.లకు

సత్యం అమ్మం | అశోక్ | నటరాజ్ | నటరాజ్
రోజూ ఉదయం ఆటలు | నిజామాబాద్ | సర్దాండి | కరీంనగర్

తప్పక చూడండి! తప్పక చూడండి!

నేడు మరియు రేపు రోజూ 4 ఆటలు

సంధ్య 35 ఎంఎం
ఏ/సి హైదరాబాదు
విమల్ 70 ఎంఎం
బాలానగర్
కోణార్క్ 70 ఎంఎం
ఏ/సి-దిల్‌సుఖ్‌నగర్
రాజేశ్వర్ ఏ/సి సికింద్రాబాదు
11-15 2-30 6-00 9-00

షాం ఏ/సి-కైరతాబాదు
11-30 3-00 6-00 9-00
రాధిక ఏ/సి-వరంగల్
విజయ హనుమకొండ
సుందర్ ఏ/సి అమ్మం

అడ్వాన్సు బుకింగ్: పై తరగతికి సంధ్య 35 ఎంఎంలో ఉ. 11 నుంచి మ. 1 గం. వరకు మరియు సా. 4 గం. నుండి 5-00 గం. వరకుగలదు.
మిగతా థియేటర్‌లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా టికెట్లు ఇవ్వబడును.
— గోపీకృష్ణా ఫిలింస్

నేడె ఉదయంఆటతో బ్రహ్మాండమైనవిడుదల

నేడు మరియు రేపు రోజూ 4 ఆటలు



సుదర్శన్ 35mm అలంకార్ శ్రీరమణ 70mm శోభన
ఏ/సి— హైదరాబాద్ ఏ/సి—సికింద్రాబాద్ అంబరీ పేట బాలానగర్
11.00 2.15 6.00 9.00

తిరుమల 70 ఎంఎం శ్రీదేవి సత్యం 70 ఎంఎం
ఎ/సి— దాదర్ మార్కెట్ ఏ/సి— చిలకలగూడ అమీరీ పేట
11-45 3-00 6-45 9-45

వికాంతి ఏ/సి (రోజూ ఉ. 10-30 గంటలకు)

ప్రతాప్ ఎ/సి—లంగర్‌హౌస్ జ్యోతి ఏ/సి-రామచంద్రపురం
11.45 2.30 6.00 9.00 12-00 3-15 7-00 10-00

సీతారామ ఎ/సి వరంగల్ శ్రీదేవి ఏ/సి- హనుమకొండ

సత్యం ఏ/సి- అమ్మం | విజయ ఏ/సి- విజయవాడ | నటరాజ్ డిలక్స్ నిజామాబాద్

— నైజాం: గోపీకృష్ణ ఫిలింస్